ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-6-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 137 పేజీలు: 16 వెల: 6.50

ముంచెత్తుతున్న భారీ వర్షాలు

9 ఎయిరిండియా విమానాలు రద్దు

5లో

## మన ఆరోగ్యానికి మహా 'యోగా'



### 21న ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలి

### దేశ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈనెల 21వ తేదీన జరుగుతున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేసారు. ఎపి ప్రభుత్వం సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా ఈ లేఖను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్తుంది. ప్రధాని మోడీ ఈ లేఖలో ఈ సంవత్సరం జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకమన్నారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఎడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం' అనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, మరియు ప్రపంచ ఐక్యత స్ఫూర్తినికూడా ప్రతిబింబిస్తుందన్నారు. యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో >>2

# వ్యర్థాల నుంచి సంపద సృష్టి

### రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేద్దాం..

### సర్క్యులర్ ఎకానమీపై త్వరలో కొత్త పాలసీ

### యేడాదిలోగా 3 సర్క్యులర్ ఎకానమీ పార్కులు

### ఉత్తమ నిర్వహణకు 'స్వచ్ఛతా అవార్డు'లు

### సమీక్షలో సిఎం చంద్రబాబు



మంగళవారం సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ట పరిచేలా. రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మొదటగా రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని, అలాగే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సిఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. మంగళవారం సచివాలయంలో సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న సర్క్యులర్ ఎకానమీ పార్కును అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని చెప్పారు..వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై రివ్యూలో సిఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ యోచన చేస్తుందన్నారు.
ఇందుకు అనుగు ణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసిన మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంమున్సిపల్, వాహనాలు, లిథియంబ్యాటరీలు, జిప్సం,టైర్లు, రబ్బర్, >>2

# బనకచర్లపై తెలంగాణ ఆరోపణలు అవాస్తవం




### అక్కడ అంతర్గత రాజకీయ పోరు కోసమే వివాదం చేస్తున్న నాయకులు

### యేటా సముద్రంలో కలిసే 3వేల టిఎంసిల గోదావరి నీటి సద్వినియోగానికే బనకచర్ల ప్రాజెక్టు

### సిఎం చంద్రబాబుకు రెండు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యమే: పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో అంతర్గత రాజకీయ పోరు కోసమే పోలవరం- బనకచర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. నికరజలాల్ని ఈ ప్రాజెక్టుకోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వాడట్లేదనే విషయాన్ని ఎగువ రాష్ట్రాలు గ్రహించాలన్నారు. రాయలసీమ దాహార్తి తీర్చి ఆ ప్రాంత కరవు నివారణ కోసమే వినియోగిస్తున్నట్లు చెప్పారు. సముద్రంలో కలిసే ఉప్పునీటినే వాడుకుంటున్నామని తెలిపారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాలు పేరిట ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.
పోలవరం బనకచర్లకు అభ్యంతరాలు పెడుతున్న వారికి తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులకు నిబంధనలు ఎందుకు వర్తించవో సమాధానం చెప్పాలని నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. ఎన్నో ప్రాజెక్టులు కెసిఆర్ ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టలేదా అని నిలదీశారు. దిగువ రాష్ట్రమైన ఎపి ప్రయోజనాలు పట్టించుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా అనేక ప్రాజెక్టులు చేపట్టారని గుర్తు చేశారు. కానీ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న బనకచర్లపై అభ్యంతరాలు చెప్తున్నారని నిమ్మల మండిపడ్డారు.
చంద్రబాబుకు రెండుతెలుగురాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యం. అందుకే అనుమతులు లేకుండా చేపట్టిన తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పలేదు. ప్రతీ ఏటా సముద్రంలో కలిసే 3000ల టీఎంసీల గోదావరి నీటిలో 200ల టీఎంసీల నీరు సద్వినియోగం చేసుకోవటం కోసమే పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు. దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు. పోలవరంబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాలు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియాలి అని నిమ్మల పేర్కొన్నారు. 'గోదావరి వరదల వల్లవచ్చే నష్టం దిగువ రాష్ట్రమైన ఎపి మాత్రమే భరిస్తోంది. వరద నష్టం భరిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు వరద జలాలను సద్వినియోగం చేసుకోవటం సహజ న్యాయమైన హక్కు. పోలవరం వల్ల లభ్యమయ్యే వరద జలాలను >>2



ఇజ్రాయెల్ దాడుల్లో మండుతున్న ఇరాన్ షారన్ ఆయిల్ డిపో

# మండుతున్న మధ్యప్రాచ్యం


### ఇరాన్, ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ముమ్మరం

### పశ్చిమాసియాలో ఎయిర్‌పోర్టులు మూసివేత

### టెల్‌అవివ్‌పై క్షిపణుల వర్షం కురిపించిన టెహ్రాన్

### జి-7 సదస్సునుంచి ట్రంప్ అర్థాంతరంగా అమెరికా పయనం

**టెల్‌అవీవ్, జూన్ 17:** ఇజ్రాయెల్ -ఇరాన్ యుద్ధం ఐదో రోజుకు చేరుకుంది. ఆ దేశాలు ప్రతీకార చర్యలతో రగిలిపోతున్నాయి. ఈ క్రమంలో పశ్చిమాసియావ్యాప్తంగా ఎయిర్‌పోర్టులను మూసివేయడంతో వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గగనతలాలపై ఆంక్షలు విధించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ గగనతలాన్ని ఇరాన్ పూర్తిగా మూసివేయగా.. అత్యంత కీలకమైన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఇజ్రాయెల్ మూసివేసింది. దీంతో లెబనాన్,జోర్డాన్, ఇరాక్‌లోనూ >>2



బాధిత మహిళతో ఫోన్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసి కొడతారా?

### కుప్పం ఘటనపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

### వారిపై కఠిన చర్యలకు ఆదేశం

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లాలోని కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. అప్పు తీర్చలేదని కుప్పం నియోజకవర్గం నారాయణపురంలో ఓ మహిళపై దాడిచేశారు. మహిళను చెట్టుకు కట్టేసి మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు అమానుషంగా వ్యవహరించారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఘటనపై ఇప్పటికే సిఎం చంద్రబాబు జిల్లా ఎస్పీతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ సిఎం చంద్రబాబుకు తెలిపారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని స్పష్టంగా ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సిఎం చెప్పారు. తిమ్మరాయప్ప అనేవ్యక్తి మునికన్నప్ప వద్ద కొంత అప్పుతీసుకున్నారు. అప్పుల భారం భరించ >>2

### రూ. 5 లక్షల ఆర్థిక సాయం.. పిల్లల చదువుకు హామీ

2లో

ధైర్యంగా ఉండాలని కుప్పం మహిళ శిరీషకు సిఎం భరోసా



# తిరుపతి ఎయిర్‌పోర్టుకు తిరుమలేశుని పేరు

### విమానయాన శాఖకు సిఫారసు చేసిన టిటిడి బోర్డు

### బెంగళూరులో బాలాజీ ఆలయ నిర్మాణం

### న్యూఢిల్లీలోని ఎస్వీ కళాశాల ఆధునీకరణ

### టిటిడి బోర్డు కీలక నిర్ణయాలు

**తిరుమల, జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంతన ఉన్న రేణిగుంటలోని విమానాశ్రయానికి 'శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయం'గా పేరు మార్చాలని టిటిడి బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు పాలక మండలి కీలకంగాచర్చించి పేరుమార్పుకు ఆమోదం తెలుపుతూ కేంద్రవిమానయానశాఖకు సిఫార్సు చేసింది. ఇప్పటికే దేశవిదేశాల నుండి రోజువారీగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విమానాల్లో వస్తున్న భక్తులసంఖ్య పెరిగింది. రేణిగుంట విమానాశ్రయానికి స్వామివారి పేరున అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్చడం, తిరుమలకు ఐకానిక్‌గా విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా సిఫార్సు చేశారు. తిరుమలలో భక్తులను ఒకచోట నుండి మరోచోటుకు ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు అవసరమైన వంద విద్యుత్‌బస్సులను కేంద్రప్రభుత్వం సమకూర్చేలా కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి సానుకూలత చూపారు. బెంగళూరులో ప్రధాన ప్రాంతంలో శ్రీవారి నూతన ఆలయం విశాలంగా నిర్మించాలని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కోరారు. ఆయన కోరికతో ఇందుకోసం 47ఎకరాల స్థలాన్ని కర్నాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం ఉదయం టిటిడి పాలకమండలి అత్యవసర సమావేశం జరిగింది.
టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి. బోర్డుసభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, జ్యోతుల నెహ్రూ, తమ్మిశెట్టి జానకిదేవి, >>2

# కొల్లేరు ప్రాంతీయుల ప్రయోజనాలు కాపాడుతాం

### ప్రజల సమస్యలు విని, వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించిన సిఇసి

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



మంగళవారం కొల్లేరు ప్రజల సమస్యలు పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులకు వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**కైకలూరు, జూన్, 17(ప్రభాతవార్త):** కొల్లేరు ప్రాంత ప్రజలకు అండగా ఉంటూ వారి ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేస్తామని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చెప్పారు. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో మంగళవారం సాయంత్రం కొల్లేరు ప్రజల సమస్యలు, వారి ప్రస్తుత జీవన పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులు కొల్లేటికోటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని, వారి నుండి వినతిపత్రాలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్ర సాధికారిక కమిటీ సభ్యులతో కలిసి, రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినసమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 3లక్షలకుపైగా ప్రజలు నివసిస్తున్నారని, కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణతోపాటు ఆ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు కూడా ముఖ్యమేనన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలు పర్యావరణ ప్రేమికులని, పక్షులను కాపాడుతూ అటవీ చట్టాలను గౌరవిస్తూ ఉంటారన్నారు. పర్యావరణం, పక్షులతోపాటు ఈ ప్రాంతంలోని ప్రజలు కడుపునిండా ఆహారం అందించేలా వారికి న్యాయం చేసేందుకు కృషిచేస్తామన్నారు. కొల్లేరు ప్రాంత సమస్య ఎన్నో దశాబ్దాల నాటిదన్నారు. గతంలో కొల్లేరు ఆపరేషన్ సమయంలో సరిహద్దులు సరిగ్గా గుర్తించని కారణంగా వచ్చిన గందరగోళమని, దాంతో అక్కడి ప్రజల మనుగడ ప్రశ్నార్థకమైందన్నారు. ఆ ప్రాంతంలోని జీరాయితీ రైతుల హక్కులు హరించబడ్డాయన్నారు. కొల్లేరు ప్రాంతాల ప్రజల సమస్యలపై డిప్యూటీ >>2

### పట్టాలెక్కనున్న 200 కొత్త రైళ్లు

### ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులు, డ్రోన్‌లతో దాడి

5లో

# 67 వేల మంది టీచర్ల బదలీ

### రికార్డు స్థాయిలో 4 వేల మందికి పైగా పదోన్నతులు

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సోమవారంతో ముగిసింది. 67,732 మందికి స్థానచలనం కలిగింది. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) 31,174 మంది బదిలీ అయ్యారు. వీరికి మాన్యువల్‌గా, మిగతా కేటగిరీల వారికి ఆన్‌లైన్ వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ నిర్వహించారు. కొంత మది ఎస్జీటీలు, స్కూలు అసిస్టెంట్లకు బదిలీలు అయినప్పటికీ, వారు పాత బడుల్లోనే పనిచేయాల్సిన అనివార్యత నెలకొంది. వీరు కొత్త పాఠశాలలో చేరి, పాత పాఠశాలలో కొన్నాళ్లు కొనసాగాల్సి ఉంటుంది. మెగా డీఎస్సీ నియామకాల తర్వాత వీరిని రిలీవ్ చేస్తారు.
కొన్ని చోట్ల ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు బదిలీ అయినప్పటికీ, అక్కడికి కొత్తవారు రాని పక్షంలో పాతవారే కొనసాగాలని పాఠశాల విద్యాశాఖ సూచించింది. సబ్జెక్ట్ టీచర్లలో సగం మంది ఉండాలన్న నిబంధన పెట్టడంతో కొందరు కొత్త పాఠశాలల్లో చేరి, వెనక్కి వచ్చారు. డీఎస్సీ నియామకాల తర్వాత వీరందరూ ఆగస్టులో రిలీవ్ అయ్యే అవకాశం ఉంది.
అత్యధికంగా అనంతపురం జిల్లాలో 7,172 మందికి, అత్యల్పంగా విజయనగరంలో 3,587 మందికి స్థాన చలనం కల్గింది. రాష్ట్ర వ్యాప్తంగా 4,477 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయి. ఇందులో స్కూలు అసిస్టెంట్ గ్రేడ్-2 గా >>2

18-6pg2exHMNWJQE.qxd:18-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1





ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి మంగళవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన దృశ్యం

# ఆరోపణలు అవాస్తవం

>> మాత్రమే బనకచర్ల కోసం సద్వినియోగం చేసుకుంటున్నామని ప్రజలు గ్రహించాలి. ఎక్కడా నికర జలాల్ని వాడకుండా వరద జలాల్ని మాత్రమే వాడుకుంటున్నామని అంతా తెలుసుకోవాలని నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రతీ ఏటా సగటున 100 రోజులు గోదావరికి వరద వస్తున్న చరిత్ర ఆధారంగా 200 టీఎంసీల వరద జలాల్ని మాత్రమే తీసుకుంటున్నామని నిమ్మల వివరించారు. ప్రాజెక్టుపై ప్రాథమిక నివేదిక సిడబ్ల్యూసికి అందచేయటంతోపాటు అన్నీ నిబంధనల ప్రకారమే ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. సిడబ్ల్యూసి ప్రాథమిక నివేదికకు ఆమోదం తెలిపాకే డిపిఆర్ రూపొందిస్తామని చెప్పారు. పర్యావరణ అనుమతులు వచ్చాకే ఈ ప్రాజెక్టుపై ముందుకెళ్తామని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గోదావరి జలాలపై ద్వంద్వ వైఖరి అంటూ కెసిఆర్, జగన్ వివిధ సందర్భాల్లో మాట్లాడిన వీడియోలను నిమ్మల రామానాయుడు ప్రదర్శించారు. నాటి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్ కెసిఆర్‌లు మాట్లాడిన మాటలు ఫిక్సింగా అప్పుడు బిఆర్ఎస్ నేత వాదన ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమకు కరువు నుంచి కాపాడాలి అంటే గోదావరి వరద జలాల తరలింపు ఒక్కటే మార్గం అని కెసిఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఇవాళ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అభ్యంతరం చెప్పడం ఎంతవరకు సమంజసమని నిమ్మల నిలదీశారు. తాజా పరిణామాలపై రాయలసీమ బిడ్డనని చెప్పుకునే నాటి సిఎం జగన్ ఎందుకని నోరు మెదపడం లేదు? అధికారం ఉంటే ఒకలా లేకుంటే మరోలా ఉంటారని ఇద్దరి నేతల ద్వంద్వ వైఖరి ఇక్కడ స్పష్టమవుతోందన్నారు. తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకోవాలనే దురుద్దేశాలు చంద్రబాబుకు కానీ ఎపి ప్రభుత్వానికి ఎప్పుడూ లేవు.75 శాతం పనులు పూర్తయిన సీతారాం సాగర్ లిఫ్ట్‌కు ఇటీవలే అనుమతులు రాలేదా? దేవాదుల, భీమా ఎత్తి పోతల ఇలా అనేక ప్రాజెక్ట్‌లకు చంద్రబాబు సహకరించారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోలేదు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సిఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయి. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలన్నదే చంద్రబాబు అభిమతమని వివరించారు. గోదావరి నదికి చిట్ట చివరి రాష్ట్రమైన ఎపిది సహేతుక వాదనఅని నిమ్మల స్పష్టం చేశారు.

# వ్యర్థాల నుంచి సంపద సృష్టి

>> ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల నుంచి సర్క్యులర్ ఎకానమీ సృష్టించేలా కేంద్రం కార్యాచరణ ఉండన్నారు.వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్థక శాఖలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. వ్యర్థాలను ఆర్థిక వ్యవస్థ (సర్క్యులర్ ఎకానమీ)పై ఉత్పత్తి, వినియోగానికి సంబంధించి మాదిరి కరమైన ప్రయోగాలు చేయవచ్చన్నారు.. దీనిలో వీలైనంతకాలం ఉన్న పదార్థాలు,, ఉత్పత్తులను పంచుకోవడం, లీజుకు ఇవ్వడం, తిరిగి ఉపయోగించడం, మరమ్మత్తు చేయడం, పునరుద్ధరించడం మరియు రీసైక్లింగ్ చేయడం వంటివి సర్క్యులర్ ఎకానమీలో కీలకమన్నారు.,ఈ విధంగా, ఉత్పత్తుల సుదీర్ఘ నాణ్యత విలువలతో ఉంటాయన్నారు. ఇక ఆచరణలో, ఇది వ్యర్థాలను కనిష్ట స్థాయికి తగ్గించడాన్ని సూచిస్తుంది. ఒక ఉత్పత్తి దాని జీవితకాలం ముగిసినప్పుడు, రీసైక్లింగ్ ద్వారా సాధ్యమైన చోట దాని పదార్థాలు ఆర్థిక వ్యవస్థలోనే ఉంచబడతాయి. వీటిని మళ్లీ మళ్లీ ఉత్పాదకంగా ఉపయోగించవచ్చు, తద్వారా మరింత విలువను సృష్టించవచ్చు ఇది సాంప్రదాయ, సరళ ఆర్థిక నమూనా నుండి నిష్క్రమణ, ఇది టేక్‌మేక్‌కన్స్యూమ్‌త్రో అనే నమూనాపై ఆధారపడి ఉంటుంది. ఈ నమూనా పెద్దమొత్తంలో చౌకైన, సులభంగా అందుబాటులో ఉండే పదార్థాలుకశక్తిపై ఆధారపడుతుంది. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటుపై మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న సర్క్యులర్ ఎకానమీ పార్కును అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని చెప్పారు.

**సర్క్యులర్ ఎకానమీ ప్రయోజనాలు**

రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్ధంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనా. అలాగే మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్స్ ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతి ఏటా ఆర్జించవచ్చు. మరోవైపు ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కను న్నాయి. 10 వేల మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభిస్తుంది. దీంతోపాటు పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. దీనితో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. కర్బన వాయువుల విడుదల తగ్గుతుంది. భూ, జల, వాయు కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చు.

**ప్లాస్టిక్ రహిత నగరాలు**

ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండి.4 నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని చెప్పారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్‌రీయూజ్‌రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.
జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు,రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు ఆక్వాపౌల్ట్రీ ఈ మూడు రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు. రాజస్థాన్, కర్నాటక, మహారాష్ట్రలో సర్క్యులర్ ఎకానమీ కోసం అందిస్తున్న ప్రోత్సాహకాల వివరాలను అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో మరణించిన పైలట్ సుమిత్ సబర్వాల్ భౌతిక కాయానికి మంగళవారం ముంబయిలో నివాళులర్పిస్తున్న తండ్రి, బంధువులు

# మన ఆరోగ్యానికి మహా 'యోగా'

>> అంతర్భాగమని,ఇది శరీరం మరియు మనస్సు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుందన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన, ప్రశాంతమైన మరియు సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. శారీరకంగా మరియు మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన, ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారన్నారు.ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనమన్నారు.యోగా ద్వారా మనం స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా,వేగంగా సాధించ గలుగుతామన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలైనంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలని కోరారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా,బహిరంగ ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ముఖ్యంగా పంచాయతీ భవన్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. దివ్యాంగులు, వృద్ధులు, పిల్లలు, యువత, మహిళలు మరియు పెద్దలు సహా అన్ని వర్గాల ప్రజలు యోగా వల్ల ప్రయోజనాలు పొంది,ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకు కోవాలన్నారు.అందరూ కలిసి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవడానికి గొప్ప ప్రేరణనిస్తుందని ప్రధాని గట్టిగా విశ్వసిస్తున్నారన్నారు.యోగా ద్వారా వారు మరింత ఆరోగ్యకరమైన,ప్రశాంతమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆకాంక్షిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.

# బెంగళూరు ఎయిర్‌పోర్టులో వైసిపి నేత చెవిరెడ్డికి ఝులక్

## లుకౌట్ నోటీసు కింద చెవిరెడ్డిని అడ్డుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులు

**తిరుపతిరూరల్, జూన్17 ప్రభాతవార్త:** బెంగళూరు ఎయిర్‌పోర్టు నుండి విదేశాలకు వెళ్లాలనుకున్న వైఎస్సార్సీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అనుమతి లభించలేదు. చెవిరెడ్డిపై లుకౌట్ నోటీసులు ఉండటంతో ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకుని విజయవాడ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. తనపై కేసులు లేవని, ఎఫ్ఐఆర్‌లు లేవని, అయిన ఎందుకు ఆపారని చెవిరెడ్డితో పోలీసులతో వాగ్వివాదానికి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా చెవిరెడ్డిపై లిక్కర్ కేసుతో పాటు మనీ లాండరింగ్‌లో ప్రధాన పాత్ర పోషించినట్లు కీలకమైన వ్యక్తులు అసలు సమాచారం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల సమయంలో దొరికిన ఎనిమిది కోట్లకు లెక్కలున్నాయని, ఆడబ్బులు తనవి కాదని చెప్పుకున్న విషయం తెల్సిందే. దీంతో పాటు పోలీసులను బెదిరించిన ఘటనలు, ఇతర కేసులు ఆయనపై చాలానే ఉన్నాయి. సైలెంట్‌గా బెంగళూరు ఎయిర్‌పోర్టు నుండి విదేశాలకు వెళ్లే ప్రయత్నం చేసారని ఆరోపణలు ఉన్నాయి. చెవిరెడ్డిని అదుపులోకి తీసుకున్న ఎపి పోలీసులు సిట్ అధికారులకు అప్పగిస్తే విచారణ చేస్తారా లేక వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

# టీచర్ల బదలీ

>> 1,375,ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా 1,592,స్కూల్ అసిస్టెంట్‌లుగా 1,510 మందికి పదోన్నతులు లభించాయి. ఎక్కడా ఆరోపణలు,విమర్శలు లేకుండా ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను క్రమబద్ధీకరించారు. సబ్జెక్ట్ టీచర్లలో అత్యధికంగా గణితం టీచర్లు 346 మందికి,అత్యల్పంగా సంస్కృత భోధకులిద్దరికి పదోన్నతులు లభించాయి.

# మండుతున్న మధ్యప్రాచ్యం

>> విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు, తమ అణు స్థావరాలను ధ్వంసం చేయడంతో అత్యున్నత సైనికాధికారులను పొట్టనపెట్టుకున్న ఇజ్రాయెల్‌కు తగిన గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో సోమవారం ఉదయం క్షిపణుల వర్షం కురిపించింది.
టెల్‌అవీవ్, పెటా తిక్వా ప్రాంతాల్లో భారీగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. దట్టమైన నల్లటి పొగ అలముకుంది. ఈ దాడుల్లో కనీసం 8 మంది ఇజ్రాయెల్ పౌరులు మృతి చెందారు. పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో టెహ్రాన్ విమానాశ్రయమే లక్ష్యంగా టెల్‌అవీవ్ దాడులు చేసింది. రెండు ఎఫ్-14 యుద్ధ విమానాలు ధ్వంసం అయ్యాయి. దీనిని సంబంధించిన విడియోను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విడుదల చేసింది.

**జి-7 సదస్సు నుంచి అర్థాంతరంగా ట్రంప్ పయనం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలోని సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి, జి-7 సదస్సు నుంచి హుటాహుటిన స్వదేశానికి పయనమయ్యారు. దీంతో పశ్చిమాసియాలో ఏవో కీలక పరిణాలు చోటుచేసుకుంటున్నాయన్న సంకేతాలు ప్రపంచానికి వెళ్లాయి. గతంలో అల్‌ఖైదా అగ్రనేత బిన్‌లాడెన్, ఐసిస్ నాయకుడు అబూబకర్ అల్ బాగ్దాదీని అమెరికా సేనలు మట్టుపెట్టినప్పుడు కూడా అగ్రరాజ్యాధినేత ఈ గదిలోనే ఉండి ఆపరేషన్లు పరిశీలించారు.

**తక్షణమే టెహ్రాన్‌ను వీడండి.. భారతీయులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ**

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో భారతీయులకు ఇండియన్ ఎంబసీ తాజాగా మంగళవారం మళ్లీ అడ్వైజరీ జారీ చేసింది. టెహ్రాన్‌లోని భారతీయులంతా వెంటనే నగరాన్ని వీడి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. ఇప్పటివరకు ఎంబసీని సంప్రదించని భారతీయులు.. తక్షణమే అధికారులతో మాట్లాడి తమ లోకేషన్లను షేర్ చేయాలని సూచించింది. ఈ క్రమంలో హెల్ప్‌లైన్ నంబర్లు +98 9010144557, +98 9128109115, +98 9128109109 లకు తమ వివరాలు తెలియజేయాలని కోరింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. అమెరికా రాయబార కార్యాలయంతోపాటు పలు కార్యాలయాలను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి 'ఆలస్యం చేయకుండా నగరాన్ని వీడాలి' అంటూ భారతీయుల కోసం భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు 10,000 మంది భారతీయులు ఉన్నట్లు ఓ అంచనా. వీళ్లలో ఆరు వేల మందికిపైగా విద్యార్థులే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

**ఇరాన్ నుంచి 110 భారతీయ విద్యార్థుల తరలింపు**

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తం అయింది. భారతీయులను అలర్ట్ చేసింది. తక్షణమే ఖాళీ చేయించాలని సూచించింది. ఇందులో భాగంగా 110 మంది భారతీయ విద్యార్థులతో కూడిన మొదటి బ్యాచ్ అర్మేనియ చేరుకుంది. బుధవారం ఉదయం కల్లా ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు తరలించనున్నారు. ఈ మేరకు భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసింది. ఇక సొంత వనరులు కలిగిన వారు కూడా తరలి వెళ్లాలని పేర్కొంది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

**ఖమేనీ అంతంతోనే యుద్ధం ముగింపు: నెతన్యాహు**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమేనీని అంతం చేస్తేనే యుద్ధం ముగుస్తుందని స్పష్టం చేశారు. ఖమేనీని హత్య చేసేందుకు వేసిన ప్లాన్‌ను ట్రంప్ వ్యతిరేకించారంటూ అమెరికా అధికారులు ధ్రువీకరించిన తర్వాత నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు.

# ప్రయోజనాలు కాపాడుతాం

>> స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు ప్రభృతులు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రివర్యులు భూపేంద్రయాదవ్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించగా, సుప్రీం కోర్ట్ కేంద్ర సాధికార కమిటీని నియమించిందని, ఇది కొల్లేరు ప్రాంత ప్రజల మొదటి విజయమన్నారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణతో పాటు ప్రజల జీవనస్థితిగతులు కూడా పరిశీలించి ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా కేంద్ర సాధికార కమిటీ నివేదిక ఇస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను ఈ ప్రాంత ఎమ్మెల్యేలు అందరూ కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చయవలసిందిగా కోరామని, అదేవిధంగా కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణకు ఎటువంటి విఘాతం కలగకుండా ఉండేలా కొల్లేరు పరిధిని కాంటూర్ 5 నుండి 3 కు తగ్గించేందుకు కోరామన్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో భూములు కొల్పిన రాయితీ భూమిదారులకు పరిహారంగా 5వ కాంటూర్ బయట భూమి అందించాలని కోరామన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేసేందుకు కృషిచేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా కొల్లేరుప్రాంతంలో పక్షులను కాపాడుకుంటాం, పర్యావరణాన్ని పరిరక్షి స్తామని అక్కడి ప్రజల చేత రఘురామకృష్ణరాజు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 122 గ్రామాలున్నాయని, కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణ, ప్రజల సమస్యలను పరిశీలించేందుకు కేంద్ర సాధికార కమిటీ సభ్యులు రెండురోజులపాటు జిల్లాలో పర్యటిస్తారన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, కొల్లేరు ప్రాంత ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచి, కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఉప్పుటేరులో ఆక్రమణల కారణంగా వర్షాకాలంలో వరదల సమయంలో కొల్లేరు ప్రాంతంలో నీరు నిలబడి కొల్లేరు ప్రాంతంలోని గ్రామాలు ముంపు భయాన్ని ప్రతీ ఏటా ఎదుర్కుంటున్నాయన్నారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణం, వన్యప్రాణులతో పాటు ఆ ప్రాంతంలో జీవించే ప్రజల జీవన స్థితిగతులను కూడా కమిటీ సభ్యులు పరిశీలించాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణతో పాటు ఎన్నోదశాబ్దాలుగా కొల్లేరు ప్రాంతంలో జీవి స్తున్న ప్రజలకు కూడా రక్షణ కల్పించాలని కోరారు. వారి మనోభావాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. కేంద్ర సాధికార కమిటీ గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ పరిమితులకు లోబడి కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల స్థితిగతులను కూడా పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందన్నారు.

# రూ. 5 లక్షల ఆర్థిక సాయం.. పిల్లల చదువుకు హామీ

**విజయవాడ, జూన్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించినఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్ర బాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమెచెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతు న్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని.. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుం టుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందు బాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిరీష

# మహిళను చెట్టుకు కట్టేసి కొడతారా?

>> లేక తిమ్మరాయప్ప గ్రామం వదిలి వెళ్లిపోయారు. ఈ క్రమంలో తిమ్మరాయప్ప భార్యను అప్పు చెల్లించాలని గొడవపడి, మునికన్నప్ప, ఆయన కుటుంబ సభ్యులు ఆమెను చెట్టుకు కట్టేశారు. వ్యవహారం వెలుగులోకి వచ్చిన వెంటనే స్పందించిన సిఎం చంద్రబాబు బాధితురాలి పట్ల దారుణంగా ప్రవర్తించిన మునికన్నప్పతో పాటు అతని కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని జిల్లా అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. కుప్పం పురపాలిక పరిధిలోని నారాయణపురం అనే గ్రామంలో సోమవారం ఈ విషయం వెలుగు చూసింది. పోలీసుల సమాచారాన్ని అనుసరించి నారాయణపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప దగ్గర రూ.80 వేలను అప్పుగా తీసుకున్నాడు. అప్పుల భారం భరించలేక ఊరు విడిచిపెట్టి వెళ్లిపోగా, అతని భార్య పుట్టిల్లు శాంతిపురం మండలంలో ఉండి కూలీ పనులు చేసుకుంటూ కుమారుడిని పోషిస్తున్నారు.
ఈ క్రమంలో నారాయణపురం పాఠశాలలో కుమారుడి టిసి తీసుకునేందుకు వచ్చిన ఆమెను మునికన్నప్ప, అతని భార్య మునెమ్మ, కుమారుడు రాజా, కోడలు జగదీశ్వరి పట్టుకొని భర్త తీసుకున్న డబ్బు చెల్లించాలని తీవ్రంగా వాగ్వాదానికి దిగారు. కొద్ది రోజుల్లో డబ్బులను తిరిగి చెల్లిస్తామని ఆమె చెప్పినా వారు వినిపించుకోలేదు. ఆమెను చెట్టుకు కట్టి విచక్షణారహితంగా దాడి చేయగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళను విడిపించారు. ఈ ఘటనలో బాధితురాలు స్కూల్‌లో నా పిల్లల టిసి తీసుకునేందుకు బెంగళూరు నుంచి వచ్చానని వివరించారు,నాపై దాడి చేసిన వాళ్లు గతంలో నాతో సంతకం చేయించుకొని రూ.80 వేలు అప్పు ఇచ్చారు. నేను అప్పు కట్టేస్తాను అని ఎంత చెప్పినా వినలేదు. నేను వస్తానని ముందుగానే తెలుసుకున్న వారు అక్కడికి వచ్చి ఉన్నారు. ఆ తరువాత నన్ను లాక్కెళ్లి చెట్టుకు కట్టేశారు. ఇంకా వేరే వాళ్ల దగ్గర కూడా మాకు అప్పు ఉంది. వాళ్ల దగ్గర కూడా మాకు చాలా ప్రమాదం ఉంది. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నన్ను కొడుతుంటే మా అమ్మను కొట్టొదంటూ నా కొడుకు ఏడుస్తూ వాళ్ల కాళ్లు పట్టుకున్నా వదలేదు. నేను ఎంత వేడుకున్నా వదలలేదు. ఇక్కడ మాకు ఎవరూ లేరు. మమ్మల్ని చంపేస్తాం అని బెదిరించారు. ఇంక మా పిల్లలు స్కూల్‌కి వెళ్లి వచ్చేటప్పుడు వాళ్లని బెదిరించేవారు. వాళ్లు నాకు ఫోన్ చేసి ఎద్చేవారు. ఒకప్పుడు మేము బాగా బతికేవాళ్లమని భాదితురాలు ఫిర్యాదులోని అంశాలను పోలీసులు సిఎం చంద్రబాబుకు వివరించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి తక్షణం స్పందించిన సిఎం చంద్రబాబు జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఘటనతో పాటు ఇటువంటి అప్పుల వాళ్ల వేదింపులకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్పందించాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
సప్తమి మ.1.35
పూర్వాభాద్ర రా.12.24
వర్జ్యం రా.9.48-12.38
దు.ఉ.11.42-మ.12.35
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**వృషభం :** పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి. కోర్టుకేసులనుండి బయటపడతారు.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం :** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** అకారణంగా వివాదాలు ఏర్పడతాయి. జాగ్రత్త అవసరం. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారు అరుదైన సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారంవల్ల కొంత ఊరటచెందుతారు.

**కుంభం :** ఉన్నత హోదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** పనులు శ్రమానంతరం పూర్తికాగలవు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ధన లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలేశుని పేరు

>> నరేశ్, సదాశివరావు, శాంతారామ్, రామ్మూర్తి,కృష్ణమూర్తి పాల్గొన్నారు. కీలకంగా నిర్ణయించిన వివరాలను మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు క్యాంపు కార్యాలయంలో మీడియాప్రతినిధులకు వివరించారు. బెంగుళూరు పయ్యావలికావలిలోని టిటిడి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని, శ్రీనివాసకల్యాణంలో పాల్గొన్నానన్నారు. ఆ ఆలయం చిన్నదిగా ఉండటంతో విశాలంగా భక్తులు మరింతమంది దర్శనం చేసుకునేలా నిర్మించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి శివకుమార్ కోరారన్నారు. వారి అభ్యర్థన మేరకు బెంగుళూరునగరంలోని ప్రధానప్రాంతంలో టిటిడి ఆలయాన్మి నిర్మించనుందన్నారు. తిరుపతిలో కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేయనున్న సిఎస్ఐఆర్ ల్యాబ్‌కు అద్దెప్రాతిపదికన టిటిడి స్థలాన్ని కేటాయించాలని నిర్ణయించింది. తద్వారా టిటిడి అవసరాలకు వినియోగించే నెయ్యి, నీరు, ఆహారపదార్థాల నాణ్యతను ఉచితంగా తనిఖీ చేసేందుకు అవకాశం కలుగుతుంది. 1952లో ఏర్పాటుచేసిన న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక ఎస్వీకళాశాలను ఆధునీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. సమరసతాసేవాఫౌండేషన్ సహకారంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న అర్చకుల శిక్షణకార్యక్రమంతోబాటు వివిధ వ్రతాలు, పూజా విధానాలలో కూడా శిక్షణాకార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం.అలాగే అక్షరగోవిందం, హరికథావైభవం, భగవద్గీత అనుష్టాన బోధన, భజేశ్రీనివాసం, వన నిధి, గిరి జనార్ధనం, సన్మార్గం వంటి కార్యక్రమాలను నిర్వహించి జనబాహుళ్యంలోనికి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టేలా చర్చించారు. టిటిడి విద్యాసంస్థల్లోని విద్యార్థులకు హిందూ సనాతన ధార్మిక విలువలతోబాటు తెలుగు సాంస్కృతిక వైభవంలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా మన వారసత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకు 120కోట్లు రూపాయలు ఖర్చుచేయనున్నారు. ఆగస్ట్‌లో వరలక్ష్మీవ్రతం పర్వదినాన తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో సౌభాగ్యం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం. టిటిడిలో అధ్యాపకుల పోస్టుల భర్తీని నిలిపివేయాలని ఎపిపిఎస్‌సికి సిఫార్సు చేశారు. ఇప్పటికే పనిచేస్తున్న 200మంది కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో దేవాదాయశాఖమంత్రి, టిటిడి ఛైర్మన్, టిటిడి ఇఒలతో త్రిసభ్యకమిటీ ఏర్పాటు జరిగింది. దళితవాడల్లో శ్రీవాణి నిధులతో ఆలయాల నిర్మాణంపై చర్చించారు.

# ఆదాయం వృద్ధి గణనీయంగా పెంచే దిశలో కీలక కార్యాచరణ

**-15శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపకల్పన: సిఎం చంద్రబాబు**

**విజయవాడ.,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఆదాయం వృద్ధి గణనీయంగా పెంచే దిశలో కీలక కార్యచరణ చేపట్టినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.జాతీయవృద్ధి రేటుతో పొల్చుకుంటే ఇప్పటికే మన గ్రోత్ ఉందన్నారు.,15శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.మంగళవారన సాయంత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, జీఎస్డీపీ అంచనాలు, అభివృద్ధి సూచికలు, గ్రోత్ డ్రైవర్స్ వంటి అంశాలపై చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో ప్రణాళిక శాఖ దృష్టి సారించాల్సిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. రుణాలు తగ్గించుకోవడం, సంక్షేమానికి వనరులు సమకూర్చుకోవడం వంటివి అత్యంత కీలక అంశాలని చంద్రబాబు వివరించారు. వనరుల సమీకరణలో రాష్ట్ర సొంత ఆదాయం, కేంద్రం నుంచి వచ్చే నిధులతో పాటు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచించారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక శాఖ పని చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన ప్రామాణిక సమాచారాన్ని రూపొందించుకోవాలన్నారు. ఈ దిశగా ప్రణాళిక శాఖ పనితీరు మెరుగు పరుచుకోవాలని చంద్రబాబు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఏపీ బ్రాండ్ ప్రమోషన్ నిరంతరం జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 25 కెబినెట్ సమావేశాలు, 25 ఎస్ఐబీపీ సమావేశాలు నిర్వహించి.. పెద్ద ఎత్తున పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడితో ఆగకుండా.. ఆ ప్రాజెక్టులు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీ సచివాలయంలో ప్లానింగ్ శాఖ ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేస్తూ 2024- 25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికిమించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందన్నారు.ఈ మేరకు అధికారులు తమ నివేదికలో వివరించారన్నారు.

దీనిపై వారి నుంచి స్పష్టతను సీఎం చంద్రబాబు కోరారు. 2024- 25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ 11.89 శాతం నమోదు చేసిందని తెలిపిన అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు, ఇది సంతృప్తికర అంశమైనప్పటికి మరింతగా తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్రాదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై మనం దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు.అందుకు తగినట్లు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## సజ్జల పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంత ప్రజలను ఉద్దేశించి 'సంకరజాతి' అంటూ వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిలు కోసం వేసిన వ్యాజ్యంపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. సజ్జలపై రాజధాని రైతు దళిత జెఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సజ్జల తరపు న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ,ఇదే వ్యవహారంపై శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు...డిజీపీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పిటీషనర్‌పై తొందరపాటు చర్యలొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చిందని గుర్తు చేశారు. అలాంటి ఉత్తర్వులనే ప్రస్తుత పిటీషన్ లోనూ ఇవ్వాలని కోరారు. పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ...శిరీష ఫిర్యాదుపై ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదని తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి పూర్తి వివరాలు సమర్పించాలని పేర్కొంటూ విచారణను ఈ నెల 18కి వాయిదా వేశారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన సంగీత దర్శకుడు శివమణి

**విజయవాడ, జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ చంద్రబాబు నాయుడుని ప్రఖ్యాత సంగీత వాయిద్యకారుడు,దర్శకుడు శివమణి కలిసారు. అమరావతి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శివమణి కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. ఆయన సంగీత వాయిద్య ప్రదర్శనలు పలు మార్లులు చూసి తన్మయానికి లోనయినట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించే దిశలో పాలసీలు రూపొందిస్తున్నామని తెలిపారు. సంగీత కళాకారుల ప్రతిభకు పట్టగడతా మన్నారు. తన కుమారుడి వివాహానికి రావా ల్సిందిగా సీఎం చంద్రబాబుకు శివమణి ఆహ్వానపత్రిక అందించారు. శివమణిని సీఎం చంద్రబాబు సముచిత రీతిన సత్కరించారు.

# తిరుమల సమాచారం

## ఉచిత విద్యుత్ బస్సులతో భక్తులకు సౌకర్యం

**- తిరుమల, శ్రీవారిమెట్టు మార్గంలో ఉచిత ప్రయాణం**



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఏ ఆలయంలో లేని విధంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు తిరుమలకొండపై కాటేజీలు, ఆలయం వద్దకు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లకు చేరుకునేందుకు వీలుగా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తోంది. ఇప్పటికే పదివరకు విద్యుత్‌తో నడిచే ధ.ర్మ.ర.థా.లు (ఉచిత బస్సులను)తిరుమలలో టిటిడి నడుపుతోంది. కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుండి జిఎన్‌సి, హెచ్‌విసి, హెచ్‌విడిసి, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్ఎంసి, ఏటిసి, ఎంబిసి, మ్యూజియం, సిఆర్ఒ,లేపాక్షికూడలి ,యాత్రిసదన్‌లు ఇలా భక్తులకు సౌకర్యవంతంగా నడుస్తున్నాయి. తిరుమలకు వస్తున్న లక్షమంది యాత్రికులకు సరిపడేలా ఈ ధర్మరథాలు అందుబాటులో లేవు.పైగా ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్లు కొండపై భక్తులను అధిక ఛార్జీలకు నిలువుదోపిడీచేస్తున్నారనేది ఇటీవల వందలసంఖ్యలో ఫిర్యాదులు టిటిడి అధికారులకు అందాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో శ్రీనివాసమంగాపురం ఆలయం, శ్రీవారిమెట్టుకు వెళ్ళే భక్తులను ఆటోడ్రైవర్లు, ట్యాక్సీడ్రైవర్లు నిలువుదోపిడీకి గురిచేస్తున్నారను. రోజుకు 10వేలమంది వరకు భక్తులు ఈ మార్గంలో తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండు,అలిపిరి నుండి చేరుకుంటున్నారు.వస్తున్న భక్తుల రద్దీతో ట్యాక్సీలు, ఆటోలు అధికఛార్జీల దోపిడీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు కూడా అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోనే జారీ చేస్తున్నారు. ఆ తరువాత అలిపిరి నుండి శ్రీవారిమెట్టుకు ఉచిత బస్సులద్వారా చేరవేస్తున్నారు. అయితే ఈ బస్సులు చాలడంలేదు. దీంతో టిటిడి 100 ఉచిత విద్యుత్ బస్సులకోసం కేంద్రానికి, దాతలనుండి సహకారం కోరింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలమేరకు భక్తులకు సకల సౌకర్యాలు కల్పనపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో భక్తులను ఉచితంగా సౌలభ్యంగా రవాణాకు వందవిద్యుత్‌తో నడిచే బస్సులు అవసరమని టిటిడి గుర్తించింది. ఈ మేరకు మంగళవారం తిరుమలలో జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో కూడా ఛైర్మన్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. భక్తులను ఒకచోట నుండి మరోచోటుకు ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు అవసరమైన వంద విద్యుత్‌బస్సులను కేంద్రప్రభుత్వం సమకూర్చేలా కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి సానుకూలత చూపారు. త్వరలోనే 100 బస్సులు టిటిడికి చేరుతాయని తెలిపారు.

## హైందవ సనాతన ధర్మంపై సద్గమయ విద్యార్థులకు డే స్కాలర్స్‌గా శిక్షణ: టిటిడి హెచ్‌డిపిపి

**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో హైందవసనాతనధర్మం నేర్పిన మానవీయ విలువలను ,వ్యక్తిత్వవికాస కార్యక్రమాల్లో శిక్షణనివ్వడానికి సద్గమయ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిటిడి హెచ్‌డిపిపి సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం టిటిడికి చెందిన ఏడు పాఠశాలల్లో దాదాపు 1,600మంది విద్యార్థులకు డే స్కాలర్ విధానంలో శిక్షణనివ్వాలని చర్చించారు. టిటిడి విద్యాసంస్థల్లోని విద్యార్థులకు హిందూ సనాతన ధార్మిక విలువలతోబాటు తెలుగు సాంస్కృతిక వైభవంలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా మన వారసత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకు 120కోట్లు రూపాయలు ఖర్చు చేయనున్నారు. మంగళవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన తిరుమలలో హెచ్‌డిపిపి బోర్డు సమావేశం జరిగింది. శ్రీవారిసేవ, సనాతనధర్మం వ్యాప్తి చేయడంపై కీలకంగా చర్చించారు. తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత మంచి దర్శనం కల్పించడానికి ఇంకా ఎలాంటి పద్ధతులు అనుసరించాలి అనే విషయంపై అభిప్రాయాలు తీసుకున్నారు. టిటిడి ఆల యాలు, అంతర్జాతీ యంగా సేవలను విని యోగించుకునే అంశాలపై చర్చించారు.

## మహిళల రక్షణ, సాధికారతే జాతీయ మహిళా కమిషన్ లక్ష్యం

**- ఉమెన్స్ కమిషన్ జాతీయ సభ్యురాలు డాక్టర్. అర్చన మజుందార్**



మీడియాతో మాట్లాడుతున్న జాతీయ మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు, మహిళల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కు మహిళా కమిషన్ కృషి చేస్తుందని జాతీయ విమెన్స్ కమిషన్ మెంబర్ శ్రీమతి. డాక్టర్. అర్చన మజుందార్ అన్నారు. దేశంలో ఎక్కడ మహిళకు అన్యాయం జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతీయ మహిళా కమిషన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన లో భాగంగా మొదటి రోజు మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పాత ప్రభుత్వ వైద్యశాలను జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్. అర్చన మజుందార్ సంద ర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మజుందార్ మాట్లాడుతూ బాలికలు, మహి ళలపై దాడులకు పాల్పడితే చర్యలు తప్ప వన్నారు. మహి ళలను లైంగికంగా వేధింపులకు గురిచేసినా, దాడులు చేసినా మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పనిచేస్తున్న ఏ వ్యాపార సంస్థలైనా, విద్యాసంస్థలైనా, కార్యాలయాలైనా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీని సీనియర్ మహిళా ఉద్యోగిని ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవా లన్నారు. మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని, బాధితులు ఏ సమయమైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని, తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలు, మహిళల రక్షణ కోసం, వారి సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఐసీసీ(ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ) ఏర్పాటు చేశారా లేదా అని జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్ వాకబు చేశారు. వారం రోజుల్లో ఐసీసీ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కళాశాలలో మహిళ రక్షణ చర్యలపై డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ నెంబర్ లు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, కళాశాల ఉద్యోగులు, ఫ్యాకల్టీల సమస్యలను మొదట ఐసీసీ కమిటీ లో పరిష్కర మయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ ఐసీసీ ద్వారా బాధిత మహి ళకు న్యాయం జరగపోతే రాష్ట్ర, జాతీయ మహి ళా కమిషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్‌రోడ్‌లకు భూసేకరణ వేగవంతం చేయండి

**- ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ**



**విజయవాడ,జూన్17,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణ, పెడన విసన్నపేట 216ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ పనులను వేగవంతం చేసి నివేదికలను సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్‌రోడ్‌లకు భూసేకరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహణ వంటి పలు అంశాలపై మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా హైదరాబాద్ విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారికి సంబంధించి 226 కి.లో మీటర్ల ఆరు లైన్లల విస్తరణలో భాగంగా నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగ్రంచిప్రోలు మండలాలలో జాతీయ రహదారుల అధికారులకు ఎన్‌జాయిమెంట్ సర్టిఫికెట్లకు సంబంధించి ప్రతిపాదనలు పంపవలసి ఉందన్నారు. అనుమంచిపల్లి, షేర్‌మహమ్మద్‌పేట, తోటచర్ల, భీమవరం గ్రామాలకు సంబంధించి ఆయా మండల తహశీల్దార్లు ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెడన విసన్నపేట 216 ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి జిల్లాలో విసన్నపేట తిరువూరు మండలాలలో 9 గ్రామాల నుండి ప్రతిపాదనలు రావాల్సి ఉండగా 5 గ్రామాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మిగిలిన గ్రామాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్‌డివోకు సూచించారు. అవుటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల అధికారులు అవసరమైన భూమికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని రికార్డులను పరిశీలించి 3ఏ రిపోర్టు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు సంబంధించి కంచికచర్ల, మైలవరం, జి. కొండూరు మండలాలలో 3ఏ ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

## యువత నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు యోగా దోహదం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** యువత నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధిం చేందుకు నిరంతరం యోగా ఎంతో దోహదపడుతుంది.శారీరక,మానసిక ఉల్లాసాన్ని యోగాసనాలు ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం,విజయవాడ నగరపాలక సంస్థ అథ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీషా పాల్గొని జిల్లా రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో యోగాను భాగం చేసుకునేలా అన్ని వర్గాల ప్రజలను ప్రోత్స హించేందుకు యోగాంధ్ర మాసోత్స వాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత నిర్థేశించుకున్న లక్ష్యాల సాధనకు మానసిక ప్రశాంతత పరిపూర్ణమైన ఆరోగ్యం ఎంతో అవసరమన్నారు. యోగాసనాల ద్వారానే అది సాధ్యపడుతుందన్న విసయాన్ని గుర్తెరిగి,ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయిం చాలని సూచించారు.






# పాఠశాలలకు తాళాలు వేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

- మోడల్ ప్రైమరీ పాఠశాల మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనే కావాలి
- పాతపద్ధతినే కొనసాగించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థుల నిరసన

**పామిడి, జూన్ 17 ప్రభాతవార్త:** మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చిన విద్యాశాఖాధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాలకు తాళాలు వేసిన సంఘటన మంగళవారం అనంతపురం జిల్లా పామిడి మండలం రామగిరి గ్రామంలో చోటుచేసుకుంది. మోడల్ ప్రైమరీ పాఠశాల మాకొద్దు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనే కావాలి.. అధికారులారా మా పిల్లల భవిష్యత్తుతో చెలగాటమా..? అంటూ మండిపడ్డారు. 2025-26 విద్యాసంవత్సరం ఇక్కడ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకే కొనసాగించటం జరుగుతుందని మిగిలిన 6,7,8వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులంతా ఎద్దులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వెళ్ళాలంటూ అధికారులు ఆదేశిస్తుండటం ఎంతవరకూ సమంజమని ప్రశ్నిస్తూ గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనే కొనసాగిం చాలని డిమాండ్ చే శారు. మండల పరి షత్ అప్పర్ ప్రైమరీ పాఠశా లను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చివేసిన అధికారులు మిగిలన తరగతులను ఎద్దులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠ శాలలో వీలినం చేస్తూ ఇక్కడ విద్యనభ్యశిస్తున్న పిల్లల (విద్యార్థుల) జీవితాలతో చెలగాటం అడుతున్నట్లైనని వెంటనే ఇక్కడ పాతపద్దతినే కొనసాగించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఇక్కడి మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యనభ్యశించేందకు అన్ని రకాల అవకాశాలు ఉన్నప్పటికీ ఈ పాఠ శాలలో కేవలం 5వ తరగతి వరకే

విద్యార్థులు విద్య నభ్యశించాలని మిగిన 6,7,8వ తరగతుల విద్యార్థులు ఎద్దులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశా లలో విద్యనభ్యశించాలని ఆదేశించటం దారుణం అంటూ ఎంఈఓ ఎద్దుట నిరసనకు దిగారు.



పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు

## వడ్డెర సొసైటీలకు కంకర క్వారీ లీజులు, భారీగా రాయితీలు - సీనరేజ్‌లో సైతం 50 శాతం రాయితీ

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీ అమలుకుసన్నద్ధమవుతోంది. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారికి రహదారి కంకర (రోడ్ మెటల్),పలక,క్యూబ్స్,కెర్బ్స్ లీజుల్లో ప్రాధాన్యం ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వడ్డెర సొసైటీలకు లీజులు కేటాయించి,వాటి ద్వారా వారు ఉపాధి పొందేలా చూడాలని నిర్ణయించింది. లీజుల కేటాయింపులో ఆ సొసైటీలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ఆయా ఖనిజాలకు సంబంధించి ఇతర ధరఖాస్తుదారులతో పాటు అదే లీజుకు వడ్డెర సొసైటీలు 15 రోజుల్లో ధరఖాస్తు చేసుకుంటే.సొసైటీ ధరఖాస్తునే పరిగణలోకి తీసుకుంటారు. ఒకవేళ ఏదైనా లీజు ఒకటి కంటే ఎక్కువ సొసైటీల నుండి ధరఖాస్తులు వస్తే,వాటిలో ఆ లీజు ప్రాంతానికి ఏ సొసైటీ దగ్గరగా ఉంటుందో పరిశీలించి,దానికి తొలి ప్రధాన్యం ఇస్తారు. ఒక్కో సొసైటీకి గరిష్టంగా 12 హెక్టార్లకు మించకుండా లీజు కేటాయిస్తారు. వడ్డెర సొసైటీలకు కేటాయించే లీజుల్లో తవ్వి,తరలించే రోడ్ మెటల్,పలక,క్యూబ్స్,కెర్బ్స్‌కు గనుల శాఖ వసూలు చేసే సీనరేజ్‌లో ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇవ్వనుంది. రాష్ట్రంలో 371 వడ్డెర సొసైటీలున్నాయి. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 140,ఆ తర్వాత పల్నాడులో 72,తిరుపతిలో 47,నంద్యాల జిల్లాలో 37 సొసైటీలు ఉన్నాయి. ఎన్టీఆర ,గుంటూరు,ప్రకాశం,అన్నమయ్య,సత్యసాయి తదితర జిల్లాల్లో కూడ కొన్ని సొసైటీలు ఉన్నాయి. వాటన్నింటికీ లీజుల కేటాయింపులో ప్రాధాన్యతనివ్వనున్నారు.1990 దశకం నుండి వడ్డెర సొసైటీలకు క్వారీ లీజులు కేటాయించే విధానం ఉండేది. గత వైకాపా ప్రభుత్వం 2022లో లీజుల కేటాయింపునకు ఈ వేలం విధానం తీసుకొచ్చింది. దీనివల్ల లీజు కావాల్సిన వడ్డెర సొసైటీలు...ఇతరులతో కలిసి వేలంలో పాల్గొని,ఎక్కువ ధర కోట్ చేయాల్సి వచ్చేది. ఒకవేళ అధిక ధర కోట్ చేయకపోతే... ఆ వేలంలో ఎవరు అత్యధిక ధర కోట్ చేశారో ఆ మొత్తాన్ని ప్రీమియంగా చెల్లించేందుకు ముందువచ్చే సొసైటీకి లీజు దక్కేది. దీంతో వడ్డెర సొసైటీలకు లీజు పొందడం కష్టంగా ఉండేది.


**pnb Housing Finance Limited** Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001.
ఫోన్లు: 011-23357171, 23357172, 23705414. వెబ్‌సైట్ www.pnbhousing.com
విశాఖపట్నం బ్రాంచి : సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్డు, ఎల్లెన్ సోల్లీ షోరూమ్‌పైన, విశాఖపట్నం-530003

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/లు కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002లోని నిబంధనలు 8(1) అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ/నోటీసు(లు) తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభించు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| క్ర. సం | రుణ అకౌంట్ నంబరు | రుణగ్రహీత/సహరుణ గ్రహీత/హామీదారు పేరు | డిమాండు నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనతా తేదీ | తనఖా ఆస్తి/లు వివరణ |
|---|---|---|---|---|---|---|
| 1. | HOU/VS KP/0722/ 1008437, B.O:. విశాఖ పట్నం | శ్రీ మొహమ్మద్ పాషా S/o. మొహమ్మద్ అబ్దుల్లా 21 94 7 గోదారి గోతులు చిన్న మసీదు దగ్గర, చెంగల్రావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001, వద్ద కూడా అందుబాటులో : 5316, అల్ అమీర్ ఫైజల్ బిన్ ఫహ్ద్ రోడ్, 6079 అల్ హిజామ్ అల్ అఖ్‌దర్ Dist, అల్ ఖోబర్ 34433 కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా, అల్ ఖోబర్, దమ్మామ్ - 31962, సౌదీ అరేబియా. వద్ద కూడా అందుబాటులో : 1 పెట్రోజెట్ సౌదీ అరామ్‌కో, అల్ సునేల్ టవర్స్, ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫహ్ద్ రోడ్, అల్ హిజామ్ అల్ అఖ్‌దర్, అల్ ఖోబర్, దమ్మామ్-31962, సౌదీ అరేబియా, శ్రీ జెబా పర్వీన్ M/o. మొహమ్మద్ పాషా, ఫ్లాట్ నం. 302, 4వ అంతస్తు, పీ సైల్ అపార్ట్‌మెంట్, ఆఫీసియల్ కాలనీ, 2వ సంధు, CSR ఆసుపత్రి దగ్గర, మహారాణిపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530002, ఆర్యన్ కందిపాటి 47 1 22 ఇందిరా సంజీవ్ భీమ్‌నగర్, శంకరమఠం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016, ఇండియా. అందిరూ అందుబాటులో వద్ద : ఫ్లాట్ నం. 21, వరాహనగర్ ఫేజ్-II, సరస్వాగామం, విజయనగరం, పైడితల్లి అమ్మవారి గుడి దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535001. | 07.03. 2025 | రూ. 22,67,660.80/- (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై ఏడు వేల ఆరు వందల అరవై మరియు ఎనభై పైసలు మాత్రమే) 07-03-2025 నాటికి బకాయి | 12.06.2025 (భౌతికంగా స్వాధీనత) | విజయనగరం (R.O), సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, సరస్వ గ్రామం & గ్రామపంచాయతీ, యొక్క సర్వే నం. 230/1P & 230/3P లో కవర్ "వరాహనగర్ ఫేజ్-II" యొక్క LP NO. 40/2016 ప్రకారం VUDA చే అనుమతి పొందిన ప్లాట్ నం. 21 కలిగివున్న 222.22 చ.గజాలు లేదా 185.80 చ.మీటర్లు యొక్క మేరకు కొంత స్థలం మొత్తం అయినా. కొలతలు మరియు సరిహద్దులు ఈ విధంగా : కొలతలు: తూర్పు వింగ్: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, పడమర వింగ్ : 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, ఉత్తరం వింగ్ : 50 అడుగులు లేదా 15.24 మీటర్లు, దక్షిణం వింగ్ : 50 అడుగులు లేదా 15.24 మీటర్లు, అనగా 222.22 చ.గజాలు లేదా 185.80 చ.మీటర్లు. మరియు సరిహద్దులకు హద్దులు: ఉత్తరం : ప్లాట్ నం.20 యొక్క ఖాళీ స్థలం. దక్షిణం : ప్లాట్ నం.22 యొక్క ఖాళీ స్థలం. తూర్పు : ప్లాట్ నం.28 యొక్క ఖాళీ స్థలం. పడమర : 40 అడుగుల వెడల్పు లే - అవుట్ రోడ్. |

ప్రదేశము : విశాఖపట్నం, తేదీ: 12-06-2025 అధీకృత అధికారి, (M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్).


వార్త

ఒక్కొక్కప్పుడు మన సందేహాలే మనలను మోసం చేస్తాయి. సందేహం కలిగినప్పుడు భయం వల్ల మన ప్రయత్నాన్ని విరమిస్తాం. మనం సాధించగలిగే దాన్ని సైతం పోగొట్టుకుంటాం.

-ఫిలిప్స్

# సకల జనగణన సాధ్యమే!

దేశంలో 15ఏళ్ల అనంతరం జరిగే జనగణనకు సైరన్ మోగింది. 16వ జనగణన ఇది. ప్రతి పదేళ్లకూ ఒకసారి దేశ జనగణనకుఆస్కారముండగా 2020లో జరగాల్సిన జనగణన 'కరోనా' రీత్యా వాయిదాపడింది. స్వాతంత్య్రానికి ముందు 15 జనగణనలు పూర్తయ్యాయి. జనగణనతోపాటు ఈసారి తొలిగా కులగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయించింది. 2027 మార్చి1వ తేదీ నాటికి జనగణన పూర్తవుతుంది. జనాభా లెక్కల సేకరణ అంతా డిజిటల్ విధానంలో జరుగుతుంది. సమాచార సేకరణ, బదిలీ, డేటా భద్రత వంటి అన్ని విషయాలనూ కట్టుదిట్టంగా చేయాలని కేంద్రం తలపెట్టింది. రెండు దశల్లో జరిగే జనగణనలో తొలిదశలో అక్టోబరు 1, 2026 నాటికి జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, లఢక్, హిమాచల్‌ప్రదేశ్‌లలో పూర్తవుతుంది. జనగణన కోసం సోమవారం కేంద్ర హోంమంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 1, 2027 నుంచి జనగణన ప్రారంభమౌతోంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కల భారత్‌లో జనగణన అంటే అత్యంత కీలక పరిణామం. మంచు ఎక్కువగా కురిసే లఢక్ ప్రాంతంలో 1 మార్చి 2027లో మొదలు పెడతారు. కులగణన వల్ల ఆయా కులాల్లో ఉన్న ఆర్థికపరిస్థితి, సామాజిక అంతరాలు వగైరా అంశాలపై విశ్లేషణలు వీలవుతాయి. దేశంలో సమగ్ర కులాల వారీ జనాభా లెక్కల ప్రక్రియ బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్య కాలంలో జరిగింది. సుదీర్ఘకాలం జరగడానికి కారణాలు అప్పట్లో కేవలం జనాభా లెక్కలు మాత్రమే జరిగేవి. అప్పట్లోనే కులాల వివరాలను కూడా సేకరించినట్లు చెబుతున్నా అవి వెలుగులోకి రాలేదు. కులాల వారీగా ప్రాతిపదికగా జనగణన ప్రక్రియను తెలంగాణ, బీహార్‌లలో ఇప్పటికే పూర్తి చేశాయి. జాతీయస్థాయి అంశం అయినందున ఎంతో పకడ్బందీగా సేకరించాల్సి ఉంటుంది. కొన్ని రాష్ట్రాలు చేపట్టాయని చెబుతున్న జనగణనను రాజకీయ కోణంలో చేశారన్న ఆరోపణలున్నాయి. అయితే కొన్ని రాష్ట్రాలు ఎంతో ముందుచూపుతో చేపట్టిన, అనుసరించిన మార్గదర్శకాలను ఆధునీకరించి, ఆధునిక గణాంక వైఖరితో పారదర్శకంగా జనగణన చేపట్టాల్సి ఉంది. దేశంలో కులగణన చాలా అవసరమని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. ఏమయితేనే కాంగ్రెస్ బాటలో అన్ని రాష్ట్రాల్లోనూ జనగణాంక దీక్ష చేపట్టడం స్వాగతించాల్సిన విషయం. తొలిదశలో ఇంటి జాబితాలో ప్రతి ఇంటికి సంబంధించిన గృహనిర్మాణ పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాల గురించి సమాచారం సేకరిస్తారు. రెండో దశ జనాభా గణనలో ప్రతి కుటుంబంలోని వ్యక్తులకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను రాబడతారు. ప్రజల నుంచి ఏయే వివరాలను సేకరిస్తారో ప్రశ్నావళిని విడుదల చేయాల్సి ఉంది. కులగణన విషయంలో కాంగ్రెస్‌పార్టీ పట్టుపట్టి తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేసింది. అందులో అర్ధసత్యాలున్నాయని అసమగ్రమని ఆరోపణలున్నా, జాతీయస్థాయిలో జరిగే కులగణనకు మార్గదర్శకాలు చూపించినట్లయింది. కేంద్ర ప్రభుత్వం ఒకనాడు కులగణన పేరుచెబితేనే మండిపడేది. అటు పార్లమెంటులో, సుప్రీంకోర్టులోనూ వద్దని వాదించిన కేంద్రప్రభుత్వం కులగణనకు తలూపడం మంచి పరిణామం. కాగా సోమవారం విడుదల చేసిన 16వ జనగణన నోటిఫికేషన్‌లో కులగణన ప్రస్తావన చేయకపోవడం విమర్శలకు గురైంది. ప్రశ్నావళిలో ఉంచి కులగణన వివరాలను విశ్లేషిస్తారేమో చూడాలి. కులాల వారీ ఆర్థిక, సామాజిక వివరాలను క్రోడీకరించుకుని ఆయావర్గాల వెనుకబాటుతనాన్ని నిర్ణయించి ప్రత్యేక పథకాలు చేపట్టేందుకు ఈ విశ్లేషణలు పనికివస్తాయి. తెలంగాణ రాష్ట్రంచేపట్టిన కులగణన వివరాలలతో జాతీయ జనగణనకు కానీతాజాగాచేపట్టే కులగణనకు కానీ సంబంధం లేదు. జాతీయ జనాభా చట్టం 1948 ప్రకారం అన్ని రాష్ట్రాల్లో ఒకే మాదిరి ఒకే విధానంతో, ఒకే తీరుగా జనగణన చేయాల్సి ఉన్నందున కేంద్ర ప్రభుత్వంతనకంటూ ప్రత్యేక ప్రశ్నావళి, ప్రణాళిక, సేకరణ విధానాన్ని రూపొందించుకుంటోంది. రాజ్యాంగంలోని 246 అధికరణం కింద ఏడో షెడ్యూలులో 69వ అంశంగా జనగణన చేపడ్తారు. సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రతి సభ్యుడి వివరాలు తప్పనిసరిగా సేకరించే ప్రణాళికలో ప్రభుత్వం ముందుకుకదులుతోంది. ప్రశ్నావళిలో చోటు చేసుకునే ప్రశ్నలు ఆయా నివాసితుల వ్యక్తిగత వివరాలతోపాటు కులం, ఉపకులం, సొంత ఇల్లా అద్దె ఇల్లా! ఆర్థిక పరిస్థితులు ఉద్యోగ ఉపాధి ఆదాయవనరుల వంటి కీలకమైన ప్రశ్నలుంటాయి. కులప్రస్తావనపై పెద్దగా చర్చలు లేని 1881లోనే సమగ్ర కులగణన విషయమై బ్రిటిషర్లు ముందుచూపుతో జనగణనకు అంకురార్పణ గావించారు. 'విభజించు, పాలించు' అనేరీతిలో ఆలోచించే వారికి భవిష్యత్‌లో 'కులం' అతికీలకంగా ఉంటుందని భావించి ఉండొచ్చు. స్వాతంత్య్రం వచ్చాక భారతీయ పాలకులు జనగణన నుంచి 'కుల'ప్రస్తావనగణనలను తొలగించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కులాలవారీ సంక్షేమప్రగతి ప్రణాళికలు ప్రధానంగా తీసుకోవాల్సి రావడంతో 'కులగణన'కు ప్రాముఖ్యత ఏర్పడి కేంద్రప్రభుత్వం తరపున 2010లోనే ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ లోక్‌సభలో హామీ ఇచ్చారు. అత్యధిక రాజకీయ పార్టీలు కులగణన మంచిదేనని అభిప్రాయపడ్డాయి. 2011లో కులగణన ప్రయత్నం జరిగింది. కానీ బయటకు రాలేదు. తాజాగా 'కులగణన' అవసరాన్ని గుర్తించినందున ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో సమగ్ర సర్వేకు ముందడుగు పడింది. ఈ రీత్యా సర్వమానవ సౌభ్రాతృత్వంలో భాగంగా సకల జనుల కోసం సంక్షేమ పథకాలు అందేందుకు కొత్త ప్రయత్నాలన్నీ సానుకూల పడగలవని ఆశిద్దాం.



ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కటే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం సాగిందంటే ఇద్దరూ బాధ్యులే.

థామస్ ఫుల్లర్



ఏదైనా ఒక లక్ష్యంతో గట్టిగా కృషి చేస్తే ప్రతి వ్యక్తికీ నేడు కాకపోయినా రేపైనా విజయావకాశం వచ్చి తీరుతుంది.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### ప్రొవైడర్లకే అనుమతి ఇవ్వాలి

ఇటీవల కేదార్నాథ్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న ప్రారంభమైన చార్‌ధామ్ యాత్రలో ఇప్పటివరకు ఇది ఐదవహెలికాప్టర్ ప్రమాదం కావడం మరింత ఆందోళనకరం. శనివారం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఆరు గురుమరణించడం దురదృష్టకరం. వరుసగా జరుగుతున్న ఈ ప్రమాదాలు మన వైమానిక రంగంలో లోపాలు, నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పుడు తాత్కాలికంగా హెలికాప్టర్ సేవలను నిలిపివేసినప్పటికీ, దీన్ని శాశ్వత పరిష్కార దిశగా తీసుకెళ్లాలి. అధిక భక్తులు వచ్చే కాలాల్లో హెలికాప్టర్ సేవలను కేవలం నిబంధనలు పాటించే ప్రొ వైడర్లకే అనుమతించాలి. అంతేగాక, ప్రభుత్వం పర్యవే క్షణను మరింత బలపరచాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలి

మన రైల్వేలు దేశ పౌరుల ఇంద్ర వాహనం కానీ తరచుగా ఇటీవల ప్రమాదాలు జరుగుతుండడం వలన రైల్వే ప్రయాణంఅంటే భయభ్రాంతులను కలుగుచున్నవి. మొన్న ముంబైలో జరిగిన లోకల్‌రైళ్లప్రమాదంలో ప్రయాణికులు చనిపోవడం అత్యంత విషాదకరమైన సంఘటన. రెండు రైళ్ల ప్రయాణికుల సంచులు ఒకదానికి ఒకటి తగిలి ప్రయాణికులు క్రిందపడి దుర్మరణం చెందడం భారత రైల్వే చరిత్రలో మొదటిసారి కావచ్చు! గతంలో ప్రమాదాలు రైళ్ల పట్టాలు తప్పడం ఒకదానికి ఒకటి ఎదురెదురుగా, వెనుక నుండి వచ్చి ఢీకొనడం జరిగేవి. కానీ ఇటీవల జరిగిన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల తొక్కిసాలట, రైల్వేశాఖ నిర్లక్ష్యం ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, అవగాహనరాహిత్యం వలన జరిగినవి.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### చెక్ డ్యామ్‌లు అవసరం

వర్షాకాలం ప్రారంభం కాబోతుంది. రాష్ట్రంలోని కొన్ని చెరువులలో30నుండి40శాతనీటిసామర్థ్యంతో ఉన్నాయి. ఆగస్టు వరకు కురిసే వర్షాలకు చెరువులు పూర్తిగా నిండి వృధాగా నీళ్లుబయటికిపోయే నీటికి లోతట్టు ప్రాంతాలలో చెక్ డ్యాములు ఏర్పాటు చేయాలి. వాగులు, కాలువలకు కూడా చెక్ డ్యాములు నిర్మించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

### యుద్ధం ఆగదు

ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న హోరాహోరి క్షిపణుల దాడుల వల్ల రెండుదేశాలకు జననష్టం, ఆస్తినష్టం తప్ప గెలుపు అనేది ఎన్నటికీ ఎవరి పరం కాదు. ఇజ్రాయెల్ ఇప్పటికీ గాజా మీద దాడులు చేస్తూనే ఉంది. అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను సమర్థిస్తూనే ఉంది. ఇండో- పాక్‌ల మధ్య ఈమధ్య జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను తన చాక చక్యంతో సంధి మాటలు చెప్పి యుద్ధాన్ని నాలుగు రోజులలోనే ఆపివేశానని గొప్పలు చెప్పుకుంటున్న ట్రంప్ మహాశయుడు ఉక్రెయిన్ రష్యా మధ్య ఏడాది పైగా ఎడతెరిపి లేకుండా జరుగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయాడు. ఇజ్రాయిల్‌ను అదుపు చేయలేకపోయాడు. అణుయుద్ధానికి ఏ దేశం ఒడిగట్టినా దాని మూల్యం ప్రపంచ దేశాలన్ని చెల్లించుకోవాలి. ఐక్యరాజ్య సమితిలోని సెక్యూరిటి కౌన్సిల్ ఏదేశాన్ని కంట్రోల్ చేయలేకపోతోంది.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### పేదరికం తగ్గింది

భారత్‌లో పేదరికం భారీగా తగ్గి పోయిందని ప్రపంచ బ్యాంకు గణాంకాలు పేర్కొన్నాయి. ఈ లెక్కలు చెప్పిన వారు పట్టణాల్లో గ్రామాల్లో సర్వేలు చేసే చెప్పాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఈ వార్త విన్నవారు. ఏప్రభుత్వ పథకానికి నోచుకోలేని వారు గంజి నీళ్లకు కష్టపడుతున్నారు. మన దేశం చాలా పేద దేశమని పూర్వ రిజర్వు బ్యాంకు గవర్నరు రఘురామ్ రాజన్ ఈ మధ్యనే అన్నారు. ఈ పేదరికంలో మరోరకం జాతి ఉంది. వీరు చదువుకున్న వారు. ఉద్యోగం చేసి రిటైర్ అయిన వారు. వీరి ఫించను గత దశాబ్ద కాలంపైగా నెలకు కదలని మెదలని శిలలా వెయ్యి రూపాయలు మాత్రమే. వీరి వార్షిక ఆదాయం పన్నెండు వేల రూపాయలు మాత్రమే. అంటే దారిద్ర్య రేఖకు ఎన్నిమెట్లు దిగువున ఉన్నారో కదా!

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### జీవవైవిధ్య పరిరక్షణ

మానవునికి ప్రకృతి, జీవవైవిధ్యం రెండు కళ్ల వంటివి. ఆధునిక మానవుని జీవనశైలి మార్పు వలన పర్యావరణ లేమితో పుడమి వేడెక్కిపోవటంతో పాటు జీవవైవిధ్యం దెబ్బతింటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వన, జల, జీవరాశులున్న దేశాల్లో ఇండియ స్థానం 8వది. భారత్‌లో ఉన్న 18 జీవావరణ ప్రదేశాల పరిరక్షణ కోరకు ప్రజల్లో జీవ, పర్యావరణంపై అవగావనను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలి.

-షేర్ మీరా, రాజమండ్రి

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'స్టెమ్' తో పూర్తిస్థాయి విద్యావికాసం!

**ప్రభుత్వాలు విద్యా రంగంలో సంస్కరణలు దిశగా దశాదిశా నిర్దేశం చేసే జాతీయ విద్యాసంస్థలు అనగా కేంద్ర విద్యాశాఖ, యెన్.సి.ఆర్.టి మానవ అభివృద్ధి విభాగం, రాష్ట్ర విద్యారంగ సంస్థల సమన్వయంతో కృషిచేయాలి. అప్పుడే ప్రస్తుత పరిస్థితులకు కావలసిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను అందరి విద్యార్థులకు అందించడం సాధ్యమోతుంది. రాబోవు జాతీయ విద్యా చట్టంలో తగిన సంస్కరణలు చేయడం ద్వారా విద్యార్థి సమగ్రాభివృద్ధికి పునాది ఏర్పడుతుంది. నూతన విద్యా విధానపు విలువైన లక్ష్యాలను చేరుకోగలుగుతాం.**



మల్లాడి శ్రీనగేష్

నూతన విద్యా విధానం 2020 నిజమైన స్ఫూర్తితో రూపు దాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమే కాక ఉన్నత విద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించడానికి, తద్వారా దేశం సమ్మిళిత విద్యా చట్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అందరికీ నాణ్యమైన, సమాన విద్యా సామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. అంతేకాక విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్గించడం, ఆంగ్లం లేదా స్థానిక భాషలోనే చదవాలనే నిబంధన లేకుండా ఆయా రాష్ట్రాలు భాషా బోధనలో తన నిర్ణయం తీసుకోవచ్చు అనే విషయం కూడా విదితమే. ఈ ప్రతిపాదనలన్నీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి బాలలకు చదువుతో బాటు మనో బలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కల్గిస్తుంది. ఈ విద్యా విధానం రూపకల్పన ప్రాథమిక విద్యా స్థాయి నుండి అనుసరించాల్సిన వివిధ వ్యూహాలు మొదలుకొని ఉన్నత స్థాయి విద్య సాంకేతికత వృత్తి విద్య, గ్రామీణ,పట్టణ స్థాయి విధి విధానాలను మేళవించి సమ్మిళిత విద్యా భావనలను పూర్తి స్థాయిలో పొందుపరచినట్లు చెప్పవొచ్చు. దీనికితోడు ఉన్నత విద్యలో ఉన్న విద్యార్థులకు వారి భవిష్యత్ ఉద్యోగ రంగాలను ఎంపిక చేసుకోవడానికి, గ్లోబల్ స్థాయి ఉద్యోగ పోటీని ఎదుర్కోవడానికి, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో మెరుగైన నైపుణ్యాలను గడించడానికి నూతన విద్యా విధానం సూచించిన స్టెమ్ ఆధారిత విద్య కూడా యువత భవిష్యత్తును ఉజ్వలమయం చేయడానికి తప్పక ఉపకరిస్తుందని చెప్పక తప్పదు. సాంప్రదాయ విద్యాబోధనకు స్వస్తిపలికి, అనుభవాత్మక విద్యకు నాంది పలికి విద్యార్థులకు స్నేహపూరిత తరగతి నిర్వహణలో స్టెమ్ ఒక పటిష్ట వ్యూహంగా వర్ణించవచ్చు. ఈ నేపథ్యంలో స్టెమ్ ఆధారిత విద్య పాఠశాల స్థాయి నుండి మరింత బలోపేతం చేయాలనేది అనేక మంది విద్యా సంస్కర్తల ప్రధాన అభిప్రాయం! స్టెమ్ ఆధారిత విద్య అనగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మాథమెటిక్స్ అనే అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్గించడం, తదనుగుణమైన వసతులు అనగా స్టెమ్ లాబొరేటరీలు, అటల్ లాబొరేటరీలను ఏర్పరచి దానికి సాంకేతికతను జోడించి విద్యార్థులకు ప్రయోగాత్మకను ప్రోత్సహించడం తద్వారా ఆలోచనాత్మకతను పెంపొందించడం నూతన విద్యా విధాన ప్రధాన ఉద్దేశ్యం. అనగా 21వ శతాబ్దపు నైపుణ్యాల నేర్పరితనాన్ని ముఖ్యంగా 5 'సి'ఐదు' నైపుణ్యాలను అనగా క్రియేటివిటీ (సృజనాత్మకత ), క్రిటికల్ థింకింగ్ (క్లిష్టమైన ఆలోచన), కమ్యూనికేషన్ సమాచారం, సంభాషణ), కొలాబొరేషన్ (సహకారం) సిటిజెన్ షిప్ (పౌరసత్వం) విషయాలలో విద్యార్థులను సమాయత్తం చేయడం నూతన విద్యా విధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు.

ఈ విషయాన్ని నూతన విద్యావిధానం దేశంలో ఒక కొత్త రూపు, ఒక ఒరవడిని దిద్దడానికి రచించబడిందనివిద్యా విధాన రూపశిల్పి కస్తూరి రంగన్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ నేపథ్యంలో బాల్ రక్షా భారత్ (సేవ్ ది చిల్డ్రన్) పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్షల సౌజన్యంతో తెలుగు రాష్ట్రాల్లో కాక సుమారు 7రాష్ట్రాల్లో ఏర్పరచిన స్మార్ట్,స్టెమ్ లేబొరేటరీల అనుభవాలను కూడా క్రోడీకరిస్తే విద్యార్థులు ఈ లాబరేటరీలు డిజిటల్ బోధన ద్వారా విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవడమే కాకపాఠ్యాంశాలతో బాటుఆయా అంశాలపై అదనపు సమాచారాన్ని పొందడం స్టెమ్ ప్రయోగాల ద్వారా ప్రత్యక్ష ప్రయోగాత్మక ప్రయోజనాలు చేకూరుతున్నాయని వెల్లడించారు. ఒడిశాలోని కుగ్రామా ల్లో ఉన్న ఉన్నతవిద్యను అభ్యసించే బహుళ భాషానేపథ్యంతో



చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు కూడా స్టెమ్, డిజిటల్ బోధనా భాగ్యాన్ని కొనియాడారు. దీనికితోడు ఈ స్టెమ్ లాబొరేటరీలను జిల్లాలో గల డైట్‌లో కూడా ఏర్పాటుచేయడం వలన స్టెమ్‌విద్యను పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శిక్షణపొందుతున్న యువ ఉపాధ్యాయులకు ఈస్టెమ్ లాబొరేటరీలు ఒక చక్కటి లెర్నింగ్‌వసతిగా అభివర్ణించారు. ఈ దిశగా ప్రైమ్ విద్యా బోధనా పద్ధతి తరగతి గదిలో ప్రస్తుతం సాగుతున్న సాంప్రదాయ విద్యా బోధనా సరళికి స్వస్తిపలికి బోధనలో విద్యార్థుల భాగస్వామ్యం, క్లిష్టమైన విషయాలను సులభంగా అవగాహన చేసుకోవడమే కాక ప్రయోగాత్మకంగా విషయాలను పరిశీలించి విద్యార్థులు సాధారణంగా క్లిష్టమని భావించే సైన్స్, ఇంజినీరింగ్, గణిత సబ్జెక్టులలో సరళరీతిన అభ్యసించే వెసులుబాటు స్టెమ్ ప్రయోగశాలలు కల్పిస్తాయి. అంతేకాక దీని ద్వారా పీర్ లెర్నింగ్ అనగా తోటి విద్యార్థుల ప్రయోగాల ద్వారా మరింత సులభంగా కాన్సెప్ట్‌లను నేర్చుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ఈ విషయాలు వివిధ రాష్ట్ర విద్యాశాఖలు, స్వచ్ఛంధ సంస్థలు సి.ఎస్.ఆర్‌ల సౌజన్యంతో ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో లోనే కాక దేశ వ్యాప్తంగా స్టెమ్ అటల్ లేబొరేటరీల ద్వారా స్మార్ట్ క్లాసురూముల ద్వారా విద్యార్థుల నుండి, ఉపాధ్యాయుల నుండి సేకరించిన ప్రత్యక్ష సమాచారం ద్వారా ఈ ప్రయోగశాలల వలన పిల్లల్లో ఆసక్తి అనుభవాత్మకత, విశ్లేషణ, విషయపరిజ్ఞానం, సృజనాత్మకత వంటి సూక్ష్మ విషయాల్లో మెరుగైన ఫలితాలు లభించాయని దీని ద్వారా ఉపాధ్యాయులు సైన్స్ గణిత విభాగాల్లో క్లిష్టతరమైన విషయాలను సులువుగా బోధించగలుగుతున్నారని ఉపాధ్యాయుల అనుభవాలద్వారా తేటతెల్లమోతోంది. దానికి తోడు ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి ప్రయోగాలు చేబడుతూ తరగతులు నిర్వహించేలా ప్రతి ప్రయోగం ఎలాచేయాలనే పూర్తి సమాచా రంతో ప్రత్యేక వీడియోలను ప్రయోగ శాలలో ఆన్లైన్‌లో సిద్ధంగా ఉండడం వలన ఉపాధ్యాయులు విద్యార్థులు స్వయంగా ప్రయోగాలు చేయడానికి వెసులుబాటు కలుగుతోంది. ఈ ప్రయోగశాలలు ప్రస్తుతం 6వ తరగతి నుండి 10వ తరగతివరకు ముఖ్యమైన కాన్సెప్ట్‌లను దృష్టిలో ఉంచుకొని అమర్చడం జరిగింది. ప్రయోగాల అనంతరం నెల లేదా రెండు నెలలకు ఒకసారి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వ హించే వెసులుబాటు కూడా వుంది. దీనిద్వారా పాఠశాలలో నిర్వహించే సి.సి.యి (నిరంతర ఎవాల్యూయేషన్) మదింపు ప్రక్రియకు ఈ పరీక్షలను అనుసంధానం చేసుకోవచ్చు. ఈలాబరేటరీలో జరిగే ప్రయోగాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ (పెద్ద టెలివిజన్ లాంటి బోధనా పరికరాలతో) అనుసంధానం చేస్తేఫలితాలు మరింత మెరుగైన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు మరింత పెరిగేలా ప్రయత్నించవచ్చు అనడంలో సందేహంలేదు. ఈ అనుభవాల దృష్ట్యాఇదేదిశగా, ప్రతి పాఠశాలలోనూ స్టెమ్ స్మార్ట్ క్లాసురూములను ఏర్పరచడం, డైట్‌లను ఈ రంగంలో బలోపేతం చేయడం ద్వారా ఉపాధ్యాయ శిక్షణకు ఒక కేంద్ర బిందువుగా తీర్చిదిద్దడం, స్టెమ్ విద్యకు నాణ్యమైన సాంకేతిక విద్య గ్రామీణ ప్రాంత విద్యా ర్థులకు చేరేలా ప్రయత్నాలు చాలాబాగా సత్ఫలితాలు సాధించవచ్చని చెప్పవచ్చు. అంతేకాక ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ యోచిస్తున్నట్లు జిల్లా సైన్స్ సెంటర్లను స్టెమ్ సెంటర్లుగా తీర్చిదిద్ది విద్యార్థులను సైన్స్‌తోబాటు సంబంధిత అంశాలపై పిల్లలకు ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుండి పూర్తిస్థాయి అవగాహన, శిక్షణ, క్షేత్ర సందర్శన, స్టెమ్ ప్రదర్శన శాలల నిర్వహణద్వారా విద్యార్థులు స్వంతంగాప్రయోగాలు తయారు చేసి ప్రదర్శించేలా ప్రోత్సహించడం స్టెమ్ విద్యను బలోపేతం చేయడంలో ఒక వినూత్న ప్రక్రియగా చెప్పవచ్చు. ఈ విధంగా గ్రామీణ ప్రాంత, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ముఖ్యముగా నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ నివేదిక ప్రకారం సాంకేతిక విద్యకు దూరంగా వున్న సుమారు 60శాతంమంది బాలికలను సాంకేతిక విద్యతో విద్యారంగంలో బాలికలు ముందంజ వేసేలా అందరు సమిష్టిగా కృషి చేయడం తప్పనిసరియని అవగతమోతోంది. ప్రభుత్వాలు విద్యా రంగంలో సంస్కరణలు దిశగా దశా దిశానిర్దేశం చేసే జాతీయ విద్యాసంస్థలు అనగా కేంద్ర విద్యాశాఖ, యెన్.సి.ఆర్.టి మానవ అభివృద్ధి విభాగం మరియు రాష్ట్ర విద్యారంగ సంస్థల సమన్వయంతో కృషిచేయాలి. అపుడే ప్రస్తుత పరిస్థితులకు కావలసిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను అందరి విద్యార్థులకు అందించడం సాధ్యమోతుంది. రాబోవు జాతీయ విద్యాచట్రంలో తగినసంస్కరణలు చేయడంద్వారా విద్యార్థి సమగ్రాభివృద్ధికి పునాది ఏర్పడుతుంది. నూతన విద్యావిధానపు విలువైన లక్ష్యాలను చేరుకోగలుగుతాం. ●

# దళితుల అణచివేత ఇంకెంతకాలం?


గుర్రం రాంమోహన్ రెడ్డి

దాడులు, అవమానాలు, అణిచివేతలు వివక్ష గ్రామ బహిష్కరణలు పునాదులను దళితల వర్గాలు పెకిలివేయాలి. దళిత బహుజనులపై దాడులు ఇంకెన్నాళ్లు అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. దాడులు, దండన, అవమానాలు మూటలతో దళితులు బ్రతుకు బండిలాగుతున్నారు. చరిత్ర నిర్మాతలు మూలవాసులు దళితులే అన్న చారిత్రక సత్యం సమాజంకు తెలియదా! అన్న ప్రశ్నలు వెంటాతున్నాయి. సమానత్వం స్వేచ్ఛ, ఆర్థిక సమానత్వం లభిస్తేనే దళితులు ఆత్మగౌరంతో సమాజంలో జీవనంసాగిస్తారన్న భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ మాటాలు ఎప్పుడు నిజం అవుతాయి. నిప్పుల కొలిమిలో అవమానాలు భరించిన దళితులు విముక్తి, సాయుధ, విప్లవ పోరాటాలు నిర్మించి సమిధలైన బతుకు బండికి భరోసా ఏది. శ్రామిక కులాలు విముక్తి పోరాటాలు సాగించడంలో దళిత బహుజనులు అగ్రభూమిక పోషించిన ఎందుకు దాడులు జరుగుతున్నాయి. ప్రతిగడియ, ప్రతి రోజు దళితులపై దాడులు నిత్యకృత్యం అవుతున్నాయి. ఒక వైపు పాలకవర్గాలు మరో కవంక సామాజికంగా ఉన్నతస్థానంలో వున్న వ్యక్తులు శక్తులు దాడులకు, ఒడిగడుతున్నారు. కారంచేడు కన్నీళ్లు ఇంకారుతన్నాయి. పదిరికుప్పం ఘటన జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి. నీరు కొండ సంఘటన నేటికి నిలదీస్తున్నా ఎవరికీ కనువిప్పు కలగడంలేదు. రాష్ట్ర జనాభలో 80లక్షలకు పైగా దళిత జనాభా ఉంది. సిందు మాదిగ, పాముల వంటి 59 కులాలను ఎస్.సి. జాబితాలో చేర్చారు. 23 శాతం ఎస్.సి. జనాభా ఉండగా, 15శాతం రిజర్వేషన్లు అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దళితులపై, దళిత మహిళలపై అత్యాచారాలకు అంతులేదు. దళితులపై జరిగే నేరాలు సగటున 25శాతం నుంచి30శాతం మధ్యఉన్నట్లు యన్.సి.ఆర్.బి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణాలో చాలా గ్రామాల్లో దళితులపై దాడులు జరుగుతున్నాయని లోక్ సభలో హోంశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. భద్రాద్రి కొత్త గూడెం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల గ్రామాల్లో అధికంగా దళితులపై దాడలు జరుగుతున్నాయి. 2014-2021 సంవత్సరాల మధ్య దళితులపై 12 వేల 645 దాడులు, దౌర్జన్యాలు జరిగాయి. 2014 లో1447, 2019లో 1690, 2021లో 1727, దాడులు జరిగినట్లు నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో వెల్లడించింది. పెద్ద పల్లి, మహబూబ్నగర్, ఆర్మూర్, ఆదిలాబాద్, నేరళ్ళు, దాడులు, హత్యలు జరిగాయి. ఇసుక మాఫియా దాడుల్లో నేరేళ్ళలో 40 మంది దళితులు మృత్యువాత పడ్డారు. మొత్తంగా గమనిస్తే 1991 నుంచి 2021 మధ్య 7 లక్షలు దాడులు, దౌర్జన్యాలు జరిగాయి. ప్రతీ 12 నిమిషాలల్లో దౌర్జన్యం ప్రతి ఆరుగురు దళిత మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నాయి. 2019-2021లో దళితులపై దారుణాలు 45,961 నుండి 50,900 వరకు అంటే 11 శాతం పెరిగాయని యన్.సి. ఆర్.బి. వెల్లడించింది. బి.జె.పి పాలిత రాష్ట్రాలో ఉత్తరఖండ్, 50శాతం, 46శాతం మధ్యప్రదేశ్, 36శాతం గోవా,యు.పి. 46శాతం, దళితులపై దాడులు జరిగినట్లు విశదమౌతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 6 శాతం దళితులపైదాడులు జరిగినట్లు స్పష్టమౌతుంది. తెలంగాణ 32శాతం దారుణాలు జరిగాయి. సమాజంలో మిగిత సామాజిక వర్గాలతోపాటు దళితులలో రాజకీయ, ఆర్థిక సామాజిక, సాంస్కృతిక, విద్యాపరమైన సమాన హక్కులు ఉండాలని బి.ఆర్. అంబేద్కర్ ప్రభోదించిన సూత్రానికి భిన్నంగా ఆధునిక విజ్ఞాన సమాజంలో జరుగుతున్నాయి. ●

# వివాదాల సుడిగుండంలో టిజిపిఎస్సీ

భాస్కర్ యలకంటి

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత వెలువడిన తొలి గ్రూప్1 నోటిఫికేషన్‌ను ఆది నుంచి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. లీకేజీ కారణంగా ఒకసారి, హాజరులో వచ్చిన వ్యత్యాసం కారణంగా మరోసారి ప్రిలిమ్స్ పరీక్షలు రద్దుకావడం, తిరిగి కొత్త నోటిఫికేషన్ వెలువడడం, ప్రిలిమ్స్ 3.0ను నిర్వహించడం, మెయిన్స్ పరీక్షలకు అర్హత జాబితా వెలువర్చడం, తదనుగుణంగామెయిన్స్ పరీక్షలు నిర్వహించబడడం చకచకా జరిగిపోయాయి. అయిననూ వివాదాలు మాత్రం ఇంకా టీజీపీఎస్సీని వెంటాడుతూనే ఉన్నాయి. మెయిన్స్‌పరీక్షల నిర్వహణ తీరుపై, వెలువడ్డ ఫలితాలపై పలు అనుమానాలను వ్యక్తపరుస్తూకొందరు అభ్యర్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. అటు అభ్యర్థుల తరపున, ఇటు టీజీపీఎస్సీ తరపున వాద, ప్రతి వాదనలను విన్న కోర్టు నియామక ప్రక్రియ మీద నిలుపుదల ఉత్తర్వులను విడుదల చేసింది. మరోపక్క అభ్యర్థులు టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణ తీరు మీద, అభ్యర్థులు లేవనెత్తిన పలు అనుమానాల మీద సరైన వివరణ ఇవ్వాలని కోరుతూ గత ఏప్రిల్ 30వ తేదీన టీజీపీఎస్సీకి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ రాయడంతో వివాదం మరింత ముదిరింది. ఆ లేఖలో ఏముంది? టీజీపీఎస్సీ సమాధానం ఏంటి? వివాదాలను అధిగమించేందుకు మధ్యేమార్గంగా పరిష్కార మార్గాలు ఏమైనా ఉన్నాయా? బండి సంజయ్ తన లేఖలో పలు అంశాలకు వివరణ కోరగా, మరికొన్ని అంశాల మీద కొన్ని ప్రశ్నలను సంధించారు. మెయిన్స్ పరీక్షలకుహాజరైన అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాలో ప్రిలిమ్స్ మెయిన్స్ హాల్ టికెట్ నంబర్లు, వయసు, కేటగిరి, మీడియం, లింగం పేపర్ వారీగా పొందిన మార్కులు వంటి పూర్తి వివరాలు బహిరంగపరచడంతో పాటు పరీక్షా కేంద్రాల వారిగా అసమాన ఫలితాలు చోటు చేసుకోవడంపై సరైన వివరణను కోరారు. అట్లే జనరల్ ర్యాంకింగ్ లిస్టు కంటే ముందే ప్రొవిజనల్ ర్యాంకింగ్ లిస్టు అందించకపోవడానికి గల కారణం ఏంటని, నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు 15.2, 15.3 ఉల్లంఘనకు గలకారణాలు ఏంటని, అట్లే సుప్రీం కోర్టు ఆదేశానుసారం యూపీఎస్సీ తరహాలో మూల్యాంకన ప్రక్రియను మోడరేషన్ చేయకపోవడానికి గల కారణాలు ఏంటని, బయోమెట్రిక్ హాజరులో వ్యత్యాసం ఎందుకొచ్చిందని, ఫలితాల ప్రకటనకు ముందే డేటా లీక్ ఎలా జరిగిందని, మెయిన్స్ హాల్ టికెట్ల నంబర్లు కేంద్రాల కేటాయింపు యాదృచ్ఛికంగా జరిగినదా? లేదా దానిలో ఏమైనా మానవ ప్రమేయం దాగిఉన్నదా? అంటూ పలు ప్రశ్నలను సంధించారు. టీజీపీఎస్సీ వెంటనే స్పందించి అటు అభ్యర్థులకు ఇటు తెలంగాణ సమాజానికి సమాధానమిచ్చి తన పారదర్శకతను చాటుకోవాలని సూచించారు. కానీ ఇంతవరకు టీజీపీఎస్సీ నుండి ఎలాంటి సమాధానం రాలేదు. ఉద్యోగ



నియామక ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం తీసుకువచ్చిన కొన్ని జీవోలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడంతో ఆ జీవోలు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా ఉన్నాయా? లేవా?అనే విషయాలు తెలియడంలేదని, అట్లే వాటి ప్రభావం నియామక ప్రక్రియలో ఏమేరకు ఉంటుందో అంచనా వేయలేకపోతున్నామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నదనే ఉద్దేశంతో కోర్టులను ఆశ్రయిస్తే ఆలస్యం కారణంగా పిటిషన్లను కొట్టివేశారని అభ్యర్థులు వాపోతున్నారు. మరోపక్క రాజ్యాంగపరమైన అంశాలపై ఆలస్యం అనే కారణంగా పిటిషన్లను కొట్టివేయరాదని అది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు విరుద్ధమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం ద్వారానైనా పూర్తి వివరాలను తెలుసుకోవాలని ఆరాటం చెందే వారికి అడుగడుగునా చుక్కెదురవుతున్నదని, ఆ చట్టం సామాన్యునికి అందనిద్రాక్షగానే మిగిలిపోయిందనే నిరాసక్తత బలంగా వినిపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యమో లేక వారి ఉదాసీనతో తెలియదు గానీ సమాచారం మాత్రం సామాన్యునికి సకాలంలో అందడంలేదని ఒకపక్క ప్రజాస్వామికవాదులు మరో పక్క సమాచార హక్కుల కోసం నిత్యం నినదించే ప్రతినిధులు తమ వాణిని బలంగానే ప్రతిధ్వనింపజేస్తున్నారు. ఇలా వరుస వివాదాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న టీజీపీఎస్సీ కాలానుగుణంగా కొన్ని సంస్కరణలకు శ్రీకారం చుట్టినప్పటికీ ఏదో ఒక రూపంలో సరికొత్త వివాదాలు మాత్రం ఇంకా రాజుకుంటూనే ఉన్నాయి. నియామక ప్రక్రియలో భాగంగా టీజీపీఎస్సీ చేపట్టిన కొన్నివిధానాలు, వాటికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకువచ్చిన కొన్ని జీవోలు సరికొత్త వివాదాలకు జీవంపోశాయని మేధావి వర్గం అభిప్రాయపడుతున్నది. వాటిని అధిగమించడం కోసం ఇటీవల టీజీపీఎస్సీ నల్సార్ యూనివర్సిటీతో కలిసి సంయుక్తంగా 'పబ్లిక్‌సర్వీస్ కమిషన్లకు ఎదురవుతున్న న్యాయవివాదాలు పరిష్కారం' అనే జాతీయ సదస్సును నిర్వహించింది. ఆసదస్సు ముగింపు సమావేశంలో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియలో వివాదాలు తలెత్తకుండా పారదర్శకత పెంచేలా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు పని చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా రాజ్యాంగ విలువలను కాపాడుతూ స్వతంత్రంగా సమగ్రతతో నియామకాలు చేపట్టాలని కూడా సూచించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సంధించిన పలుప్రశ్నలకు సహేతుకమైన సమాధానం ఇస్తూ ఎంపికైన అభ్యర్థుల పూర్తి వివరాలనుబహిర్గతం చేయడం ద్వారా అభ్యర్థులలో పారదర్శకతను పాదుగొల్పాలని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కనీసం జనరల్ ర్యాంకింగ్ జాబితాలో ప్రిలిమ్స్ మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్లు, వయస్సు, కేటగిరి, మీడియం, లింగం పేపర్ వారీగా పొందిన మార్కుల వివరాలు, అట్లే బయోమెట్రిక్ హాజరులో వచ్చిన వ్యత్యాసం మీద వివరణ ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు. 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు' కాకుండా నియామక ప్రక్రియలో భాగంగా విడుదల చేసే జీవోలను ముందస్తుగానే పబ్లిక్ డొమైన్‌లో పెట్టి అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే అభ్యర్థుల నుంచి నిర్దేశిత సమయంలో స్వీకరించి ఎలాంటి న్యాయవివాదాలకు తావులేకుండా నియామక ప్రక్రియలను సజావుగా ముందుకు తీసుకుపోవాలని అందరూ కోరుకుంటున్నారు. ఆ దిశగా టీజీపీఎస్సీ అడుగులు వేస్తుందని ఆశిద్దాం! ●

18-6Pg5.qxd:18-6Pg5.qxd 1/1/02 5:51 AM Page 1





మంగుళూరులో కురిసిన భారీవర్షాలకు నేలకూలిన ఇళ్లు



ముంబయిలో కురుస్తున్న భారీవర్షాలకు జలమయమైన రోడ్లు

# ముంచెత్తుతున్న భారీ వర్షాలు

## మహారాష్ట్ర, కర్ణాటక, కేరళలో జనజీవనం అస్తవ్యస్తం

## నీటమునిగిన ముంబయి శివారు ప్రాంతాలు, మహారాష్ట్రలో 18 మంది మృతి

## దేశమంతా విస్తరించిన నైరుతి పవనాలు

### వాయవ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

**ముంబయి, జూన్17:** మూడు వారాల పాట్లు స్తబ్దుగా ఉన్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తిరిగి వేగం పుంజుకున్నాయి. దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమతీర రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముంబై నగరాన్ని వానలు ముంచెత్తగా, కేరళలోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది. రానున్న రోజుల్లో మరిన్ని రాష్ట్రాలకు రుతుపవనాలు విస్తరించనున్నాయని భారత వాతావరణశాఖ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు మధ్య, ఉత్తర అరేబియా సముద్రంతో పాటు గుజరాత్, విదర్భ, చత్తీస్‌గఢ్, ఒడిశాలోని పలు ప్రాంతాలకు విస్తరించాయి.

కొంకణ్, మధ్య మహారాష్ట్ర, తెలంగాణలో మిగిలిన ప్రాంతాలను కూడా కప్పేశాయి. రుతుపవనాలు మహారాష్ట్ర మొత్తం వ్యాపించి, పొరుగు రాష్ట్రాలైన గుజరాత్, మధ్యప్రదేశ్‌లోకి కూడా ప్రవేశించినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న రెండు, మూడు రోజుల్లో గుజరాత్, మహారాష్ట్రలోని మరిన్ని ప్రాంతాలు, విదర్భ, చత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లోనూ విస్తరించనున్నాయని అంచనా వేస్తున్నారు. గుజరాత్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం నేడు అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, వాయవ్య బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణశాఖ తెలిపింది. ఈ అనుకూల పరిస్థితుల వల్ల రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న కొన్ని చోట్ల వర్షాలు కురిశాయని, రానున్న 24 గంటల్లో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

రుతుపవనాల ప్రభావంతో మహారాష్ట్రలో, ముఖ్యంగా ఆర్థిక రాజధాని ముంబైలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి, సబర్బన్ రైళ్లు, మెట్రో రైళ్ల సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాల కారణంగా ఈ నెల 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 మంది మరణించారని, 65 మంది గాయపడ్డారని మహారాష్ట్ర అధికారులు వెల్లడించారు. రాబోయే 24 గంటల్లో ముంబై, శివారు ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనావేసింది. భారీ వర్షాలకు ముంబై, థానే, పాల్ఘర్ తదితర ప్రాంతాలకు 'ఆరెంజ్' అలర్ట్, రాయగఢ్‌కు 'రెడ్' అలర్ట్ జారీ చేశారు.

కేరళలోనూ భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల బస్సులు, రైళ్ల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు ప్రమాదకరస్థాయికి చేరుకున్నాయి. వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో కన్నూర్, కాసరగఢ్ సహా పలు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కన్నూర్‌లోని కక్కడ్ ప్రాంతంలో రహదారిపైకి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కాసర్‌కోడ్ జిల్లాలోని వెల్లరికుండ్ ప్రాంతంలో కనీసం 10 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

దేశవ్యాప్తంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో

# వెబ్ కాస్టింగ్ తప్పనిసరి

## ఎన్నికల కమిషన్ నిర్ణయం




**న్యూఢిల్లీ, జూన్ 17:** ఓటింగ్ రోజు అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఎన్నికల ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇప్పటి వరకు సమస్యాత్మకమైనవిగా భావించే వాటితో సహా మొత్తంగా 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే దీనిని నిర్వహించేవారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా నమోదు చేసిన సమాచారాన్ని ఎన్నికల సంఘం అంతర్గత అవసరాలకు వినియోగించుకోనుంది. త్వరలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలనుంచి 100 శాతం వెబ్‌కాస్టింగ్ నిర్ణయం అమలుకానుంది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులకు ఇసి తెలియజేసింది. రాష్ట్ర స్థాయిలో, ప్రతి జిల్లాలో, అన్ని నియోజకవర్గాల స్థాయిలోనూ వెబ్‌కాస్టింగ్ మానిటరింగ్, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తుంది. ప్రతి స్థాయిలోనూ నోడల్ అధికారి పర్యవేక్షణ ఉంటుంది. వెబ్‌కాస్టింగ్ కోసం ఇంటర్నెట్ సదుపాయాన్ని వినియోగించుకోనుంది. ఆ సదుపాయం లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా వీడియో చిత్రీకరణ, ఫొటోలు తదితరాలపై ఆధారపడనుంది. మరింత నిశితంగా ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు వెబ్‌కాస్టింగ్ ఉపయోగపడుతుందని భావిస్తు న్నారు. ఎన్నికల నిబంధనలకు గత ఏడాది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణల ప్రకారం వెబ్‌కాస్టింగ్ దృశ్యాలు, సిసిటివిల్లో నమోదైన దృశ్యాలను చూసేందుకు ప్రజలను అనుమతించరు.

# ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులు, డ్రోన్లతో దాడి

## కీవ్‌లో అపార్ట్‌మెంట్లు ధ్వంసం, 14 మంది దుర్మరణం



**కీవ్, జూన్ 17:** ఒకవైపు ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో మరోవైపు రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. కీవ్‌పై మాస్కో భీకర క్షిపణి దాడులకు పాల్పడుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై జరిగిన దాడుల్లో 14 మంది ప్రాణాలు కోల్పోగా.. 40 మందికిపైగా పౌరులు తీవ్రంగా గాయపడినట్లు అధికారులు పేర్కొన్నారు. కీవ్ సైనిక పరిపాలన అధిపతి తైమూర్ ట్కాచెంకో మాట్లాడుతూ రష్యా దాడిలో కీవ్‌లోని డజన్లకొద్దీ అపార్ట్‌మెంట్లు ధ్వంసం అయ్యాయని తెలిపారు. ఇప్పటికే 14 మంది మృతి చెందినట్లు పేర్కొన్నారు.

భవనాల శిథిలాల కింద అనేకమంది ప్రజలు చిక్కుకున్నారని..దీంతో మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఘటనా స్థలాల్లో సహాయకచర్యలు కొనసాగుతు న్నాయని పేర్కొన్నారు. ఈ దాడిలో ఒక అమెరికా పౌరుడు కూడా మరణించినట్లు వెల్లడించారు. రష్యా ప్రయోగించిన పలు డ్రోన్లను ఉక్రెయిన్ వైమానిక రక్షణ దళాలు కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. అయితే డ్రోన్లశిథిలాలు పడడంతో కీవ్‌లోని పలు ప్రాంతాల్లో మంటలు చెలరేగాయన్నారు. కాగా కెనడాలో జరుగుతున్న 'జి-7సదస్సు'కు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హాజరవ్వనున్నారు.

కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ రష్యా వరుసగా ఉక్రెయిన్‌పై అతిపెద్ద వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఇటీవల ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా 69 క్షిపణులు, 298 డ్రోన్లను ప్రయోగించినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో 80 నివాస భవనాలుసైతం ధ్వంసమయ్యాయి. ఇరాన్ రూపొందించిన షాహెద్ డ్రోన్లను ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించినట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధాన్ని ఆపడానికి రష్యాపై ఒత్తిడి పెంచాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా, పశ్చిమ దేశాలను కోరారు.



# నిలకడగానే సోనియా ఆరోగ్యం

**న్యూఢిల్లీ, జూన్ 17:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని గంగారామ్ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆదివారం రాత్రి ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. మంగళవారం సోనియా ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ మాట్లాడారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, చికిత్సకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఉదర సంబంధిత సమస్యనుంచి ఆమె పూర్తిగా కోలుకుంటున్నారని తెలిపారు. ఆమె డైట్‌ను పూర్తిగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. సోనియాగాంధీ డిశ్చార్జి తేదీని ఇంకా నిర్ణయించలేదన్నారు. డాక్టర్ ఎస్ నండే, డాక్టర్ అమితాబ్ యాదవ్ సోనియా ఆరోగ్య పరిస్థితితోపాటు డైట్‌ను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ నెల 9న మెడికల్ చెకప్ నిమిత్తం సోనియాగాంధీ ఆస్పత్రికి వెళ్లిన విషయం తెలిసిందే.

# భాషల ఆధారంగా విడదీయొద్దు

## దేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యావిధానం అమలు చేయాలి: ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జూన్ 17:** ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారతదేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించలేమని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యావిధానం 2020ని అమలు చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది విద్యారంగంలో ఓ 'గేమ్ ఛేంజర్' అవుతుందని, దేశాభివృద్ధిని మరింత పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఎందుకు ఇతర భాషలంటే వ్యతిరేకత?**

పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ ఎవరి పేరు ప్రస్తావించకుండా పరోక్షవిమర్శలుచేశారు. దేశంలోని కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు. 'గత దశాబ్దకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం?' అని ఆయన ప్రశ్నించారు.

**ఇండియా గ్రేట్**

ప్రపంచంలో ఏదేశంలోకూడా భారత్‌లో ఉన్నన్ని భాషలులేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి. 'పార్లమెంట్‌లో సభ్యులు 22భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది' అని జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్‌ను పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.

**గేమ్ ఛేంజర్**

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని, ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. 'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

## డిఎన్ఎ పరీక్షల ద్వారా 125 మృతదేహాల గుర్తింపు!

**అహ్మదాబాద్, జూన్ 17:** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డిఎన్ఎ పరీక్ష ద్వారా ఇప్పటి వరకు 125 మంది బాధితుల వివరాలను గుర్తించినట్లు ఆసుపత్రి అధికారులు తాజాగా వెల్లడించారు. అందులో 83 మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. మిగతా మృతదేహాల అప్పగింత ప్రక్రియ కొనసాగుతోంది. మృతదేహాలను గుర్తించడానికి అహ్మదాబాద్‌లో డిఎన్ఎ ప్రయోగశాల 24 గంటలూ పనిచేస్తోంది. 72 గంటల్లో పూర్తవుతుందని చెప్పిన డిఎన్ఎ పరీక్ష 84 గంటలైనా పూర్తి కాకపోవడంతో మృతుల బంధువుల సిటీ సివిల్ దవాఖాన వద్ద పడిగాపులు పడాల్సి వస్తున్నది. అయితే ప్రమాదంలో మృతదేహాలు గుర్తించలేనంత తీవ్రంగా కాలిపోవడంతో ఎముకల్లోని కణజాలాన్ని సేకరించి డిఎన్ఎ పరీక్షలు చేయాల్సి వస్తున్నదని అందుకే మృతదేహాల గుర్తింపు ఆలస్యమవుతున్నదని వైద్యులు తెలిపారు.

గతవారం ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు విమాన ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పట్టాలెక్కనున్న 200 కొత్త రైళ్లు

## రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్

**న్యూఢిల్లీ, జూన్ 17:** రైలు ప్రయాణికులకు శుభవార్త! కొత్తగా 200 రైళ్లను పట్టాలెక్కించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ రంగం సిద్ధం చేస్తోంది. 'ప్రయాణికుల సౌకర్యం కోసం కొత్తగా 50 నమో భారత్ రైళ్లు, 100 మెమూ రైళ్లు, 50 అమృత్ భారత్ రైళ్లు' అంటూ రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అత్యాధునిక వసతులతో కూడిన ఈ రైళ్ల విడియోను ఆయన షేర్ చేశారు. అయితే, ఈ రైళ్లు ఎప్పుడు పట్టాలెక్కబోతున్నాయి? ఏయే స్టేషన్లు / డివిజన్లలో అందుబాటులోకి వస్తాయనే వివరాలను మాత్రం పేర్కొనలేదు. మరోవైపు, హర్యానాలోని మనేసర్‌లో దేశంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్‌ను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సేవల్ని అప్‌గ్రేడ్ చేసేందుకు ఇటీవల ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం ఉన్న మెమూ రైళ్లను 8-12 కోచ్‌ల నుంచి 16-20 కోచ్‌లకు పెంచుతున్నామన్నారు. తద్వారా తక్కువ దూరం ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 100కి పైగా మెమూ రైళ్ల తయారీ కోసం కాజీపేటలో కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే, కొత్తగా 50 నమో భారత్ రైళ్లను తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రయాణికులతోపాటు సరకు రవాణాలో రైల్వే శాఖ కృషిని ప్రశంసించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రైల్వేలు దాదాపు 720 కోట్ల మంది ప్రయాణికులను, 1,617 మిలియన్ టన్నుల సరకును రవాణా చేసినట్లు తెలిపారు.

# 9 ఎయిరిండియా విమానాలు రద్దు



## సాంకేతిక లోపాలే కారణం

## సమీక్షించిన డిజిసిఎ

**న్యూఢిల్లీ, జూన్ 17:** ఎయిర్ ఇండియా విమాన యాన సంస్థపై డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) చర్యలకు ఉపక్రమించింది. వరుసగా విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడడం, అవి రద్దు కావడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో మంగళవారం ఎయిర్ ఇండియాతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించింది. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దృష్ట్యా డిజిసిఎ కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అన్ని బోయింగ్ 787 విమానాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని ఎయిర్ ఇండియాకు రెండువారాల గడువు విధిస్తూ డిజిసిఎ ఆదేశాలు కూడా ఇచ్చింది. అయితే.. ఈలోపే వరుసగా సాంకేతిక లోపాలతో ఘటనలు వెలుగులోకి వస్తుండడంతో డిజిసిఎ అప్రమత్తమైంది. గత 48 గంటల్లో 9 ఘటనలు చోటుచేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే మంగళవారం ఎయిరిండియా ప్రతినిధులతో వర్చువల్ సమావేశం నిర్వహించింది. బోయింగ్ విమానాల్లో సాంకేతిక సమస్యలపై ప్రశ్నలు సంధిస్తూ ఎయిరిండియా ఇంజినీరింగ్ చీఫ్‌కు డిజిసిఎ సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది. మంగళవారం ఒకేరోజు ఎయిర్ ఇండియాకు చెందిన మూడు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. శాన్‌ఫ్రాన్సిస్కో-ముంబై, అహ్మదాబాద్-లండన్ సర్వీసు రద్దు కాగా తాజాగా ఢిల్లీ-ప్యారిస్ సర్వీసు కూడా రద్దు అయినట్లు తెలుస్తోంది.

**ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం**

అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమానసర్వీసును రద్దు చేశారు. మధ్యాహ్నం 1.10 గంటలకు ఎఐ 159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం లండన్‌కు బయల్దేరాల్సి ఉంది. ఎయిర్‌పోర్టు వచ్చాకే విమానం రద్దు విషయం తెలిసిందని ఓ ప్రయాణికుడు తెలిపాడు. విమాన రద్దుకు కారణంలేదా ఛార్జీల వాపసు వివరాలను సిబ్బంది చెప్పడం లేదని అంటున్నాడు.

**సాంకేతిక సమస్యతో ప్రయాణికుల దించివేత**

ఎయిర్ ఇండియా విమానం (ఎఐ180) శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబయికి వెళ్తోంది. మంగళవారం అర్ధరాత్రి 12.45 గంటలకు కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకుంది. ఈ క్రమంలో విమానంలోని ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని సిబ్బంది వెంటనే గుర్తించి అప్రమత్తమయ్యారు. భద్రతా కారణాల రీత్యా ప్రయాణికులను విమానం నుంచి దించేశారు. విమానంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. అలాగే తాజాగా ఢిల్లీ నుంచి పారిస్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానంలోనూ సాంకేతిక సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని ఎయిర్‌లైన్ ఓ ప్రకటనలో తెలిపింది.

ఢిల్లీ నుంచి పారిస్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ఎఐ 143 రద్దు చేసినట్లు తెలిపింది. ముందస్తు విమాన తనిఖీల్లో సమస్యను గుర్తించినట్లు పేర్కొంది. ఫలితంగా బుధవారం పారిస్ నుంచి ఢిల్లీకి రావాల్సిన ఎయిర్ ఇండియా ఎఐ 142ను కూడా తాత్కాలికంగా రద్దు చేసినట్లు వెల్లడించింది. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొంది. హోటల్ వసతి సదుపాయాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపింది. సోమవారం హాంకాంగ్ నుంచి ఢిల్లీకి బయల్దేరిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన ఎఐ 315 విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించారు.

# జి-7లో 'మెలోనీ వైఖరి'పై ఆసక్తికర చర్చ

## ప్రధాని మోడీ రాకముందే వెనుదిరిగిన ట్రంప్

**ఒట్టావో, జూన్ 17:** కెనడాలో జి-7 సదస్సు జరుగుతున్న విషయంతెలిసిందే. ఈ సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మధ్య చోటుచేసుకున్న ఆసక్తికర సంఘటనకు సంబంధించిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో 51వ జి-7 శిఖరాగ్ర సమావేశం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి భారత ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా వివిధ దేశాల ప్రధానమంత్రులు హాజరయ్యారు. అయితే ఈ సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ప్రవర్తించిన తీరు ప్రస్తుతం నెట్టింట చర్చకు దారి తీసింది. సభలో వివిధ అంశాలపై డొనాల్డ్ ట్రంప్ తదితరులు చర్చిస్తున్న సమయంలో జార్జియా మెలోనీ విచిత్రంగా ప్రవర్తించారు. పక్కనే కూర్చున్న ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్.. జార్జియా మెలోని చెవిలో ఏదో చెప్పసాగాడు. దీంతో ఆమె తల దగ్గరగా పెట్టి మరీ ఆసక్తిగా మొత్తం విన్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రసంగిస్తున్న సమయంలోనే ఇదంతా జరిగింది. ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మాటలను శ్రద్ధగా విన్న జార్జియా మెలోనీ. చివరగా బొటనవేలు పైకి చూపడంతోపాటు కళ్లను ఆర్పుతూ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ అందరినీ ఆకట్టుకుంటోంది. దీంతో అంతా వీరి సంభాషణపై వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. నెటిజన్లు వారి సంభాషణపై తమకు తోచిన విధంగా ఫన్నీ ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు.

గతంలో అల్బేనియా రాజధాని టిరానాలో జరిగిన యూరోపియన్ పొలిటికల్ కమ్యూనిటీ సమ్మిట్‌కు మెలోనీ హాజరైనసందర్భంలో అల్బేనియన్ ప్రధానమంత్రి ఎడి రామా మోకాళ్లపై నిలబడి మెలోనీకి స్వాగతం పలికిన విడియో తెగ వైరల్ అయింది. అలాగే అమెరికా టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్‌తో జార్జియా మెలోని దిగిన ఫొటోలు కూడా తెగ వైరల్ అయ్యాయి. ఇదిలా ఉండగా అల్బెర్టాలో సోమవారం రాత్రి జరిగిన 51వ జి-7 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరైన విషయం తెలిసిందే. అయితే ట్రంప్ సదస్సు నుంచి అకస్మాత్తుగా నిష్క్రమించారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న పరిస్థితుల కారణంగానే ఇలా త్వరగా వెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు పదేళ్ల తర్వాత భారత ప్రధాని నరేంద్రమోడీ కెనడాలో అడుగుపెట్టారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు మోడీ ఈ సదస్సుకు హాజరయ్యారు. అయితే ప్రధాని మోడీ కెనడాలో అడుగుపెట్టడానికి ముందే .. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఈ సదస్సు నుంచి అర్థాంతరంగా వెళ్లిపోయారు.

# కర్ణాటక డిప్యూటీ సిఎం సోదరుడు డికె సురేష్‌కు ఇడి సమన్లు

**బెంగళూరు, జూన్ 17:** మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కాంగ్రెస్ నేత, కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ సోదరుడు డికె సురేశ్‌కు సమన్లు జారీ చేసినట్లు అధికార వర్గాలు మంగళవారం తెలిపాయి. మాజీ ఎంపి సురేశ్‌ను ఈ నెల 19న విచారణకు హాజరుకావాలని.. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద వాంగ్మూలం నమోదు చేయాలని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్‌లో ఐశ్వర్యగౌడ అనే మహిళను ఇడి అరెస్టుచేసింది. ఆ మహిళ అనేకమంది హైప్రొఫైల్ రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉందని చెప్పుకుందని ఇడి ఓ ప్రకటనలో పేర్కొంది. బంగారం, నగదు, బ్యాంకు డిపాజిట్లపై అధిక మొత్తంలో రాబడిని ఎరవేసి మోసి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డికె సురేశ్ పేరును ఉపయోగించుకుందని.. అతని సోదరి అని చెప్పుకున్నట్లు ఆమెపై ఆరోపణలు వచ్చాయి. మాజీ ఎంపి సైతం బెంగళూరు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.

18-6Pg6exHMNWJQE.qxd:18-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1



# పనితీరు ఆధారంగా పోస్టింగులు, బదలీలు

- కూటమి ప్రభుత్వ మొదటి యేడాదిలో ప్రభుత్వ వైద్య రంగంలో మార్పుకు శ్రీకారం
- ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించిన వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని అందించే దిశగా సానుకూల వాతావరణాన్ని కల్పించి మంచి ఫలితాల్ని సాధించే దిశగా మొదటి అడుగు వేశామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ వైద్య రంగంలో భాగస్వాములైన అందరూ జవాబుదారీతనం, క్రమశిక్షణలతో వ్యవహరించడం అన్ని స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ఫలితాల్ని మదింపు చేయడం జరిగిందన్నారు. బాగా పనిచేసిన వారిని ప్రోత్సహించడం,అక్రమాలు, రాజకీయ జోక్యాన్ని అడ్డుకోవడం వంటి అంశాల ఆధారంగా వైద్య సేవల్ని మెరుగుపర్చడానికి గత ఏడాది కాలంగా కృషి చేసినట్లు మంత్రి వివరించారు. ఈ మేరకు మంత్రిగా బాధ్యతల్ని స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రిత్వ శాఖ ప్రయత్నాలు, ఫలితాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి 5 పేజీల వివరణాత్మక నివేదికను సమర్పించారు. గతేడాది జూన్ 16న పదవీ స్వీకారం చేసిన మంత్రి ఈనెల 16న ముఖ్యమంత్రికి తన నివేదికను పంపారు. క్రమశిక్షణ, జవాబుదారీతనం గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా వైఖరితో వైద్య సిబ్బందిలో గైరు హాజరీ, జవాబుదారీతనం లేకపోవడం, వివిధ స్థాయిల్లో పనితీరు మరియు ఫలితాలపై పర్యవేక్షణ లోపించడం కారణంగా వైద్య సేవల నాణ్యత దెబ్బతిందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ వారసత్వంగా సంక్రమించిన ఈ సమస్యల్ని అధిగమించడానికి నిర్దిష్ట ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం గత ఏడాదిగా చేసిన కృషి సత్ఫలితాల్ని ఇస్తోందని మంత్రి తన నివేదికలో ముఖ్యమంత్రికి వివరించారు. వైద్య సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపీ సేవల్లో కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో ఇతోధికంగా పెరుగుదలను సాధించామని, ఇది ప్రజారోగ్య రంగంలో వచ్చిన మార్పునకు నిదర్శనమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. తత్ఫలితంగా ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సర్వేల్లో ప్రభుత్వ వైద్య సేవల పట్ల సానుకూలత బాగా పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశ్నించడం ద్వారా మెరుగైన పాలనా ప్రక్రియసమగ్ర సమాచారంతో విశ్లేషణాత్మక ప్రతిపాదనలతో కూడిన నిర్ణయాలు ఏ రంగంలోనైనా సత్ఫలితాల్ని సాధించడానికి ప్రధానమని మంత్రి అన్నారు.

## జూలై 11న కడప రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 17,ప్రభాతవార్త :** రాయలసీమ జిల్లాలలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని కడప రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలక మండలి ఎన్నికలు జూలై 11న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలకమండలిలకు జూలై 1 నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉన్న పాకాల రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 1న, రేణిగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 4న,నందలూరు రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 7న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం తాజాగా జూలై 11న కడప రైల్వే ఇన్స్‌టిట్యూట్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది.



# యోగాంధ్రను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- యోగా నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు
- ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి
జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనిత

**విజయనగరం, జూన్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** యోగా జీవన విధానంలో భాగం కావాలనే ఉద్దేశ్యంతో ప్రధాని మోడీ యోగా కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, ఒకే రోజు ఒకే చోట 5 లక్షల మందితో విశాఖపట్నంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, రహదారులు భవనాల శాఖామంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డిలతో కలసి ఈ నెల 21న నిర్వహించే యోగా కార్యక్రమంపై మూడు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులతో, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీక్ష బూనారని, ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు. నెల రోజుల నుండి యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరినీ సన్నద్ధం చేయడం జరుగుతోందని తెలిపారు. విశాఖపట్నంలో ఒకే రోజున ఒకే వేదిక నుండి 5 లక్షల మంది యోగ చేయడం ద్వారా దేశమంతా వైజాగ్ వైపు చూస్తుందని, అంతే కాకుండా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదిస్తామని పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలనీ కోరారు. యోగా కార్యక్రమానికి వచ్చే వారికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బస్సులను వేసి రహదారి మార్గంలో అత్యవసరాల కోసం వాష్ రూమ్స్‌ను గుర్తించడం జరిగిందని, వాటిని బస్సులతో మ్యాప్ చేయడం జరిగిందని, అలాగే మెడికల్ ఎమర్జెన్సీ కోసం కూడా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఉదయాన్నే బస్సులు బయలుదేరతాయి కావున ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో పాటు మూడు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గం వారీగా , సచివాలయం వారీగా నమోదు చేసుకున్న జాబితాలను సంబంధిత శాసన సభ్యులకు ఇవ్వాలని, వారు వారి కార్యకర్తల ద్వారా జన సమీకరణ లో భాగస్వామ్యులవుతారని తెలిపారు . సురక్షితంగా గమ్యాలను చేరే వరకు ఇంచార్జ్ లు బాధ్యత తీసుకోవాలని, అలాగే ట్రాఫిక్ నియంత్రణకు జాతీయ రహదారిపై హెవీ వాహనాలను తిరగకుండా నిరోధించాలని సూచించారు. యోగా వేదిక వద్ద కంపార్ట్మెంట్లను కేటాయించడం జరుగుతుందని, ఎవరికీ ఏ కంపార్ట్మెంట్ కేటాయించారో, ఆ నెంబర్ వారు వెళ్ళే బస్సుపైన రాయడం జరుగుతుందని , దాని ప్రకారంగా ఎటువంటి ఆందోళన పడకుండా ఇంచార్జ్‌లు జాగ్రత్తగా తీసుకువెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా నుండి 36 వేల మందిని సిద్ధం చేసుకున్నామని, కనీసం 30 వేల మందిని పంపడానికి 2 రూట్లలో 660 బుస్సు లను సిద్ధం చేసామని, ప్రతి బస్సుకు ఒక లైజెన్ అధికారిని నియమించామని, సచివాలయం వారీగా బస్సులను, టాయిలెట్లను మాప్ చేయడం జరిగిందని తెలిపారు. 15 వేల మంది విద్యార్ధులను వేయడం జరిగిందన్నారు.

# మాదక ద్రవ్యాల మహమ్మారిపై మూకుమ్మడి దాడి: కలెక్టర్ లక్ష్మీశ

- అన్ని విద్యాసంస్థల్లోనూ ఈగల్ క్లబ్స్ ఉండాల్సిందే
- క్యాంపస్ అంబాసిడర్లనూ నియమించాలి

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** సుసంపన్న,ఆరోగ్య ఆనంద ఆంధ్ర సాకారం దిశగా అడుగులేస్తూ మూకుమ్మడి దాడితో మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టేందుకు చేయిచేయీ కలుపుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ సమన్వయం,నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ,దుష్ప్రభావాలు,అవగాహనా కార్యక్రమాల నిర్వహణ,కౌన్సిలింగ్ సేవలు తదితరాలపై సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఇందుకు ఈగల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని ఆదేశించారు. వీటి సభ్యులకు వర్క్‌షాప్స్ నిర్వహించి డ్రగ్స్ అంటే ఏమిటి?డ్రగ్స్ ఉపయోగిస్తున్న వారిని గుర్తించడం ఎలా?సున్నితంగా సమస్యను ఎలా పరిష్కరించాలి? తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. హాట్‌స్పాట్స్‌ను గుర్తించి ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలు వ్యక్తుల జీవితాలను,కుటుంబాలను ఎలా నాశనం చేస్తాయనే విషయాలను క్షుణ్ణంగా వివరించాలన్నారు. అదే విధంగా పోస్టల్,కొరియర్ సంస్థల సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జనజాగృతికి అవసరమైన లఘు చిత్రాలు,కరపత్రాలు వంటి వాటిని రూపొందించాలని ఆదేశించారు. యోగాంధ్ర మాసోత్సవాలు ముగిసిన అనంతరం నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో మాదక ద్రవ్యాలపై పోరాటానికి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖలు,ఎన్‌జీఓలు,డీఎల్ఎస్ఏ నిపుణులు తదితరుల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ర్యాలీలు,వాకథాన్‌లు, సదస్సులు వంటి వాటిని నిర వ్హించనున్నామని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్,ఈగల్ బృందాలు తీసుకుంటున్న చర్యలను డీసీపీ కెజీవి సరిత వివరించారు. యాంటీ నార్కోటిక్స్ స్క్వాడ్,టాస్క్‌ఫోర్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలను తెలియచేశారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్(ఎన్‌డిపిఎస్)చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని,ఈ ఏడాది జనవరి నుంచి 73 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేశామన్నారు.

# ఘనంగా శ్రీచైతన్య ఐరావత్ ఛాంపియన్స్ వేడుక

విశిష్ట అతిథులుగా ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్ దొమ్మరాజు, నటుడు అడివి శేష్

శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్ దొమ్మరాజు




**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి-జెఇఇ(మెయిన్ అండ్ అడ్వాన్స్‌డ్), నీట్-2025 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థలు మరోసారి తన అగ్రస్థానాన్ని నిరూపించుకుని, ఆలిండియా నంబర్ వన్‌గా నిలిచిన సందర్భంగా "ఐరావత్ చాంపియన్స్ వేడుక" ను ఘనంగా నిర్వహించింది. హైటెక్ సిటీ శిల్ప కళావేదికలో అంగరంగ వైభవంగా జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య టాపర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున ఈ స్ఫూర్తిదాయక వేడుకలో పాల్గొన్నారు. ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమంగా, సాధకులను సత్కరించే వేదికగా "ఐరావత్" నిలిచింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు, సినీ నటుడు అడివి శేష్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా శ్రీచైతన్య డైరెక్టర్లు శ్రీధర్ యలమంచిలి, సుష్మా బొప్పన, సీమ బొప్పన పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక సన్మానాలు చేశారు. శాస్త్రీయ శిక్షణతో, అత్యాధునిక మౌలిక వసతులతో ముందంజలో ఉన్న శ్రీచైతన్య విజయం వెనుక ఉన్న కలలు, కృషిని ఈ వేడుక మరోసారి చాటిచెప్పింది. గుకేష్ దొమ్మరాజు మాట్లాడుతూ "చదరంగం మాదిరిగానే, జెఇఇ అండ్ నీట్ వంటి పోటీ పరీక్షల విజయానికి వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ, మానసిక స్థైర్యం ఎంతో అవసరం. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఈ నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రేరణనిచ్చే అవకాశాన్ని నేను నిబద్ధతతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. సినీ నటుడు అడివి శేష్ మాట్లాడుతూ.. "202565 జెఇఇ అండ్ నీట్ పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించిన ప్రతి శ్రీచైతన్య విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు. ఈ విజయాల వెనుక ఉన్న ప్రణాళిక, అంకితభావం అభినందనీయం. ఇంజనీరింగ్, మెడికల్ రంగాల్లో దేశవ్యాప్తంగా ప్రతిభావంతులను అందిస్తూ శ్రీచైతన్య విద్యాసంస్థలు ఓ మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ.. భారతీయ చెస్ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపియన్ అయిన గుకేష్ దొమ్మరాజును బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. చిన్న వయస్సులోనే గుకేష్ సాధించిన అసాధారణ విజయాలు పాఠశాల విద్యార్థుల నుండి జెఇఇ, నీట్ అభ్యర్థుల వరకు ప్రేరణగా నిలిచాయి. శ్రీచైతన్యలో, మేము విద్యార్థులను సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక నైపుణ్యాలతో అభివృద్ధి చేసేందుకు మేము అంకితభావంతో ఉన్నాము. గుకేష్ సామర్థ్యాలు, సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కొనేందుకు, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉండటానికి అవసరమైన నైపుణ్యాలతో పోటీ పరీక్షలలో విజయాన్ని సాధించడంలో విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటాయి.

శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమా బొప్పన మాట్లాడుతూ.. "గుకేష్ దొమ్మరాజు శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించటం గర్వకారణం. గుకేష్ ప్రేరణతో విద్యార్థులు మరింత దృఢంగా ముందుకు సాగుతారని మేము నమ్ముతున్నాం" అని తెలిపారు.

# సమకాలీన సమాజంలో ప్రజల పక్షం 'అల్లిక కవితా సంపుటి' : వక్తలు

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** సమకాలీన కవిత్వం సమస్యలపై కేవలం స్పందనకే పరిమితం కాకూడదని. స్థిరమైన,సంఘటితమైన ఆలోచనా విధానంతో జాగృతం కలిగించేదిగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. ప్రఖ్యాత సాహిత్య విమర్శకులు, కవయిత్రి చల్లపల్లి స్వరూపరాణి రచించిన పుస్తక పరిచయసభ జరిగింది.. ఇటీవలే అల్లిక పుస్తకావిష్కరణను ప్రముఖ కవి శిఖామణి చేసారు.అల్లికను పాఠకులకు వివరించేందుకు ప్రత్యేకంగా పరిచయ సభను నిర్వహించారు.ఈ సభలో వక్తలు మాట్లాడుతూ, వర్తమాన వ్యవస్థలో , ప్రస్తుత పరిస్థితులపై, అవసరమైనటువంటి కవిత్వం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అల్లిక కవిత్వ సంపుటిలో మొదటి కవిత నుంచి చివరి కవిత వరకు చదివేకొందిగా చదవాలనిపించే కవిత్వంఅని , కవిత్వం లో మంకెన పువ్వు నుంచి అల్లిక వరకు స్వరుపరాణి అక్షరాల ప్రవాహం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక మైందని వక్తలు విశ్లేషించారు.సంఘటన , సమయానుకులన , చారిత్రక,వాస్తవ, ఫిలాసఫీ, తత్వశాస్త్రం వున్న కవిత్వం ఈ అల్లిక గా అభివర్ణించారు. . ఇది స్వరూప రాణి పై ఉన్న ,అపారమైన ప్రేమ, అక్షరంపై ఉన్ననమ్మకంతో , ఒక కమిట్మెంట్ పర్సన్ రాసిన కవిత్వం కాబట్టి , జనాలు కదలకుండా, వచ్చినవారు వెళ్లకుండా, సభలో ఉండి సభను విజయవంతం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి చాలామంది వచ్చి ఈ సభలో ఉన్నారు అందరూ కూడా అల్లిక తో అల్లుకునిపోయారు అనేక ఆలోచనల రగిలించుకొని వెళ్లారు. కవులు , రచయితలు , మేధావులు ,పాఠకులు, జర్నలిస్టులు, ఉద్యమకారులు, ఇంకా అనేకమంది స్వరూపారాణి అక్షరాలను చదివి, వచ్చిన వారు ఎందరో ఉన్నారు. అందరితో చల్లపల్లి స్వరూప రాణి వుండే , మంచితనం ,కలివిడితనంతోనే ఎంతమంది అల్లిక సభలో కూర్చొని ఉన్నారు. చాంటింగ్ బై బుద్ధిష్ట్ మాంక్స్ తో సభ ప్రారంభమైంది. . సిక్కోలు బుక్ ట్రస్ట్ దుప్పల రవికుమార్ బరవే అధ్యక్షత వహించిన సభలో జి .లక్ష్మీనరసయ్య, షేక్ కరీముల్లా , గూడూరి సీతామాలక్ష్మి ,తంగిరాల సోనీ, పేరూరు మురళి కుమార్, నూకతోటి రవికుమార్, మల్లవర ప్రభాకర్ రావు, పెద్దిరాజు కోలాటి, నేలపురి రత్నాజీ , కూరాటీ భీమాకర్ స్పందనగా చల్లపల్లి స్వరూపారాణి మాటలు, ఎంతో ప్రేమతో కూడినవి. సభ ముగింపు వాక్యాలు చేసారు.

## లిక్కర్ స్కాం.. కానిస్టేబుల్ మదన్‌రెడ్డి ఆరోపణలపై సిట్ స్పష్టత

**విజయవాడ జూన్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాలని సిట్ అధికారులు వేధిస్తున్నారంటూ గన్‌మెన్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మదన్ రెడ్డి డీజీపీకి లేఖ రాసారు.తీవ్ర సంచలనం సృష్టించిన ఈ లేఖపై . సిట్ స్పందించింది. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మదన్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ సిట్ అధికారులు మీడియాకు ప్రకటనను విడుదల చేశారు. చెవిరెడ్డి దగ్గర గన్‌మెన్ గా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మదన్ రెడ్డి పని చేశారని తెలిపారు. లిక్కర్ కేసులో తాము చెప్పినట్టు రాసి సంతకం చేయమని సిట్‌అధికారులు ఒత్తిడి చేశారని మదన్ రెడ్డి చెప్పడంలో నిజం లేదని స్పష్టం చేశారు. చెవిరెడ్డికి కేసుతో సంబంధం ఉందని చెప్పమన్నారని, తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వమని బలవంతం చేశారనేది కూడా వాస్తవం కాదని సిట్ అధికారులు తేల్చిచెప్పారు. మద్యం కేసులో ఇప్పటి వరకు ఏడుగురు నిందితులను అరెస్టు చేశామని చెప్పారు. దర్యాప్తులో కేసిరెడ్డి నుంచి చెవిరెడ్డి భాస్కర రెడ్డికి భారీ మొత్తంలో ముడుపులు అందినట్లు తేలిందన్నారు. కేసిరెడ్డి నుంచి చెవిరెడ్డి భాస్కర రెడ్డికి భారీ మొత్తంలో ముడుపులు అందినట్లు తేలిందన్నారు. ఈ నగదును ఎన్నికల సమయంలో ప్రజలకు పంచినట్లు తెలిసిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పర్సనల్ గన్ మెన్‌గా చేసిన మదన్ రెడ్డిని విచారణకు పిలిచామన్నారు.

## విధాన స్పష్టత వచ్చేవరకు బదలీలు నిలిపివేయాలి

రాష్ట్ర డైరెక్ట్ రిక్రూటెడ్ విఆర్ఓ అసోసియేషన్

**విజయవాడ, జూన్ 17, ప్రభాతవార్త :** ప్రస్తుతం రేషనలైజేషన్ ద్వారా జరుగుతున్న బదిలీ ప్రక్రియపై తమకెలాంటి అభ్యంతరాలు లేవని, కానీ విఆర్ఓల విషయంలో అస్పష్టంగా, గందరగోళంగా వున్న పరిస్థితులవల్ల బదిలీ ప్రక్రియలను నిలిపేసి, రూల్స్ పై స్పష్టత వచ్చిన తరువాత చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ డైరెక్ట్ రిక్రూటెడ్ విఆర్వోస్ అసోసియేషన్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జిఎస్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్‌లో రెవెన్యూ శాఖకు చెందిన విఆర్వో గ్రేడ్1లను కొనసాగిస్తూ డ్యు ప్రొసీజర్ ఆఫ్ లాకు వ్యతిరేకంగా విధానాలు పాటిస్తూ మాకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు విన్నవించామని ఆయన వెంటనే స్పందించి దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఈ అంశంపై ప్రభుత్వం నుండి సమాచారం రాలేదన్నారు ఇపుడు జిఎస్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్ అధికారులు గ్రామవార్డు సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియ జరుపుతున్నట్లు జిఓ 4, 5 లు ఇచ్చారని, ఎటువంటి స్పష్టత లేకుండా ఇచ్చిన ఈ జీవోలలో తమకెంతో అన్యాయం జరుగుతుందన్నారు.

## ఉద్యోగ సంఘాలు సామాజిక బాధ్యత వహించాలి

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా



ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనాను సన్మానిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగాలు సంఘాలు కేవలం యూనియన్ సంబంధిత అంశాలకే పరిమితం కాకుండా సామాజిక అభివృద్ధిలో కూడా తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా అన్నారు. సంఘాలు నైతిక నాయకత్వం, పారదర్శకత, ప్రజాసేవ విలువలపై దృష్టి సారిస్తూ, తమ సభ్యుల హితాన్ని కాపాడేలా వ్యవహరించాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులతో మీనా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంఘం తరఫున మీనాకు సత్కారం నిర్వహించి, శాఖాభివృద్ధికి ఆయన అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడలో జరిగిన ఎన్నికల ద్వారా డాక్టర్ ఆర్.ఎస్. కుమారేశ్వరన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## జాతీయ బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు, జూన్ 17, ప్రభాతవార్త** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు పట్టణానికి చెందిన డాక్టర్ బండి శ్యాంసుందర్ రావు (మయూరి శ్యామ్ యాదవ్)ను నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్, రాష్ట్ర నేతలు రాయి రమణయ్య, డాక్టరు గుండాల సురేంద్ర, రజిని, పద్మమ్మ, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలో మరో హత్య

**నెల్లూరు క్రైమ్, జూన్ 17, ప్రభాతవార్త :** నగరంలో హత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. కారణాలు ఏవైనా ఏదో ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదో ఒక సందర్భంలో నెలలో ఒకటి రెండు సార్లు హత్య సంఘటనలు చోటు చేసుకుంటూ ఉండడం నగరవాసులను కలవరానికి గురిచేస్తుంది. తాజాగా నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తిని అతని తోటి స్నేహితులు హత్య చేయడమే కాకుండా తామే హత్య చేశామని ఇంట్లో ఉన్న శవాన్ని తీసుకెళ్లాలంటూ హతుని బంధువులకు సమాచారం ఇవ్వడం విశేషం. ఈ సంఘటన సంబంధించి పోలీసుల కథనం మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జైహింద్ సహానీ (40) స్థానిక నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస నగర్ లో నివాసముంటూ ఇంటీరియర్ పనులు చేస్తుంటాడు. అతనితో పాటు అదే రాష్ట్రానికి చెందిన పరదేశి గౌతమ్, రామ్ కేసరిలు కూడా ఉపాధి నిమిత్తం ఇక్కడికి వచ్చి ముగ్గురు ఒకే గదిలో ఉంటూ పనులు చేసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలో వీరి ముగ్గురు మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో జైహింద్ పై కక్ష పెంచుకున్న మిగతా ఇద్దరు అతనిని అంతమొందించాలని నిర్ణయించి, సోమవారం రాత్రి పొద్దుపోయాక జైహింద్ తో గొడవపడి అతనిపై రోకలి, ఇనుప రాడ్తో దాడి చేసి తీవ్రంగా కొట్టారు. రక్తస్రావానికి గురైన జైహింద్ అక్కడికక్కడే మరణించాడు. వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయిన నిందితులు ఇద్దరు సమీపంలో నివాసం ఉంటున్న జైహింద్ బంధువులకు సమాచారం ఇచ్చి,

తామే హత్య చేశామని, ఇంట్లో శవం ఉందని చెప్పడంతో బై కంప్లీతులైన జై హింద్ బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా జైహింద్ విగతజీవిగా కనిపించాడు. వెంటనే నవాబుపేట పోలీసులకు సమాచారం అందించారు.

## యూపిఎస్ పెన్షన్ పథకంపై గుత్తిలో సెమినార్

**గుంతకల్లు రైల్వే, జూన్ 17,ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న యూపిఎస్ పెన్షన్ పథకంపై కార్మికుల్లో అవగాహన కల్పించేందుకు గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో బుధవారం ప్రత్యేక సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలులో ఉన్న నేషనల్ పెన్షన్ పథకం(ఎన్‌పిఎస్) పట్ల కార్మికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం మార్పులు చేర్పులతో గత ఏడాది ఆగస్టులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూపిఎస్) ప్రవేశపెట్టింది. ఈ పథకంలో చేయాలనుకునే ఔత్సాహిక కార్మికులకు అవగాహన కల్పించేందుకు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్ఎల్ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏపిఓ శైలజా సుధాకర్‌లు గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో బుధవారం నిర్వహించే సదస్సులో కార్మికులు పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా యూపిఎస్ పథకంలో చేరాలనుకునే రైల్వే సిబ్బంది తమ ఆప్షన్స్ ఫారాలను ఈ నెల 30వతేదీలోగా తాము పనిచేస్తున్న కార్యాలయాల్లో అందచేయాల్సి ఉంటుంది.

## తిరుపతిలో పాతచాళుక్యలాడ్జి దక్కించుకునేందుకు కూటమి నేతల పథకం? - నేడు కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం

**తిరుపతి,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ యాత్రాస్థలం, స్మార్ట్‌సిటీ తిరుపతినగరంలో నగరపాలకసంస్థకు ఆదాయవనరుగా ఉన్న 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన స్థలం. ఈ స్థలాన్ని తక్కువ ధరకు తమవారికి అప్పనంగా కట్టబెట్టేందుకు కూటమిపెద్దలు వ్యూహాత్మకంగా కథనడిపించారనేది తిరుపతిలో సంచలనంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంతజిల్లాలో...ఆయనకు బాగా పరిచయం,గుర్తుఉన్న వందలకోట్ల రూపాయలు ఈ ఖరీదైన స్థలాన్ని కేవలం 5.54కోట్ల రూపాయలకే తక్కువ ధరకు పాతచాళుక్య భవనాన్ని కూటమినేతలు తమవారికి కట్టబెట్టేందుకు పావులు కదిపేశారు. ఈ స్థలం తిరుపతిలో అటు ఆర్టీసి బస్టాండుకు,

ఇటు రైల్వేస్టేషన్‌కు మధ్యప్రాంతంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్థలం. బుధవారం ఉదయం జరిగే నగరపాలక కౌన్సిల్ సమావేశంలో దీన్ని విక్రయించేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారనేది తిరుపతివాసుల్లో చర్చ మొదలైంది. ఈ స్థలాన్ని తక్కువ ధరకు మార్కెట్‌విలువ కంటే తక్కువకు తమవారికి కూటమి పార్టీల నేతలు ఎవరి హావాచేసి ఫైల్‌కు ముగింపుపలుకుతారనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

# వైఎస్సార్సీ ఎంపి మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డిదాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది.ఈ కేసులో వాదోపదాల కొనసాగాయి.అయితే ఈ కేసులో పూర్తి స్థాయి వాదనలు వినిపించేందుకు హైకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి అత్యంత కీలకమని సీఐడీ తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపించారు. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగింది. మద్యం విధానం రూపకల్పన, దానిని అమలు చేయడం, ముడుపులు చెల్లించిన కంపెనీలకే మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో ఆయన పాత్ర కీలకం అని దర్యాప్తులో తేలిందని అన్నారు. ముడుపుల ద్వారా వచ్చిన సొమ్ము నకిలీ సంస్థలకు మళ్లించడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర వహించారని తెలిపారు. ముడుపుల వ్యవహారం బయటకు: ముడుపులు రూపేణా డీకార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన బ్యాంక్ ఖాతాలో రూ.5 కోట్లు జమయ్యాయని లూథ్రా కోర్టుకు తెలిపారు. పీఎల్ ఆర్ ప్రాజెక్ట్ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిందే అయినా తనకు సంబంధం లేదని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 18 జూన్ 2025






## విశాఖలో జరిగే యోగా దినోత్సవాన్ని విజయవంతం చెయ్యాలి

ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర

నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- 8వ పేజీలో

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలి..



ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు

**అమరావతి,17 జూన్, ప్రభాత వార్త :** ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేసి ఈ సంవత్సరం జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు.గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకమన్నారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్ తో ముందుకు వెళు న్నామన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ,

8 లో..

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి



### వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబు

**విశాఖపట్నం, జూన్ 17, ప్రభాత వార్త :** అధికారులు సమన్వయంతో పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు పేర్కొన్నారు. మంగళవారం ఎ.యు. కన్వన్షన్ సెంటరులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యోగాంధ్ర విధుల ప్రత్యేక అధికారులు, పోలీసు, వివిధ శాఖల అధికారులతో బస్సులు ఏర్పాటు, ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగు, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలు, విద్యార్థులను జాగ్రత్తగా తీసుకువచ్చుట, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా కేటాయించిన స్థలాలకు చేర్చుట, తిరిగి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చుట లక్ష్యంగా పెట్టుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుండి వచ్చే ప్రజలను వారికి కేటాయించిన బ్లాకులకు నేరుగా తరలించాలన్నారు. వారికి కేటాయించిన బ్లాకులకు సంబంధించిన సమాచారం, పార్కింగు వివరాలను సంబంధిత సిబ్బందికి ముందుగానే తెలియజేయాలన్నారు. పార్కింగు ప్రదేశాలలో మైక్, లైటింగు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీసు, ఆర్.టి.సి., రవాణా శాఖ సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి బస్సుపై సంబంధిత సచివాలయం వివరాలను తెలియజేస్తూ బ్యానరు ఏర్పాటు చేయాలని తెలిపారు. యోగా చేసే ప్రతి కంపార్టుమెంటుకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహించే ప్రదేశాలకు దగ్గరలో గల పబ్లిక్ టాయిలెట్స్, వివిధ హోటల్, రెస్టారెంట్స్ చెందిన టాయిలెట్స్ ప్రజలు వినియోగించుకొనుటకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డ్రైవర్లు అప్రమత్తతగా ఉండాలని, జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాల రాకపోకల పర్యవేక్షణ, వాహనాల మెయింటెనెన్స్ కు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు సరఫరా చేయాలని, టాయిలెట్స్, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

## విశాఖను యోగా ప్రపంచ పటంలో నిలబెట్టే అవకాశమిది ..

### ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 17, ప్రభాత వార్త :** విశాఖ ను యోగా ప్రపంచ పఠంలో నిలబెట్టే సువర్ణావకాశమని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. తూర్పు, దక్షిణ, ఉత్తర నియోజకవర్గాల నాయకులతో కలిసి విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ యోగాంధ్ర-2025 అవగాహన సమావేశాల్లో మంగళవారం పాల్గొన్నారు. ముందస్తు ఏర్పాట్లను సమీక్షించిన ఆయన, విశాఖలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రముఖ యోగా

తరువాయి 8లో..

## లైట్‌గా.. తీసుకోవద్దూ.. ప్లీజ్..!



- అసాంఘిక శక్తులకు అడ్డాలుగా రోడ్లు ,పార్కులు ,స్మశానాలు
- ఎక్కడికక్కడ బహిరంగ మద్యపానం
- పేట్రేగుతున్న ఆకతాయిలు
- విచ్చలవిడిగా గంజాయి వినియోగం
- ఉదయం 6 గంటల నుండే మద్యం అమ్మకాలు
- జూద క్రీడలకు వేదికగా మారుతున్న లాడ్జిలు,హొటళ్లు
- పెరుగుతున్న రౌడీల కార్యకలాపాలు
- నేరాలు జరగక ముందే కట్టడి చేయండి
- పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ద్రుష్టి సారించాల్సిందే

- మిగతా 8 లో..



## నేడు యోగాంధ్రకి వేదికగా రేవు పోలవరం సముద్ర తీరం.. ఏర్పాట్లు పూర్తి ..

తరువాయి 8లో..

## వరల్డ్ యోగా డేకు భారీ భద్రతా ఏర్పాట్లు

9500 మంది పోలీసులతో బందోబస్తు

యోగాంధ్రలో పాల్గొననున్న 5 లక్షలు మంది

ఈ నెల 20,21 తేదీల్లో డ్రోన్ ఎగురవేయడం నిషేధం

20 మధ్యానం నుంచి 21 రాత్రి వరకు వాహనాల దారి మళ్లింపు

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంక బత్ర బాగ్చి




**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)** ప్రపంచ దేశాలు 21న విశాఖ వైపు చూసేలా జరగబోయే ప్రతిష్టాత్మకమైన వరల్డ్ యోగా డే కు భారీ భద్రతా ఏర్పాట్లను చేసినట్టు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంక బత్ర బాగ్చి తెలిపారు. మంగళవారం రాత్రి పోలీస్

తరువాయి 8లో..

## బెట్టింగ్ కార్యకలాపాలపై ఉక్కుపాదం

- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో దృష్టి సారించిన సైబర్ క్రైమ్ పోలీసులు
- బెంగళూరు,బిలేకహళ్లి లో ఓ డెన్ పై దాడి
- 13 మంది నేరస్తులు అరెస్టు
- 45 సెల్ ఫోన్స్ , 139 బ్యాంక్ బుక్స్ ,4 ల్యాప్ టాప్స్ , 33ఏటీఎం కార్డ్స్ , 2 కౌంటింగ్ మెషీన్స్ స్వాధీనం

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)** బెట్టింగ్ కార్యకలాపాలను నియంత్రించడానికి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పెషల్ ఫోకస్ పెట్టారు. . విశాఖ లో ప్రధాన మంత్రి పర్యటన పనిలో బిజీ షెడ్యూల్లో ఉన్నప్పటికీ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ద్రుష్టి సారించి బెట్టింగ్ కార్యకలాపాల పై ఉక్కుపాదం మోపారు . బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసి ప్రక్రియ లో భాగం గా సైబర్ క్రైమ్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారికీ మ్యుల్ బ్యాంకు అకౌంట్స్ సప్లై చేస్తున్న కసింకోటకు చెందిన ఒక వ్యక్తిని గతంలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే . ఈ మేరకు ఆ నేరస్తుడిని విచారించగా రాబట్టిన సమాచారంతో బెంగళూరులోని బిలేకహళ్లి అనే ప్రాంతంలో ఓ డెన్ ను గుర్తించారు. స్థానిక పోలీసుల సహాయంతో ఆ డెన్ పై దాడి చేసారు. ఈ మేరకు 13 మంది ముదాయిలను అదుపులో తీసుకున్నారు. వారి నుండి బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగించే 45 సెల్ ఫోన్స్ , 139 బ్యాంక్ బుక్స్ ,4 ల్యాప్ టాప్స్ , 33ఏటీఎం కార్డ్స్ , 2 కౌంటింగ్ మెషీన్స్ స్వాధీనం చేసుకున్నారు. అంతరం వారిని అరెస్ట్ చేసారు. నేరస్తులు వివిధ రాష్ట్రాలకు



తరువాయి 8లో..

## విశాఖలో యోగా కార్యక్రమం చరిత్రలో నిలిచిపోవాలి

### అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

**అనకాపల్లి, జూన్ 17, ప్రభాత వార్త :** ఈ నెల 21 న జరిగే యోగా దినోత్సవన్ని జిల్లాయంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేసి కార్యకమాన్ని విజయవంతం చేయాలని, చరిత్ర లో నిలిచిపోవాలని అనకాపల్లి ఎం.పీ సీఎం రమేష్ అన్నారు. మంగళవారం అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఈ నెల 21 విశాఖపట్నం ఆర్ కె బీచ్ వద్ద జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం పై రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారు మరియు స్థానిక శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్,



తరువాయి 8లో..

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో
# ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి
### ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు

(మొదటి పేజీ నుంచి తరువాయి)

మరియు ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తున్నదని, యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని,ఇది శరీరం మరియు మనస్సు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుందన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన, ప్రశాంతమైన మరియు సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. శారీరకంగా మరియు మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన,ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనమన్నారు.యోగా ద్వారా మనం స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా,వేగంగా సాధించగలుగుతామన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరుగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పెద్దఎత్తున ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలని కోరారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా బహిరంగ ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పంచాయతీ భవన్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. దీనివల్ల పిల్లలు, యువత, మహిళలు మరియు పెద్దలు సహా అన్ని వర్గాల ప్రజలు యోగా వల్ల ప్రయోజనాలను పొంది,ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోగలరన్నారు.అందరం కలిసి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవడానికి గొప్ప ప్రేరణనిస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నానన్నారు. యోగా ద్వారా వారు మరింత ఆరోగ్యకరమైన,ప్రశాంతమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆ లేఖలో పేర్కొన్నారు.

# విశాఖలో జరిగే యోగా దినోత్సవాన్ని విజయవంతం చెయ్యాలి

**ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర**

**నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలి**

**శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

అనకాపల్లి, జూన్ 17, (ప్రభాత వార్త) : ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం విశాఖపట్నం ఆర్.కె.బీచ్ లో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సైజ్, బూగర్భగనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు, పరిశ్రమలు, ఫార్మా కంపెనీల ప్రతినిధులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఈ నెల 21 విశాఖపట్నం ఆర్ కె బీచ్ వద్ద జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం పై రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి లోకసభ ఎం.పి సీఎం రమేష్, అనకాపల్లి, పెందుర్తి, చోడవరం, యలమంచిలి, వి మాడుగుల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నియోజకవర్గాల ఇంచార్జిలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21న విశాఖలో నిర్వహించుటకు నిర్ణయించిన మీదట దాదాపు నెలరోజుల ముందునుంచే యోగా దినోత్సవ నిర్ణయించడం జరిగిందని, అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, గ్రామ లలో ప్రజలు పెద్ద ఎత్తున యోగా చేయనున్నారు. అనకాపల్లి జిల్లా నుండి సుమారు 60 వేల మంది జనాభా తరలించుటకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాసనాలు వేసే ప్రదేశానికి ఉదయం 5.00 గంటలకు చేరుకోవాలన్నారు. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో స్వచ్ఛందంగా అచ్యుతాపురం, నక్కపల్లి, పరవాడ పరిశ్రమలలో మరియు ఫార్మా కంపెనీలలో పనిచేసే కార్మికులు, జిల్లా లో అన్ని పాఠశాలలు, కాలేజీ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.



రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించే యోగా కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పర్యవేక్షిస్తున్నారన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి అన్ని వర్గాలు వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాలలో ప్రజలు అందరూ భాగస్వాములై అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేపు విజయవాడలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో గెలుపొందినవారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు యోగా చెయ్యడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని అందువల్ల ప్రతి ఒక్కరూ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే మనుషులు రోగాలు బారిన పడకుండా ఆరోగ్యంగా, సంపూర్ణంగా, ప్రశాంతంగా జీవిస్తారని. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చన్నారు. రాష్ట్ర హెూంశాఖ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మాత్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయుటకు నెలరోజుల నుంచి జిల్లా లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పరవాడ, అచ్యుతాపురం, నక్కపల్లి పారిశ్రామిక వాడల్లో మూడు యోగా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రివర్యులు నిన్న విశాఖ వచ్చి స్వయంగా యోగా దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారన్నారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిదులు, ఫార్మా కంపనీలు, పరిశ్రమల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనకాపల్లి లోక్ సభ ఎంపి సియం రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ఎస్పీ ని కోరారు. జిల్లాయంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేసి కార్యకమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం అనకాపల్లి జిల్లా నుంచి పాఠశాలలు మరియు కళాశాలల 27,215 మంది విద్యార్థులు, మరియు జిల్లాలో అన్ని మండలాల నుండి 2400 మంది ప్రజలు పాల్గొంటారని, వీళ్ళని వివిధ మండలల నుండి తీసుకువెళ్ళుటకు 825 బస్సులను ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. అంతేకాకుండా భీమవరం నుంచి కూడ 200 ప్రత్యేక బస్సులు తీసుకురావడం జరుగుతుందన్నారు. వీరికి జియో ట్యాగింగ్ కుడా చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులను బస్సులలో తీసుకువెళ్లి మరియు తిరిగి వారి గృహాలకు చేర్చే వరకు ప్రతి ఒక్క బస్సులో ఇద్దరు టీచర్లను ఉండేలా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి తెలిపారు. పరవాడ, అచ్యుతాపురం, నక్కపల్లి పారిశ్రామిక వాడలో వివిధ పరిశ్రమలు, ఫార్మా కంపెనీలలో పనిచేసే 25000 మంది కార్మికులు పాల్గొంటారని, కార్మికులను కంపెనీ బస్సులలో తరలించాలని కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక టీ-షర్టు,యోగా మ్యాట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కలక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లా నుంచి యోగా ప్రదేశానికి చేరుకొనుటకు రెండు మార్గాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఒకటి సబ్బవరం వేపగుంట హనుమంతవాక, రెండో రూటు లంకెలపాలెం, గాజువాక, ఎన్ ఎడి, అడవివరం, హనుమంతవాక జంక్షన్ మీదుగా ఆర్కే బీచ్ చేరుటకు గుర్తించడం జరిగిందన్నారు. యోగా కార్యక్రమానికి అనకాపల్లి జిల్లాలో వివిధ మండలాల నుండి వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ మూర్తి, కెయస్ఎన్ రాజు, జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి కె మనోరమ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యోగాంధ్రకి వేదికగా
## రేవు పోలవరం సముద్ర తీరం..
# ఏర్పాట్లు పూర్తి ..

### హోంమంత్రి "అనిత "రాక.!

(నక్కపల్లి, ప్రభాతవార్త )

ఈనెల 21వ తేదీన జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నెలరోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో నియోజవర్గ స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎస్ .రాయవరం మండలం రేవు పోలవరం సముద్రతీరం వేదికగా బుధవారం ఉదయం 6 గంటలకే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన యోగాంధ్ర కార్యక్రమానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తో పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఆర్డీవో వివి రమణ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున నిర్వాహకులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల స్థాయి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎస్. రాయవరం తాసిల్దార్ టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,పార్టీ ముఖ్య నాయకులు, సిఐ లు అప్పన్న, కుమారస్వామి ,కె. రామకృష్ణ ,ఎస్సై విభీషణరావు, సన్నీ బాబు వైద్య సిబ్బంది ,స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

# బెట్టింగ్ కార్యకలాపాలపై ఉక్కుపాదం





(మొదటి పేజీ నుంచి తరువాయి)

చెందినవారు.. వీళ్ళందరూ ఆన్లైన్ ద్వారా పరిచయం ఏర్పాటు చేసుకొని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఒక దగ్గర కూడుకొని ఆన్లైన్ ద్వారా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వాళ్లతో పరిచయం పరిచయం పెంచుకొన్ని వాళ్ళ ద్వారా మూల్ బ్యాంక్ అకౌంట్లను కొరియర్ ద్వారా సేకరించి వాటిని ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగిస్తూ అమాయకులైన వారిని బెట్టింగ్ ఊబిలోకి లాగి అప్పులపాలు చేయిస్తూ వారి వధ నుంచి డబ్బులు దండుకోవడం జరుగుతుందనీ పోలీసులు తెలిపారు. నేరస్తులు కొన్ని బృందాలుగా ఉండి ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్లలో తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుందనీ కావున అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అందువలన ప్రజలెవరు బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు. ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గున్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వరల్డ్ యోగా డేకు
# భారీ భద్రతా ఏర్పాట్లు

**9500 మంది పోలీసులతో బందోబస్తు**
**యోగాంధ్రలో పాల్గొననున్న 5 లక్షలు మంది**
**ఈ నెల 20,21 తేదీల్లో డ్రోన్ ఎగురవేయడం నిషేధం**
**20 మధ్యానం నుంచి 21 రాత్రి వరకు వాహనాల దారి మళ్లింపు**
**విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంక బత్ర బాగ్చి**

(మొదటి పేజీ నుంచి తరువాయి)

సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర వేడుకకు 5 లక్షలు మంది పాల్గొంటారనీ అందుకు తగ్గట్టుగా భారీ భద్రతా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 9500 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నట్టు తెలిపారు . భద్రతా కారణాల దృష్ట్యా ఈ నెల 20 ,21 తేదీలలో ఎటువంటి డ్రోన్ లు ఎగురవేయకూడదని స్పష్టం చేసారు. ఐఎన్ఎస్ చోళ, ఆంధ్ర యూనివర్సిటీ మైదానం, కాళీ మాత ఆలయం, ఐఎన్ఎస్ కళింగ సమీపం 5 కిలో మీటర్లు పరిధి లో డ్రోన్ లను నిషేదించినట్టు చెప్పారు.ఇప్పటికే నగరంలో బాంబ్ తనిఖీ బృందాలతో నిశితంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. భద్రతా చర్యలతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండాప్రణాళికలు రూపొందించామన్నారు. ఎక్కడికక్కడ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ సర్కిల్ నుండి పార్కు హెూటల్ జంక్షన్ వరకు బీచ్ రోడ్డు మూసివేసినట్టు తెలిపారు.. ఈ ఆంక్షలు 21 వ తేదీ సాయంత్రం వరకు విశాఖలో ట్రాఫిక్ ఆంక్షలు న్నాయన్నారు. అలాగే ఈ నెల 19 నుండి 21 వరకు పార్క్ హెూటల్ జంక్షన్ నుండి భీమిలి బీచ్ వరకు బీచ్ రోడ్ క్లోజ్ చేయబడుతున్నారు .. కావున ప్రజలు బీచ్ రోడ్ లో అలటర్నేటివ్ మార్గాలు వినియో గించాలన్నారు. 20న మద్యాహ్నం 12 నుండి పలు వాహనాల రాకపోకలు నిషేధం అని ప్రత్యామ్నయ మార్గాలకు మళ్లింపు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్టు చెప్పారు. అలాగే కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, అనేక మంది ప్రముఖులు ఈ వేడుకకు తరలిరానున్నారనీ చెప్పారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో పాటు ప్రజలను సైతం పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసేందుకు జిల్లా యంత్రాంగంసర్వం సిద్ధం చేస్తోందన్నారు.

**ట్రాఫిక్ మళ్లింపు..**

ఈ నెల 20 మధ్యాహ్నం 12 గం. ల నుండి తగరపువలస ఎన్ హెచ్ -16 జంక్షన్ నుండి భీమిలి వైపు భారీ వాహనాల రాకపోకలు నిషేదించడమైనదని పేర్కొన్నారు. ఆనందపురం ఫ్లై ఓవర్ నుండి విశాఖపట్నం సిటీలోకి భారీ వాహనాలను అనుమతించబడవు. ఆ వాహనదారులు ఆనందపురం జంక్షన్ నుండి మళ్లింపు తీసుకొని పెందుర్తి, అనకాపల్లి మీదుగా మరల హైవేలోకి రావలెను అని పేర్కొన్నారు. .అనకాపల్లి నుండి వచ్చు భారీ వాహనదారులు (పోర్ట్ మరియు నిత్యవసర వస్తువులను తీసుకెళ్ళు వాహనాలు మినహా) లంకెలపాలెం నుండి, పరవాడ నుండి, దేశపాత్రునిపాలెం నుండి సిటీ పరిధిలోకి ప్రవేశించరాదు. వారు నేరుగా సబ్బవరం-పెందుర్తి-ఆనందపురం హైవే మార్గం లోనే వెళ్ళవలెను అని పేర్కొన్నారు. పెందుర్తి జంక్షన్ నుండి సిటీలోకి వచ్చు భారీ వాహనాలు (పోర్ట్ మరియు నిత్యవసర వస్తువులను తీసుకెళ్ళు వాహనాలు మినహా) నిషేధించడమైనదన్నారు. మద్దిలపాలెం ఇంజనీరింగ్ కాలేజ్ ఆర్చ్ నుండి 3 టౌన్ పోలీస్ స్టేషన్ వైపు విఐపి వాహనాలు తప్ప ఏ ఇతర వాహనదారులకు గాని పాదచారులకు గాని ఆరోజు ఉదయం 2 గంటల నుండి 11 గంటల వరకు యోగాలో పాల్గొనేందుకు వచ్చే వాహనదారులు తప్ప, వేరే ఏ ఇతర వాహనం దారులకు బీచ్ వైపుకు ప్రవేశం లేదు. ఏదైనా అత్యవసరమైతే ప్రత్యామ్నయ మార్గాలను ఎంచుకోవలసిందిగా కోరారు. వాహనదారులు పై సూచన పాటించి పోలీసులకు సహకరించి విశాఖ నగరంలో జరుగుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా సీపీ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి చేసారు.

## .విశాఖను యోగా ప్రపంచ పటంలో నిలబెట్టే అవకాశమిది : ఎంపీ శ్రీభరత్

(మొదటి పేజీ నుంచి తరువాయి)

దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఈ యోగా ఉత్సవం విశాఖకు గ్లోబల్ గుర్తింపు తీసుకురాబోతోందని అన్నారు. ప్రధాని శ్రీ నరేంద్రమోదీ హాజరుకానున్న ఈ కార్యక్రమం వైభవంగా జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శ్రీభరత్ స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి అని ప్రజలందరికీ యోగ యొక్క ఆవశ్యకత తెలియజేసి, పాల్గొనేలా చేయాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో యోగా కార్యక్రమం చరిత్రలో నిలిచిపోవాలి

(మొదటి పేజీ నుంచి తరువాయి)

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నియోజకవర్గాల ఇంచార్జిలు, నియోజకవర్గల ప్రత్యేక అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశం లో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ఎస్పీ ని కోరారు.ముఖ్యమంత్రి గారు నిన్న విశాఖ లో యోగా దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారని ఎంతో ప్రతిష్టత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క కార్యక్రమన్నీ నిర్వహిస్తుంది అన్నారు.జిల్లాయంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేసి కార్యకమాన్ని విజయవంతం చేయాలని తెలియజేసారు.ఈ సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ మూర్తి, కెయస్ఎన్ రాజు,పలు జిల్లాల శాసనసభ్యులు,జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి కె మనోరమ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పద్మనాభం పాఠశాలలో ఇసుకలపాలెం
# పాఠశాలను విలీనం చేస్తే సహించం



పద్మనాభం, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలో ఇసుకలపాలెం ప్రాదమిక పాఠశాలను పద్మనాభం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేస్తే సహించేదని మంగళవారం పిల్లలు, తల్లిదండ్రులు, పాఠశాల వద్ద ధర్నా కార్యక్రమంను నిర్వహించారు.తమ గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న పద్మనాభం పాఠశాలకి పిల్లలు చేరాలంటే నిత్యం వాహనాలతో అనునిత్యం రద్దీగా ఉండే సింహాచలం, విజయనగరం రోడ్డు దాటాల్సి వస్తుందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితులలో విలీనం చేయకూడదని వారు ఎండిఒ విజయకుమార్‌కి వినతిపత్రంను అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మహేష్, పాల్గొన్నారు.


## 13వ వార్డులో కూటమి నాయకులతో కార్పొరేటర్ సునీత సమావేశం

ఆరిలోవ, జూన్ 17, ప్రభాతవార్త



ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, కూటమి నాయకులతో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు 28 కిలోమీటర్లు విస్తరణలో జరిగే యోగా డే లో మన వార్డ్‌కు కేటాయించిన స్థలంలో మన వార్డు ప్రజలను తీసుకెళ్లే బాధ్యత వార్డు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, కూటమి నాయకులకు ఉందని, భారత ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 5 లక్షల మంది యోగా దినోత్సవం లో పాల్గొనడం జరుగుతుందని, యోగ డే ప్రపంచ రికార్డులో నమోదయ్యే అవకాశం ఉందని కనుక యోగాంధ్ర విజయవంతం చేయడం మనందరి బాధ్యతని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, యుసిడి సి ఓ అప్పలకొండ సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వార్డు కార్యదర్శి వై. సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ బాలస్వామి, కూటమి నాయకులు అడ్డూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం - తీవ్రంగా గాయపడి వ్యక్తి మృతి




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రమాదం ఏ సమయంలో ఎలా సంభవిస్తుందో ఎవరూ ఊహించలేరు.. ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న ఓ వ్యక్తిని లారీ రూపంలో మృత్యువు కబళించింది.. లారీని బైకు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు.. ఈ విషాద ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి కొమ్మాది జంక్షన్ లో జరిగింది.. పోలీసుల సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం సుమారుగా 6గంటల సమయంలో కొమ్మాది జంక్షన్ దాటినా తరువాత ఒక లారీ ఆనందపురం వైపు గా వెళ్తూ అకస్మాత్తుగా నెమ్మదిగా వెళ్ళడం వలన వెనుక ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడు నడిమేంటి మహేష్(33) లారీ ని ఈ కొట్టి పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని గాయత్రీ హాస్పిటల్ కి తీసుకొని వెళ్తున్న దారిలో మృతి చెందాడు. మృతుడు వ్యక్తిది మజ్జివలస గ్రామం పద్మనాభం మండలంకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. సమా చారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోక్ ఓవెన్ బ్యాటరీ 3. సి డి సి పి 3లోపై నుంచి జారి పడి కాంట్రాక్టు కార్మికుడు మృతి

గాజువాక,జూన్ 17 ప్రభాతవార్త



కోక్ ఓవెన్ విభాగం సి డి సి పి 3 లో ప్రాంప్టు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ విల్సన్ వద్ద పని చేస్తున్న స్కిల్డు కార్మికుడు కె వి రమణ ట్రాన్స్ ఫార్మర్ మార్చడానికి పైకి ఎక్కి 50 మీటర్లు ఎత్తులో పని చేస్తుండగా నిల్చున్న షీటు విరిగి పోవడంతో క్రిందకు జారి పడి పోయాడు. వెంటనే కోక్ ఓవెన్ ఫస్టు ఎయిడ్ తదుపరి కే జీ హెచ్ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అయితే అక్కడ డాక్టర్ చూసి చనిపోయినట్లుచెప్పారు. కానీ గాజువాక లో దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్తే మెరుగైన వైద్యం అందించి ఉంటే కార్మికుడు పరిస్థితి వేరేగా ఉండేది కాంట్రాక్టర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మృతి చెందారు. కార్మికుని వయసు 53 సంవత్సరాలు ఇద్దరు పిల్లలు. గాజువాక డిపో వద్ద నక్క వానిపాలెం లో నివాసం ఉంటున్నాడు. ఉక్కు యాజమాన్యం సరైన భద్రతాచర్యలు పాటించకపోవటం వల్లే ప్రమాదం జరిగిందని అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేసారు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను తగ్గించి పనిభారం పెంచటం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం పునరాలోచించి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ప్రచురణ విడుదల చేసిన నాయకులు నమ్మి రమణ సోంబాబు నగేష్ ఉరుకుటి అప్పారావు నాగరాజు తదితరులు ఉన్నారు.

# లైట్‌గా తీసుకోవద్దూ.. ప్లీజ్..!

- అసాంఘిక శక్తులకు అడ్డాలుగా రోడ్లు ,పార్కులు ,స్మశానాలు
- ఎక్కడికక్కడ బహిరంగ మద్యపానం
- పేట్రేగుతున్న ఆకతాయిలు
- విచ్చలవిడిగా గంజాయి వినియోగం
- ఉదయం 6 గంటల నుండే మద్యం అమ్మకాలు
- జూద క్రీడలకు వేదికగా మారుతున్న లాడ్జిలు,హెూటళ్లు
- పెరుగుతున్న రౌడీల కార్యకలాపాలు
- నేరాలు జరగక ముందే కట్టడి చేయండి
- పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త): (

పశాంత విశాఖ నగరంలో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ..? దుష్ట శక్తులు స్వైర విహారంతో అశాంతి నెలకొంటుంది ..! రౌడీల కార్యకలాపాలు పెరిగిపోవడంతో పాటుగా అక్రమ సంబంధాలు ,ఆర్థిక గొడవలు , అనుమానాలు ,కక్షాకార్పణ్యాల కారణంగా అనేక నేరాలు వెలుగు చూస్తున్నాయి . వీటికి తోడు అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయి . విశాఖలో విచ్చలవిడిగా బహిరంగ మద్యపానం చేస్తూ తోటి వారికీ ఇబ్బందులు కలిగించే ఆకతాయిలు పెరిగిపోయారు .కిళ్ళీ దుకాణాలను,బెల్ట్ షాపులను అడ్డాలుగా చేసుకొని విచ్చలవిడిగా గంజాయి సేవిస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ముఠాల బెడద ఎక్కువైపోయింది..?పార్కులు ,రోడ్లు ,నిర్మానుష ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని పేకాట ,క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే జూదరులు వికటాట్టహాసం చేస్తున్నారు . చిన్న పిల్లలు సైతం మద్యం ,ధూమపానం,జూద క్రీడల బారిన పడి భవిష్యత్ ను నాశనం చేసుకొంటున్నారు,మద్యం దుకాణాలు ,బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. నిబంధనలను పట్టించుకోకుండా ఉదయం 6 గంటల నుండే మద్యం అమ్మకాలను చేస్తూ నేరాలు , ప్రమాదాలకు కారకులుగా నిలుస్తున్నారు .కొందరైతే నిత్యం గంజాయి లేదా ఇతర మత్తులో జోగుతూ పగలు ,రాత్రి అనే తేడా లేకుండా హల్చల్ చేస్తున్నారు . పోలీసులు ఎప్పటికప్పుడు అసాంఘక శక్తులపై కొరడా ఝుళిపిస్తున్నప్పటికీ పరిస్థితిలు మారడం లేదా యధావిధిగానీ అసాంఘిక శక్తులు పేట్రిగిపోతూనే ఉన్నాయి. వీటిపై పోలీసులు దృష్టి సారించి నేరాలకు కేంద్రాలుగా మారుతున్న అసాంఘిక శక్తుల అడ్డాలపై కొరడా ఝుళిపించి ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుకొంటున్నారు.

**పోలీస్ నిఘా ఎక్కడ ..?**

విశాఖ నగరంలో దాదాపు అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలలో నేరాలు జరిగే ఆస్కారమైన అడ్డాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని కేంద్రాలుగా చేసుకొని రౌడీలు ,నేరస్థులు ,ఆకతాయిలు ,ఈవ్ టీజర్లు ,డ్రగిస్టులు పెట్రిగిపోతున్నారని తెలుస్తుంది . పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్వతంత్ర నగర్,కరెంట్ ఆఫీస్ రోడ్డు ,శివశక్తి నగర్ రోడ్డు , కొమ్మాది డౌన్ ,ఓజోన్ వ్యాలీ రోడ్డు ,సేవా నగర్,లా కళాశాల నుండి పనోరమా హిల్స్ కు వెళ్లే రోడ్డు అడ్డాగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలుస్తుంది. కొందరు బహిరంగ మద్యపానం చేస్తూ హడావిడి చేయడం అక్కడ నిత్యకృత్యమని స్థానికులు అంటున్నారు. కొందరు నేరస్తులు ,ఆకతాయిలు రోడ్లు ,పార్కులలో తప్పతాగుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నా పట్టించుకొనే నాధుడే లేడనీ స్థానికులు వాపోతున్నారు .ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో చినగదిలి ,ముసర్లోవ ,ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్,గాంధీ నగర్ ఏరియా లలో ఈ తరహా అడ్డాలు ఉన్నాయని తెలుస్తుంది . ఇకపోతే టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అల్లిపురం,కొబ్బరితోట ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పందిమెట్ట ,కుమ్మరివీధి ,వార్డ్ బాయ్ లైన్ ,ఏనుగుల వీడి ,దండుబాజార్ ,వెలంపేట ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు సమాచారం . అలాగే టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొబ్బరితోట ,అల్లిపురం ,చాకలిపేట ,బొక్కు పార్కు ప్రాంతాలలోనూ త్రీ టౌన్ పరిధిలో ఏయూ గ్రౌండ్స్ ,మానసిక ఆసుపత్రి ఏరియా ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు తెలుస్తుంది . ఇకపోతే ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెహ్రూ బజార్ ,శంకరమఠం ,రైల్వే న్యూ కోలని ,దొండపర్తి ప్రాంతాలలో నేరస్తులు అడ్డాలుగా రెచ్చిపోతున్నట్టు తెలుస్తుంది . అదే విదంగా ఫిఫ్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బర్మా క్యాంప్ ,ఎన్జీవోస్ కోలనీ ,మాధవధార కొండ ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు సమాచారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెల్లి వీధి ,ఎవిఎన్ కళాశాల డౌన్ ,లక్ష్మీ టాకీస్ ,మూడు చిలకల ఏరియా ,కొత్త రోడ్ ,కోట వీధి ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు తెలుస్తుంది . అలాగే గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇందిరా నగర్ ,కొత్తపాలెం ,సింహాచలం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,గోపాలపట్నం స్మశాన వాటిక పరిసర ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నట్టు తెలుస్తుంది.. ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కరసా స్మశాన వాటిక ,ఎన్ .ఏ .డి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ క్రింద గంజాయి బ్యాచ్ తో పాటుగా మందుబాబులు హడావిడి చేస్తుంటారని తెలుస్తుంది.. అలాగే పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిదిలో నరవ వాటర్ డ్యామ్ ప్రాంతాల్లో నిత్యం మందుబాబులు ,గంజాయి బ్యాచ్ హడావిడి చేస్తుంటారని తెలుస్తుంది .. అలాగే గాజువాక పోలీస్ స్టేషన్ పరిదిలో గాజువాక హాయ్ స్కూల్ రోడ్డు అలాగే స్మశాన వాటిక రోడ్డు ,కణితి రోడ్డు ,వంటిల్లు జంక్షన్ ,పోర్ట్ ప్రాంగణంలోని కొన్ని రోడ్లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరుగుతున్నట్టు తెలుస్తుంది .. అలాగే దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిదిలో మంగళపాలెం జేఎన్ఎన్యుఆర్ఎం కాలనీ కూర్మన్నపాలెం నుండి దువ్వాడ రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డులో అసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నట్టు తెలుస్తుంది. న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెదగంట్యాడ ,గంగవరం ,సమతా నగర్ ప్రాంతాలు అడ్డాలుగా చేసుకొని రెచ్చిపోతున్నట్టు సమాచారం . ఇంకా మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జనతా కాలనీ ,పారిశ్రామిక ప్రాంతాల్లో నిత్యం మందుబాబులు ,గంజాయి బ్యాచ్ హడావిడి చేస్తుంటారని తెలుస్తుంది .అలాగే భీమిలి,ఆనందపురం ,పద్మనాభం పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా నేరస్తులు ,మందుబాబులు ,గంజాయి బ్యాచ్ లు కొన్ని అడ్డాలు ఏర్పాటు చేసుకొని పెట్రేగిపోతున్నట్టు తెలుస్తుంది.

**లైట్ గా తీసుకొంటున్న పోలీసులు ..!**

విశాఖలో రౌడీ కార్యకలాపాలతో శాంతిభద్రతలను నాశనం చేసే వారు , నిత్యం బహిరంగ మద్యం ,గంజాయి ,జూద క్రీడలను నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు ,మత్తులో జోగుతూ నేరాలకు ఒడిగడ్డి దర్జాగా సంచరించే వారు గ్రూపులుగా మారి మహిళలను టీజ్ చేసే వారిపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . కానీ ఆ విధంగా పోలీసుల చర్యలు లేకపోవడంతో అసాంఘిక శక్తులు పెట్రిగిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . నేరాలు జరగడానికి ఆస్కారంగా నిలుస్తున్న అడ్డాలపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు . లైట్ గా తీసుకొని వదిలేసి తర్వాత జరిగే నేరాలకు బాధ్యులు కావొద్దని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తూ పోలీసులను కోరుకొంటున్నారు

## విద్యాశాఖలో బదిలీలు పారదర్శకం మంత్రి లోకేష్ ఘనతే : శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ




అనకాపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించిన ఘనత విద్యాశాఖ మంత్రి లోకేష్ కే దక్కుతుందని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రప్రదమంగా ఉపాధ్యాయుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామని అటు తల్లుల ఖాతాలో తల్లికి వందనంతో పాటు ప్రతి చర్య పారదర్శకంగా కూటమి ప్రభుత్వం అమలు పరిచిన ఘనత లోకేష్ కే దక్కుతుందని నాగ జగదీష్ అన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో సుమారు 2200 మందికి స్థానచలనం కలిగిందని, ఇందులో గ్రేట్ టు హెచ్‌ఎంలు, డ్రిల్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు వెరసి మొత్తం 2200 మందికి బదిలీలు జరిగాయని అన్నారు. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి కాంద్రేగుల సత్యనారాయణ ఇరువురు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ నాడు బదిలీల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయని చాలామంది నష్టపోయారని, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్ సిఫార్సు లేఖలు ప్రామాణికంగా తీసుకుని అవినీతికి పాల్పడి బదిలీలు చేసి ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని అన్నారు. టీచర్లు బదిలీల్లో ఇంగ్లీష్ టీచర్లు 272 మంది మ్యాథమెటిక్స్ టీచర్స్ 270, ఫిజిక్స్ టీచర్స్ 200, సోషల్ టీచర్స్ 220, తెలుగు టీచర్స్ 170, హిందీ టీచర్స్ 170, ఎన్ఎస్ టీటర్లు 170 మంది బదిలీలు అయ్యారని, అన్యాయంగా బదిలీ అయ్యి మన్యానికి పంపించిన టీచర్లను మైదానానికి తీసుకువచ్చిన ఘనత లోకేష్ కే దక్కుతుందని అన్నారు.

## మంచినీటి కుళాయికి వచ్చిన కష్టాలు...



ఎలమంచిలి జూన్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని పాత జాతీయ రహదారి పక్కన గల యాతపేట కాలనీవాసులకు మంచినీటిని అందించే మంచినీటి కులాయి భవన నిర్మాణదారులు ఇసుక వేయడంతో మంచినీటిని పట్టుకోవడానికి ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ మున్సిపాలిటీ అధికారులు కానీ భవన నిర్మాణదారులు నిర్మాణానికి సంబంధించిన నిర్మాణ సామాగ్రి ఇష్టం వచ్చిన రీతిలో వేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో వారిని అడ్డుకునేవారు లేకపోవడంతో ఇష్టానుసారం రీతిలో వివరిస్తున్నారు. భవన నిర్మాణదారులు నిర్మాణ సామాగ్రిని ఎవరికి ఇబ్బంది లేకుండా వేసుకోవాలి. కానీ మునిసిపాలిటీ వారు ప్రతిరోజు మంచినీటిని కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న వీధి కులాయిల వద్ద ఇలా ఇసుకను వేస్తే ఎలా మంచినీటిని పట్టుకుంటామని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మంచినీటి కుళాయిల వద్ద సరి అయిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఏటికొప్పాక, బయ్యవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

### అన్నదాత సుఖీభవ విధివిధానాలు..



ఎలమంచిలి జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఏటికొప్పాక, బయ్యవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులకి అన్నదాత సుఖీభవ విధివిధానాలు ఈ కేవైసీ పెండింగ్లో ఉన్న రైతులు వివరాలను తెలిపారు. లిస్టులో పేర్లు లేని వారు వ్యవసాయ అధికారి కార్యాలయంలో లేదా రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని, రాబోయే ఖరీఫ్ సీజన్లో విత్తనాల ప్రాముఖ్యత, సుడోమోనస్ , ఫ్లోరోసిన్స్, ద్వారా వరి విత్తనాలు శుద్ధి రైతులకు వ్యవసాయ అధికారులు వివరించారు. మట్టి నమూనా సేకరించి రైతులకు కార్డులు ఇచ్చి వాటి వినియోగం తెలిపేలా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి మోహనరావు పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రీనా, సుగంధి,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ తల్లికి వందనం అమలు చెయ్యాలి: ఏఐటియుసి..




ఎలమంచిలి, జూన్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళ వారం జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్, అవుట్సోర్సింగ్ ఇంజనీరింగ్ వాటర్ వర్కర్స్ శానిటేషన్ తదితర రంగాల కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నటువంటి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ తల్లికి వందనం అమ్మలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సూరిబాబు, సోంబాబు, కన్నాడ రవిచంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## డిజి లక్ష్మి, సిఎస్‌సి సేవలపై శిక్షణ కార్యక్రమం..



ఎలమంచిలి, జూన్ 17, ప్రభాతవార్త

మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో గల మెప్మా కార్యాలయంలో డిజిటల్ లక్ష్మిలకు సిఎస్‌సి సేవలపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 38 మంది డిజి లక్ష్మీలకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ సేవలు ఆధార్, రేషన్ కార్డులు, ఇన్సూరెన్సులు, బ్యాంకు డిపాజిట్లు, బస్సు, రైల్వే టికెట్ స్ మొదలగు కామన్ సర్వీస్ సెంటర్ అందించే సేవలను ఈ డి జిలక్ష్మి ద్వారా అందించడం జరుగుతుందని, ఎస్ హెచ్ జి గ్రూపులోని డిగ్రీ చదువుకున్న మహిళలను ఒక ఏరియాకు ఒక మెంబర్ చొప్పున మొత్తం ఎలమంచిలిలో 38 మంది సమాచారం చేసుకున్నారని ఈ త్వరలో వీరి ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని సీఎం ఎం.చెల్వవతి తెలిపారు. డిజి లక్ష్మీలకు కంప్యూటర్ ఇతర సామాగ్రి నిమిత్తం రెండు లక్షల వరకు బ్యాంకు రుణం పొందవచ్చునని, ప్రతి సర్వీసు నిర్దేశిత రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈడి జి.లక్ష్మీ శిక్షణ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నుండి వచ్చిన పర్యవేక్షణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ సి కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, సిఎల్ఆర్ పి.కృష్ణవేణి, సత్య, సిఈఓ రమణ, టీఎల్ఎఫ్ఆర్ పి.ఉమా పాల్గొన్నారు.


## ప్రోటోకాల్ యోగాపై విద్యార్థులకు శిక్షణ



నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

ఈనెల 21న అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా తలపెట్టిన యోగా కార్యక్రమం విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి సీతారామ రాజు తెలిపారు. మంగళవారం ఆయన ఆదేశాలమేరకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రోటోకాల్ యోగాపై విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. పాఠశాలలు, కళాశాలలతో పాటు సచివాలయాల సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది దీనిలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలన్నారు. అందరూ యోగా యాప్ లో తమ పేర్లను నమోదుచేసుకోవాలన్నారు పాఠశాలల్లో యోగా కార్యక్రమాలను ఫొటోలతో అప్‌లోడ్ చేయాలన్నారు. మంగళవారం ఆయన ఆదేశాలమేరకు స్థానిక పెదబోడుగల్లం హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనీ ఎస్.వి.ఎస్ ఆచార్యులు యోగా తరగతులను నిర్వహించి అవగాహన కల్పించారు. యోగా వలన ఉపయోగాలను ఆచార్యులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ ఆసక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించుకున్నారు. వృక్షాసనం, తాడాసనం, ఉష్ట్రాసనం,భుజంగాసనం, శలభాసనం వంటి ఆసనాలను ఆచార్యులు నేర్పించారు. మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, యోగా ఆయుష్ విభాగం సిబ్బంది దవరశింగి రాంబాబు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.జయశ్రీ,ఉపాధ్యాయులు ఫాల్గుణ రావు, కుమారి, పద్మావతి, నాగేశ్వరరావు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో అధిక ధరలకే ఎరువులు



అనకాపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

రైతులకు సకాలంలో ప్రభుత్వం ఎరువులు అందించ లేకపోతుందని, బయట మార్కెట్లో విపరీతమైన ధర కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ అరకు పార్లమెంటు పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మంగళవారం మునగపాక మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో ఎరువులు అందడం లేదని, వైసీపీ హయాంలో రైతులు ఈ విధమైన ఇబ్బందులు ఎదుర్కోలేదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు సరైన సమయంలో ఎరువులు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు బయట మార్కెట్లో విచ్చలవిడిగా ఎరువులు అమ్ముతున్నారని, అధిక ధరలతో బయట మార్కెట్లో 330 నుండి 350 వరకు అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం సహకార సంఘాల్లో రైతు భరోసా కేంద్రంలో 272 కే ఇస్తుంటే బయట మార్కెట్లో అధిక ధరలతో రైతన్నలు తీవ్రమైన ఇబ్బంది గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం అగనంపూడి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పి.ఉషా



అగనంపూడి, జూన్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 85 వార్డు అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించడం జరిగినది. డా.పి.ఉష మాట్లాడుతూ నేటి యుగములో విద్య వ్యాపార సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ తమ విధి నిర్వహణలో బిజీగా ఉంటూ శరీర ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారు కావున యోగాన్ని నిత్య దినచర్యలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మౌంట్ అబు నుండి విచ్చేసిన బి కే దిల్ రాజ్ మాట్లాడుతూ యోగ అనేది భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు లాంటిది దానిని మళ్లీ ప్రపంచ దేశాలలో చాటి చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అందరం కృతజ్ఞతలు చెప్పాలి ఇది విస్తృతంగా 185 దేశాలలో ఆచరిస్తున్నారని అన్నారు. 85వ వార్డు ఇన్చార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, 85వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దేశెంద్ర మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఎంతో నమ్మకంతో ఇంటర్నేషనల్ యోగ డే విశాఖపట్నంలో పెట్టాలని చెప్పిన మేరకు చంద్రబాబు నాయుడు కూటమి నాయకుల్ని సమాయత్తం చేస్తూ ఎంతో ప్రతిష్టాకరంగా ఈనెల 21న విశాఖపట్నంలో జరిగే యోగ డే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అగనంపూడి ఏరియా ఆసుపత్రి ప్రప్రదమా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డి.రవి రాజు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ విశాఖ జిల్లా బ్రహ్మకుమారి కోఆర్డినేటర్ సోమేశ్వరి అక్కయ్య విశాఖ లైన్స్ క్లబ్ చైర్పర్సన్ కడిమి హనుమంతరావు అగనంపూడి బిజెపి అధ్యక్షులు కోసూరి తాతారావు డాక్టర్ గోపాలకృష్ణ నర్సింగ్ సూపర్డెంట్ హేమ లక్ష్మి స్థానిక టిడిపి నాయకులు విందుల రాజు, కొర్రయి జగదీష్, ముచ్చ అప్పలరాజు, డొక్కా రమేష్, బండారు చందు రమేష్, మాడిసి వెంకట్రావు, టిడిపి మహిళా నాయకురాలు సత్యవతి అన్నపూర్ణ పద్మ, నర్సింగ్ స్టాప్ ల్యాబ్ ఐసిటిసి ఉద్యోగులు పాల్గొన్నారు.బ్రహ్మకుమారిస్ రామకోటి రాము కోటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆసానాలు, మెడిటేషన్‌పై శిక్షణ ఇవ్వడం జరిగినది.

## నేటి నుండి ప్రతి బుధవారం ఎలమంచిలిలో నియోజకవర్గ జనవాని కార్యక్రమం..



ఎలమంచిలి, జూన్ 17, ప్రభాతవార్త

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రతి బుధవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రతి మండలంలోని ప్రతి బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నేటి నుండి బుధవారం నుండి నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజలు ఎలమంచిలి పట్టణంలోని జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కార్యాలయంలో జనవాణి నిర్వహిస్తున్నట్లు సుందరపు విజయ్ కుమార్ తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ గమనించి తమ సమస్యలపై ఫిర్యాదులు ఇవ్వదలచిన వారు ఎలమంచిలి జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లోని ఎమ్మెల్యే కార్యాలయానికి రావాలని కోరారు.

## ఉపాధ్యాయులు ర్యాలీ.!



నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వి.బాలాజీ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వై.వి.రమణ, ఎం.ఎన్, బి.వి.ప్రసాద్, ఎన్.సాంబ శివ, ఉపాధ్యాయ సిబ్బంది అందరూ కలిసి విద్యార్థులతో కలసి ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లల చేర్పించాలంటూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ గ్రామంలో బడి ఈడు పిల్లలందర్నీ బడికి పంపాలని, పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని, తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కోరారు. సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు వై.వి. రమణ మాట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నందున అందరూ హాజరు కావాలని, పాఠశాలకి పిల్లలని పంపాలని కోరారు. 8వ తరగతికి కోసం ఉచిత తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు.

## ఎలమంచిలిలో కానరాన్ని ప్లాస్టిక్ నిషేధం..

### ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు.. మొదట్లో కఠినంగా వ్యవహరించిన అధికారులు..



ఎలమంచిలి, జూన్ 17, ప్రభాతవార్త

మునిసిపాలిటీ పరిధిలోని ప్లాస్టిక్ కవర్లో నిషేధాన్ని గతంలో మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని స్వయంగా ప్రభుత్వ ప్రకటించిన తరువాత ఎలమంచిలి పట్టణంలోని ప్లాస్టిక్ కవర్లు నిషేధాన్ని అధికారులు కొద్ది రోజులపాటు కఠినంగా వ్యవహరించి, తరువాత వాటి మీద దృష్టి పెట్టకపోవడంతో కవర్లు వాడకం తిరిగి సాధారణ స్థితికి చేరుకుంది. ఎక్కడపడితే అక్కడ ఏ షాపులోనైనా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు దర్శనమిస్తున్నాయి. మరి ప్రభుత్వ అధికారులు మొదట్లో ఉన్న శ్రద్ధ తర్వాతే ఎందుకు దృష్టి పెట్టడం లేదని, చూసి చూడనట్టు ఎందుకు వివరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొదట్లో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై జరిమాణాలు కూడా విధించారు. తరువాత కనీసం తమ ముందే ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్న చూసి చూడనట్లు ఎందుకు వివరిస్తున్నారు అన్నది ప్రశ్న అధికంగా మారింది. ఇకనైనా ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరంలో నిర్వహించిన పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



పాయకరావుపేట రూరల్, జూన్ 17, ప్రభాతవార్త

6వ ఆంధ్రా ఎన్‌సిసి నావెల్ యూనిట్ వారిచే సూరం పాలెంలో ఈ నెల 8 నుండి 17 వరకు జరిగిన వార్షిక శిక్షణా శిబిరంలో నిర్వహించిన పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు (ఎల్.సాయి భువనేష్, డి.కృష్ణ సాయితేజ, బి.నరసింహ, కె.కవివర్ధన్, ఎ.చంద్రశేఖర్, టి.రామ్ మణికంఠ) తమ ప్రతిభను ప్రదర్శించి వాలీ బాల్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. క్యాంప్ కమాండెంట్ కల్నల్ అజయ్ యాదవ్, గ్రూప్ కమాండర్ రితిన్ మోహన్ అగర్వాల్, ఎస్ఎం గోవిందరావు నాయకత్వంలో నిర్వహించిన శిబిరానికి 10 జూనియర్ డివిజన్, జూనియర్ వింగ్, 7 సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్‌లకు చెందిన 478 మంది క్యాడెట్లు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్‌వి కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

## శభాష్ శివ దత్.. అభినందించిన మంత్రి "లోకేష్" .!

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త





విశాఖ జిల్లాలో ఈనెల 21న జరిగే భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే జాతీయ యోగ డే కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంలో ఆప్యాయతగా శివదత్‌ను లోకేష్ దగ్గరికి తీసుకొని కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విషయంలో కష్టపడుతున్నావని అభినందిస్తూ శభాష్ శివ దత్ అంటూ దగ్గరకు తీసుకున్నారు. ఆ సందర్భంలో పలు రాజకీయపరమైన అంశాలు పాయకరావుపేట నియోజక వర్గానికి సంబంధించిన పలు విషయాలు వాలంటీర్ల ఏర్పాటు విషయం తీసుకున్న బాధ్యతలపై మాట్లాడారు. ఈ సందర్భంగా శివ దత్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు కూటమిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ లాంటి వారితో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏ బాధ్యతలు అయితే అప్పచెప్పారు. ఆ బాధ్యతలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## కోరాడ గ్రామ ప్రాధమిక పాఠశాలలో దువ్వపేట పాఠశాలను విలీనం చేయవద్దు

పద్మనాభం, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలో దువ్వపేట గ్రామ ప్రాధమిక పాఠశాలను కోరాడగ్రామ ప్రాధమిక పాఠశాలలో విలీనం చేయవద్దని పాఠశాల ఎస్ఎంసి కమిటి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఎండిఒ విజయ కుమార్, ఎంఈఒ పి.రమణకి వినతిపత్రంను అందజేసారు. తమ గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న కోరాడ పాఠశాలకి పుస్తకాల తో బరువున్న బ్యాగులతో పిల్లలు వెళ్లలేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఎస్ఎమసి కార్యవర్గం తీర్మానం లేకుండా కోరాడ పాఠశాలలో అధికారులు విలీనం చేయడం తగదని వారు తీవ్రస్థాయిలో విద్యాశాఖ అధికారులపై మండిపడ్డారు. కోరాడ పాఠశాలలో విలీనం చేస్తే సహించేదిలేదని వారు హెచ్చిరించారు.

## చెరువులో భూమిని కాపాడుటకు కోసం గ్రామస్తులు పోరాటం...

### మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలు.. ఈ భూమి విలువ 20 కోట్లు పైనే,.




ఎలమంచిలి, జూన్ 17, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని పెద్దపల్లి, మంత్రిపాలెం, పెద్ద గొల్లల పాలెం గ్రామాలు సుమారు పదివేల జనాభా కలిగి ఉన్న ఈ గ్రామాలకు సంబంధించిన ఎర్రవరం రెవెన్యూ కి చెందిన ప్రభుత్వ రెవెన్యూ రికార్డులు ప్రకారం చెరువు ఉన్నది. ఈ గ్రామాల పూర్వీకుల నుండి చెరువు నీటిని గ్రామాల రైతులు వ్యవసాయమునకు వాడేవారు, మరికొద్ది స్థలములో గ్రామాలకు చెందిన యువకులు ఆట స్థలముగా ఉపయోగించుకునేవారు. ప్రభుత్వం మారిన తర్వాత ఈ భూమిని జిరాయితి భూమిగా మార్చారని దీనివల్ల మూడు గ్రామాల ప్రజలు రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొని ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని రాజకీయ నాయకులు అధికారులు తక్షణం స్పందించి ఈ భూమిని కాపాడాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు గ్రామాల ప్రజలు ప్లే కార్డులతోభూమిని కాపాడాలంటూ ప్రదర్శన నిర్వహించారు. ఈ భూమి విలువ సుమారు 20 కోట్లు పైనే ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి బొద్దపు శ్రీనివాసరావు (రమణ), దాసరి కుమార్, కోడిగుడ్ల రమణ, వెంకటస్వామి, బొద్ధపు కృష్ణ, నాని, రాజకీయ పార్టీకి చెందిన నాయకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేయాలి: బోడపాటి

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



అత్యంత ప్రతిష్టాత్మంగా భారత ప్రధాని మోదీ పాల్గొనే జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో లక్షలాదిమందిగా ప్రజలను పాల్గొనేటట్లు చేసే విషయంలో జన సైనికులు సైనికులు లాగా పని చేయాలని గాజువాక అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బోడపాటి శివ దత్ పిలుపు నిచ్చారు. మంగళవారం నియోజకవర్గంలో కూటమి నాయకులతో, ప్రభుత్వ అధికారులతో, ప్రజలతో సమావేశమైన కో-ఆర్డినేటర్ శివదత్ బోడపాటి మాట్లాడారు. ఈ నెల 21న 5 లక్షల మందితో ప్రపంచ రికార్డ్ స్థాయిలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం గురించి వివరిస్తూ, యోగ ప్రాధాన్యత గురించి వివరించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మనమంతా ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని చెబుతూ జనసైనికులు, ఎంపికైన వాలంటీర్లు ఎటువంటి బాధ్యతలు నిర్వహించాలి అనేది చర్చించారు.

## కోన తాతారావు కలిసిన బోడపాటి



నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు కోన తాతారావును జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, గాజువాక అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బోడపాటి శివ దత్ మంగళవారం మర్యాద పూర్వకంగా గాజువాకలో కలిశారు. ఆ సందర్భంగా జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచించిన సూచనలు, కార్యక్రమం విజయవంతంపై మాట్లాడారు. ఆయనతోపాటు నక్కపల్లికి చెందిన రాజు కలిశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాసనాలపై శిక్షణ

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీడీవో సీతా రామరాజు, ఆయుష్ డా.కే.రఘు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం యోగా గురువు దవరసింగి రాంబాబుయోగాంధ్ర ప్రోటోకాల్ ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులంతా జూన్ 21న విశాఖ కేంద్రంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమం లో అధ్యాపకులు భీమసేన, కోటేశ్వరరావు, సతీష్, బండయ్య, సత్తిబాబు పాల్గొన్నారు.



## కసింకోట పశు వైద్యాధికారిగా చైతన్య మణి బాధ్యతలు స్వీకరణ

కసింకోట, జూన్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోట పశు వైద్య అధికారిగా డాక్టర్ చైతన్యమని బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఆమె మండలంలోని నర్సింగపల్లి పశు వైద్యాధికారిగా పనిచేసీ బదిలీలు ప్రక్రియలో కసింకోటకు బదిలీపై వచ్చారు.

## నరసింగపల్లి పశు వైద్య అధికారిగా ఆల్ఫాన్సా జార్జ్ బాధ్యతలు స్వీకరణ



కసింకోట, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని నర్సింగపల్లి పశు వైద్య అధికారిగా డాక్టర్ ఆల్ఫాన్సా జార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇంతవరకు మండల కేంద్రమైన కసింకోట పశు వైద్యాధికారిగా సేవలందించారు. బదిలీలు ప్రక్రియలో భాగంగా ఆల్ఫాన్సా జార్జ్ కసింకోట నుండి నర్సంగపల్లికి బదిలీపై వెళ్లారు.

## తాళ్లపాలెం గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి




కసింకోట, జూన్ 17, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాలెం గ్రంథాలయాన్ని అనకాపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో గల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని డిపాజిట్ సభ్యులను ఎక్కువ మందిని చేర్పించాలని గ్రంథాలయ అధికారికి సూచించారు. అనంతరం ఇటీవల వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతో తాళ్లపాలెం గ్రంథాలయ అధికారి కే. జగన్నాధ రావు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా మండలంలో ఇద్దరికీ అవకాశం

మాకవరపాలెం, జూన్ 17, ప్రభాతవార్త





నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గమిరెడ్డి వెం కటరమణతో కలిపి 20 మంది డైరెక్టర్లతో నియామకం జరిగింది. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా మాకవరపాలెం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు టిడిపి మండల ప్రచార కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరమణ, పాపయ్యపాలెం మాజీ ఎంపీ టీసీ సభ్యురాలు వబ్బలరెడ్డి సుబ్బలక్ష్మి నియామకమయ్యారు. ప్రతి ష్టాత్మక నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీలో మాకవరపాలెం మండలానికి చెందిన సీనియర్లకు అవకా శం దక్కడంతో టిడిపి నాయకులు హర్షం వ్యక్తపరిచారు. మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎంపికైన యర్రంశెట్టి వెంకటరమణ జి.వెంకటాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ భర్తగా, రాజకీయ పరిజ్ఞానం ఉన్న సీనియర్ నాయకులుగా మంచి గుర్తింపు ఉంది. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కాపు సామాజిక వర్గానికి చెందిన వెంకట రమణ, వెలమ సామాజి వర్గానికి చెందిన సుబ్బలక్ష్మి నియామకం పట్ల స్పీకర్ అయ్యన్న పాత్రుడు సీనియర్లకు సముచిత స్థానం కల్పించినట్లు అయింది. పాపయ్యపాలెం టిడిపి సీనియర్ నాయకులు వబ్బలరెడ్డి వరహాల బాబు సతీమణి అయిన సుబ్బలక్ష్మికి మార్కెట్ కమిటీలో చోటు లభించడం పట్ల ఆప్రాంత టిడిపి నాయకులు ఆనందం వ్యక్తపరిస్తున్నారు. నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గౌరవ ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తమను గుర్తించి కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా పని చేస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ సభ్యులుగా నియామకమైన వెంకటరమణ, సుబ్బలక్ష్మిలను మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి వెంకటరమణ అభినందించారు.

## డిపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన కె.బి.ఎం.సింగ్

పాడేరు, జూన్17, ప్రభాతవార్త



జిల్లా పౌర సంబంధాల అధికారిగా కె.బాలామాన్ సింగ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిపిఆర్ఓ విధులు నిర్వహిస్తున్న పి.గోవిందరాజులును సాధారణ బదిలీలలో భాగంగా శ్రీకాకుళం డిపిఆర్ ఓగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈమేరకు ఆయన మంగళ వారం విధుల నుండి రిలీవ్ అయ్యారు. గోవిందరాజులకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న డిపిఆర్ ఓ గోవిందరాజులు మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలలో సహకారం అందించిన అధికారులకు, పాత్రికేయులకు ధన్యావాదాలు తెలియ జేసారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో సేవలందించడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌర సంబంధాల అధికారి పి.రాములు, సీనియర్ సహాయకులు పి.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు కె.సంధ్యారాణి, వరలక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా ఆంధ్రాపై అవగాహన

పాడేరు, జూన్18, ప్రభాతవార్త



జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్' మహిళా సాధికారిక శాఖ, కళాశాల ఆక్యుఎసి వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కళాశాల సిబ్బందికి కళాశాల అధ్యాపకేత్ర సిబ్బందికి ముందుగా యోగా ఆంధ్రాపై అవగాహన కల్పిస్తూ కళాశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు కళాశాల సిబ్బంది అధ్యాపకేతుల సిబ్బందిచే యోగాసనాలు వేయించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టబ్బాయి మాట్లాడుతూ యోగా అనేది సున్నితమైన వ్యాయామం శ్వాస నియంత్రణ, ధ్యానంతో కూడిన పురాతన అభ్యాసం యోగా అన్నారు. 860 మందిచే రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంను కళాశాల ఆవరణలో సుమారు 1000 మందిచే యోగాసనాలు వేయిస్తామని అయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని ఈ నెల 18వ తేదీ(బుధవారం) కళాశాల విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులు మోదమాంబ హైస్కూల్ విద్యార్థులు అక్షర స్కూల్ విద్యార్థులు అందరూ సుమారు 1000 మందితో యోగా ఆంధ్రాపై అవగాహన ర్యాలీని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్.రసూల్, ఐక్య సి కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది, అధ్యాపకేత్ర సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.వి.రమేష్‌బాబు, డా.జానకిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగతోని సంపూర్ణ ఆరోగ్యం : ఎంపీడీవో ప్రేమ్ సాగర్

డుంబ్రిగుడ రూరల్, జూన్ 17, ప్రభాతవార్త



యోగ మానవునికి ఎంతో అవస యోగ మానవునికి ఎంతో అవసరమని, యోగతో మానసిక ఉల్లాసమని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జల విహారిలో యోగాంధ్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగతో అనేక ఉపయోగాలు ఉంటాయన్నారు. మానవ శరీరంలో ప్రతి భాగానికి సంబంధించి యోగ ద్వారా అనేక భంగిమలు ఉంటాయన్నారు. యోగ మానవునికి ఎంతో అవసరం అన్నారు. యోగతో శరీరం దృఢత్వంతో పాటు అందాన్ని కూడా ఇస్తుందన్నారు. ప్రతిరోజు తెల్లవారు జామున యోగ చేయటం వల్ల ప్రతి మనిషికి ప్రశాంతత కలగజేస్తుందని చెప్పారు. యోగ ద్వారా జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, మాజీ అధ్యక్షులు సుబ్బారావు, మండల నాయకులు, వివిధ శాఖ అధికారులు, చాపరాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో ప్రేమ్ సాగర్

డుంబ్రిగుడరూరల్, జూన్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధిశాఖ అధికారి ప్రేమ్‌సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మండల ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అన్నారు. ఈ సమావేశానికి మండల ఎంపిటిసిలు, సర్పంచులు ఆయా శాఖ అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన సూచించారు.

## జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలి..

### మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలి.. దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీ.కే.హిమబిందు

చింతపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో జ్వర బాధితులు కచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం మాదిగమల్లు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 97 మందికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐదుగురు జ్వర బాధితులకు రక్త పరీక్షను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వరం బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో అపెడమిక్ సీజన్ ప్రారంభం కావడం వల్ల గ్రామాల్లో జ్వరాలు, అతిసారా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. గిరిజనులకు వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. జ్వరాలపై నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. జ్వర బాధితులు రక్త పరీక్ష చేయించుకోవడం వల్ల సకాలంలో వ్యాధిని గుర్తించవచ్చునని ఆమె తెలిపారు. ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో దోమల మందు పిచికారి జరుగుతుందని, ప్రతి గిరిజన కుటుంబం గృహంలో ఏసీఎం ఐదు శాతం మందుని పిచికారి చేసుకోవాలన్నారు. దోమల మందు రంగు, వాసన ఉండదని, కేవలం దోమలపైనే మాత్రమే ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. గ్రామాల్లో గృహాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఆదివాసీలు పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలని తెలిపారు. గర్భిణీలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకొని ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలి అన్నారు. శిశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లోవ కుమారి, ఏఎన్ఎమ్ సీతమ్మ పాల్గొన్నారు.

## 30 తేదీ వరకే ప్రభుత్వ కళాశాల ప్రవేశ గడువు : ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈ.ఈశ్వరప్రసాద్


రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశానికి ఈ నెల 30 తేదీ వరకే గడువు ఉందని ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఈపూరి ఈశ్వరప్రసాద్ తెలిపారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎం.పి.సి, బై.పి.సి, సి.ఇ.సి, హెచ్.ఇ.సి గ్రూపులు ఉన్నాయని అన్నారు. ఒక్కొ గ్రూపుకు 44 సీట్లు ఉన్నాయని వెల్లడించారు. ఒకేషనల్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఉందని, 30 సీట్లు ఉన్నట్లు వివరించారు. కళాశాలలో చేర గోరే విద్యార్థినీ, విద్యార్థులు టి.సి, స్టడీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, స్టూడెంట్ తల్లిదండ్రులు ఆధార్ కార్డులు జిరాక్స్ కాపీలు, కులధ్రువపత్రం, ఆధాయ ధ్రువపత్రం, తల్లి బ్యాంకు ఖాతాల జిరాక్స్ కాపీలు స్టూడెంట్ రెండు పాస్ ఫోటోలను తీసుకొని రావాలన్నారు. ఈకార్యక్రమంలో లెక్చలర్లు అప్పన్నబాబు, గోపలకృష్ణ, సుబ్బారావు, శివప్రసాద్, సుబ్రమణ్యం, ప్రేమ్ కుమార్, ఎం.వెంకటరమణ, పి.వెంకటరమణ, వెంకటరమణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : ఎం.ఇ.ఓ.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు పాఠశాల సమయపాలనను ఖచ్చితంగా పాటించాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి-2 టి.సూరయ్య రెడ్డి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి విద్యా శాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు సమావేశం జరిగింది. ఎం.ఇ.ఓ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులను చేర్చుకొనుట, పాఠశాల పరిశుభ్రత, ఆయా హాజరు నమోదు చేయుట. పాఠశాల ఎండీఎం మెనూ ప్రకారం నిర్వహించాలన్నారు. మెనూ ఫోటోలు ఆన్లైన్ చేయుట. రైసు, గుడ్లు, చిక్కీలు, రాగి పౌడర్ సంబంధించి ఇండెంట్ సమయానికి ఆన్లైన్ చేయాలని సూచించారు. పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థులతో వర్క్ బుక్‌లను పూర్తి చేయించాలని అన్నారు. సిలబస్ ప్రకారం పాఠ్యబోధన చేయుట, ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ ప్రతిరోజు టీచర్ డైరీ రాయాలన్నారు. పాఠశాల సమయంలో ఉపాధ్యాయులు పాఠశాలలోనే ఉండాల న్నారు. పాఠశాల రిజిస్టర్లు అన్ని అప్డేట్‌గా ఉండాలని వెల్లడించారు. యోగేంద్ర కార్యక్రమంలో విద్యార్థులను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. విద్యా కానుక కిట్లను విద్యార్థులతో సక్రమంగా వినియోగించే విధంగా చేయాలని వివరించారు. ఎం.ఇ.ఓ.2 టి.సూరయ్య రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.ఆదిలక్ష్మి, విక్టోరియా ప్రమీలారాణి, శ్రీధర్, రమేష్‌బాబు, రాజ్ దినకర్, సిఆర్పీలు శ్రీనివాస్, మంగరాజు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, విష్ణువర్ధన్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## ముగ్గురు సచివాలయ ఏ.ఎన్.ఎంలకు పదోన్నతులు

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జడ్డంగి పి.హెచ్.సిల పరిధిలో పని చేస్తున్న ముగ్గురు సచివాలయ ఏ.ఎన్.ఎం. గ్రేడ్.. 3 నుండి సబ్ సెంటర్ ఎంపిహెచ్ఏ (ఫిమెల్)గా పదోన్నతులను పొందారు. 15న కాకినాడ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద జరిగిన కౌన్సిలింగ్‌లో పదోన్నతులు వచ్చాయి. శరభవారం సచివాలయ ఏ.ఎన్.ఎం గుమ్మడి సత్యవతి బడదనాంపల్లికి వచ్చారు. అమినాబాద్ సచివాలయ ఏ.ఎన్.ఎం దబ్బా మల్లేశ్వరి దుప్పిలిపాలెం, చెరుకుంపాలెం సచివాలయ ఏ.ఎన్.ఎం కొరకూటి లక్ష్మి చికిలింత సబ్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. అధికారికంగా బదిలీ ఆదేశాలు అందాల్సి ఉంది.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అరకు రూరల్, జూన్ 17, ప్రభాతవార్త

అరుకు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ పనులు చేపడుతున్నామని, ఈ నైపద్యంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పాడేరు ఏపీ ఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎల్ సి హెచ్ పాత్రుడు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరకు విద్యుత్ ఉపకేంద్రం 33 /11 కె.వి నందు కొత్త ఫీడేర్ బ్రేక్ పనులు చేపడుతున్నామని, అలాగే 11 కె.వి అరకు ఎంహెచ్యా (అంజోడా) లీడర్‌లో నూతన స్తంభాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. దీనివలన బుధవారం ఉదయం 11గంటల నుండి మూడు గంటల వరకు అరకులోయ మండల పరిధిలోని పెద్దలబుడు, చిన్నలబుడు, చోంపి, సుంకరమెట్ట, సిరగం, లోతేరు, మాడగడ, మాదల, బస్కి, బొండం, గన్నెల, ఇరగాయి, పద్మాపురం, కొత్త భల్లుగూడ, అలాగే డుంబ్రిగూడ మండలం అరకు పంచాయతీ పరిధిలో కూడా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

## బడదనాంపల్లి పీవీటిజీ గ్రామసభ

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



బడదనాంపల్లి గ్రామపంచాయితీ వద్ద మంగళవారం సర్పంచ్ గొల్లపూడి లక్ష్మిదుర్గ అధ్యక్షతన పి.వి.టి.జి గ్రామసభను నిర్వహించారు. పి.వి.టి.జిలకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల మౌళిక సౌకర్యాలను కల్పించడానికి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. సమస్యలను అర్జీల ద్వారా ఇవ్వాలని. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. బడదనాంపల్లి నుండి రాజుపేట రహదారి, బడదనాంపల్లి నుండి అమ్మిరేకుల వెళ్లే రహదారులను మెరుగుపర్చాలని కోరారు. చినరెల్లంగిపాడు గ్రామంలో త్రాగునీటి పథకం కావాలని, జనన ధృవపత్రాలను ఇప్పించాలని అర్జీలను ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు పంపిణీ చేశారు. సర్పంచ్ గొల్లపూడి లక్ష్మిదుర్గ,ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.ఓ చక్రధర్, ఏ.పి.ఎం రామాంజనేయులు, వీఆర్వో రామదాసు, హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఇ.ఓ పి.ఆర్డి కోనేటి రాంబాబు, పంచాయితీ కార్యదర్శి చిరంజీవి, అంగన్‌వాడీ వర్కర్ టి.రమణమ్మ ఎం.పి.హెచ్ఏ ఫిమెల్ గుమ్మడి సత్యవతి,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 70 మంది గిరిజన విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు

### మరో 17 మంది చేరడానికి ఉన్నా గురువులు ఏరండీ

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



లోదొడ్డి గిరిజన ప్రాథమిక పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యకు కొట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. 70 మంది గిరిజన విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారు. మరో 17 మంది గిరిజన విద్యార్థులు పాఠశాలలో చేరడానికి సిద్ధంగా ఉన్నా గురువులు లేరు. మారు మూల గిరిజన గ్రామంలో గిరిజన విద్యార్థుల ఆసక్తిని నీరుగార్చుతున్నారు. బడి బయట పిల్లలు ఉండ కూడదని ప్రభుత్వం ప్రత్యేకంగా సర్వే చేయిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలో చేర్చమని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల ఉంది. ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకూ ప్రస్తుతం 70 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 17 మంది విద్యార్థులు ఒకటో తరగతిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు.ఇప్పటికైనా అధికారులు ఉపాధ్యాయులను భర్తీ చేసి గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేయాలి. వాతంగి పంచాయితీ ఓగిపాలెం గ్రామంలో పాఠశాల భవన పనులు అసంపూర్తిగా వదిలివేశారు. ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకూ చదువుకొనే విద్యార్థులు గ్రామ కమ్యూనిటీ హాలులో ఒకే గదిలో విద్యాభ్యాసమును కొనసాగిస్తున్నారాని ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితులను ఉన్నతస్థాయి అధికారులు తనిఖీలు చేసి వారికి కనీస సౌకర్యాలను గుర్తించి అధికారులు కల్పించాలని లోదొడ్డి సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు జిల్లాకలెక్టర్‌ను కోరుతున్నారు.

## బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు: ఎస్.ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



బాల్యవివాహాలు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని జడ్డంగి ఎస్.ఐ. చిన్నబాబు అవగాహన కల్పించారు. మంగళవారం గడుఓకుర్తి గ్రామంలో పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ చిన్నబాబు మాట్లాడుతూ యువత మద్యం జోలికి పోరాదన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం కూడా నేరమని వివరించారు. సారా, గంజాయి సమాచారం ఉంటే నేరుగా తనకు తెలుపవచ్చునని అన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గొప్యంగా ఉంచుతామని తెలిపారు. ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ.చిన్నబాబు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెూంగార్డు సింహాచలం, గిరిజనులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సిబ్బందికి చెక్కులు పంపిణీ

రాజవొమ్మంగి, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలో ఆరు రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో పనిచేసిన 18 మంది టెక్నికల్ ఆసి స్టెంట్స్, డేటా ఎంట్రీ ఆపురేటర్ల, సిబ్బంది రూ. 4.32 లక్షలు రెండు నెలల వేతన చెక్కులను రాజవొమ్మంగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నుండి ఏ.ఓ పి.చక్రధర్ ద్వారా అందజేశారు. టెక్నికల్ అసిస్టెంట్స్ రెండు నెలలకు ఒకొక్కరికి రూ.30 వేలు, రెండు నెలలకు డి.ఇ.ఓలకు రూ. 24 వేలు, సహాయకులకు ఒకొక్కరికి రెండు నెలలకు రూ.18 వేలు వంతున చెక్కులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సి.ఇ. ఓ జె.గోపాలకృష్ణ, అసిస్టెంట్ సి.ఇ.ఓ. కె.అప్పారావు స్టాఫ్ జి.నాగేంద్ర,, సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రదీప్, సతీష్ శివ,రామరాజు, రాజేశ్వరి, శాంతి, భరద్వాజ, ప్రవీణ్, ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

## దేవాలయ మాన్యాలను గుర్తించి ఆన్లైన్ చేయాలి..!

### దేవాదాయ భూములను పరిశీలించిన దేవాదాయశాఖ అధికారులు

కొయ్యూరు, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలో దేవాలయ భూములను జిల్లా దేవాదాయ శాఖ అధికారి (డీఈవో) డిఎల్ సుధారాణి మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా మండలంలోని కొయ్యూరు మల్లికార్జున స్వామి ఆలయం, గంగాలమ్మ తల్లి ఆలయం, కొయ్యూరు రామాలయం, రాజేంద్రపాలెం బూరుగులమ్మ తల్లి ఆలయంతో పాటు పెదమాకరం బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ భూములను పరిశీలించారు. ఆలయ మాన్యాలుగా ఎన్ని ఎకరాలు భూములు ఉన్నాయి? ఎవరి సాగులో ఉన్నాయి? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పర్యటించిన ఆమె కొయ్యూరు రామాలయం మల్లికార్జున స్వామి ఆలయాలను సందర్శించి వాటి ఆధీనంలో ఉన్న భూములు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి మండలంలో దేవాలయాల ఆధీనంలో ఉన్న భూములు వెబ్ ల్యాండ్ లో నమోదు అయిందా? లేదా? వివరాలు తెలియజేయాలని కోరినట్లు ఆమె తెలిపారు. దేవాలయ భూములను ఆన్లైన్లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల తాసిల్దారులను కోరుతున్నట్లు డీఈవో సుధారాణి తెలిపారు. మండలంలో గతంలో మంజూరై నిర్మాణంలో ఉన్న ఆలయాలను పరిశీలించారు. నిమ్మలపాలెం రామాలయంతో పాటు, కాకరపాడు లో నిర్మాణంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి. ఉమాదేవి, జిల్లా ఎండోమెంట్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ చంద్రతేజ, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, కొయ్యూరు సర్పంచ్ బాలరాజు, ఎస్ఎస్ఎఫ్ జిల్లా సాంస్కృతిక ప్రముఖ్ కొండబాబు, బిజెపి నేతలు పద్మరాజు చక్రరావు, నాగేశ్వరరావు వెంకటేష్ సత్యనారాయణ, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పంట సాగుపై మెళకువలు

చింతపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



చింతపల్లి ఉద్యాన పరిశోధన సంస్థలో పసుపు పండించే రైతులకు సాగు విధివిధానాలపై మెలకుల మీద శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ కార్, ఐఐఎస్ ఆర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా.డి.ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపులో అభివృద్ధి పరిచిన రకాలు అలాగే మెలకువలు పాటించడం వల్ల నాణ్యమైన పసుపు పండించవచ్చునని తెలిపారు. పసుపు పండించే రైతులు విత్తన శుద్ధి చేసుకోవడం ఎత్తుమడుగులో పసుపుని వేసుకోవడం వల్ల దుంప కుళ్ళు రాకుండా, అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే పశువులు అభివృద్ధి పరిచిన రకాలను పండించడంలో మెలకువలు పాటించడం వల్ల నాణ్యమైన పసుపుని పండించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. లిజో థామస్, సీనియర్ సైంటిస్ట్, ఐఎస్ ఆర్ అండ్ నిస్సార్ సైంటిస్ట్ హెచ్ఆర్ఎస్ అధిపతి చెట్టి బిందు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా.అప్పలరాజు, సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు తార్పాలిన్ మరియు వేప పిండి పంపిణీ చేశారు. అనంతరం గంజిగడ్డ, వీ కొత్తూరులోని పసుపు, మిరియాలు తోటలను సందర్శించి రైతులతో మాట్లాడి తగు సూచనలు చేశారు.

## జీసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి ఆర్థిక సాయంతో మర్రివాడ రామాలయానికి టైల్స్ వితరణ

కొయ్యూరు, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడ గ్రామంలో రామలయానికి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపి నేత అనిశెట్టి చిరంజీవి రూ. 50వేలు విలువగల టైల్స్ వితరణంగా అందించారు. ఈ సందర్భంగా జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, అని శెట్టి చిరంజీవి మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణ కల్పనకు ఆలయాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివరామరాజు, అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి, స్థానిక గ్రామ పెద్దలు, కంకిపాటి బాబురావు, పాత్తూరు అబ్బులు, నాగయ్య పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా రోగులకు పిల్లలకు రొట్టెలు, పండ్లు పంపిణీ

చింతపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కోర్ కమిటీ సభ్యులు గొర్రె వీర వెంకట్ జన్మదిన పురస్కరించుకొని రోగులకు చిన్న పిల్లలకు రొట్టెలు పండ్లు గూడెం కొత్త వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేదల పట్ల చూపిస్తున్న ఆదరణ అభిమానులను తామంతా అనుసరించి పాటిస్తున్నామన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీర వెంకట్ కుటుంబ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొక్కలు రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, జీకే వీధి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు గడుతురి పరమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు సురకత్తి నాగేశ్వరరావు, వైద్యులు డాక్టర్ వినయ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ పేరుతో మోసం చేస్తారా...!

### ప్రాథమికపాఠశాలను తరలించడంపై గింజర్తి గ్రామస్తుల ఆగ్రహం

కొయ్యూరు, జూన్ 17, ప్రభాతవార్త



సుమారు 40 మందికి పైగా విద్యార్థులు గల తమ గింజర్తి గ్రామ పాఠశాలను, మోడల్ స్కూల్ పేరుతో ప్రక్క గ్రామమైన చింతలపూడి తరలించడం తగదని, మోడల్ పేరుతో తమను మోసం చేయవద్దని మండలంలోని చింతలపూడి పంచాయతీ, గింజర్తి గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి పాఠశాల ఆవరణ కంటే, తమ గ్రామంలోని పాఠశాల ఆవరణ చాలా విశాలంగా, ప్రశాంతంగా ఉంటుందని, మోడల్ స్కూల్ ఏర్పాటుకు తమ గ్రామంలోని పాఠశాల సరిపడుతుందని గ్రామస్తులు అంటున్నారు. ఉన్నతాధికారులు పునరాలోచించి తమ గింజర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని గింజర్తి గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు దేవర అప్పారావు, గల్లెల విజయలక్ష్మి, మాదల బంగారమ్మ, మాదల స్వర్ణలత, మాదల లోవ, మేడ ముని, చిక్కం దుర్గ, చీడి సరోజినీ, గల్లెల కొండమ్మ, మేడ కళ్యాణం, మేడ కొండబాబు తదితరులు కోరుతున్నారు.

## చంద్రబాబు ఈసారి ప్రజలను వెన్నుపోటు పొడిచారు

### జెడ్పీ చైర్పర్సన్, వైఎస్ఆర్సిపి జోనల్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, జూన్ 17, ప్రభాతవార్త



చంద్రబాబు తన పదవి కోసం ఎవరినైనా వెన్నుపోటు పొడుస్తారని నాడు మామ నందమూరి తారక రామారావు నేడు ప్రజలను వెన్నుపోటు పొడిచారని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జోనల్ అధ్యక్షురాలు జల్లిపల్లి. సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి ఆమె వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు పరిపాటిగా మారిపోయిందన్నారు. జగన్ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ఐదేళ్లు శ్రమిస్తే కూటమి ఏడాదిలోనే దాన్ని విధ్వంసం చేసిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు చేర్చేందుకు గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాల వంటి వ్యవస్థలను జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొస్తే వాటిని విధ్వంసం చేసేందుకు చంద్రబాబు కూటమి ప్రభుత్వం కొత్త విధానాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయడం అనేది కూటమి నేతలకు, చంద్రబాబుకు ఇష్టముండదని అందుకే స్థానిక స్వపరిపాలన ఆయన నాశనం చేస్తున్నారన్నారు. ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం ఆయనకిది కొత్త ఏమీ కాదని నిత్యం ప్రజలే మోసపోతున్నారన్నారు. ప్రజా సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్తే అక్కడ ఆంక్షలు విధించడం సరికాదన్నారు. పల్నాడులోని రెంటపాళ్ళకి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారు చేసుకుంటే అక్కడ అలజడలు సృష్టించి శాంతిభద్రతకు విగాథం కలిగించేందుకు చంద్రబాబు కుట్రలకు తెర తీశారన్నారు. జగన్ పర్యటన అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి వెళితే వీరికి వచ్చిన ఇబ్బంది ఏంటని సుభద్ర ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్ఆర్సిపి జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నైకం సుందర్రావు, సిహెచ్ జగన్నాథం, మాజీ ఎంపిటిసి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాసిరాం, సీనియర్ నాయకులు గంపరాయి రామ్మూర్తి, మాజీ సర్పంచ్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు జయదేవ్, వైఎస్ఆర్సిపి జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గల్లెల అర్జున్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంగడ.రమేష్, పెద్ద గూడ సర్పంచ్ మండి. బాబురావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన U/S 13(4)**

(రూల్-8(1) ప్రకారం) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ సంతోష్ కుమార్ మిశ్రో**, తండ్రి : శ్రీ సీతారామ్ మిశ్రో, డి.నెం.29-42-25/1, ఎస్.బి.ఐ. కాలనీ, సిఎమ్ఆర్ షాపింగ్ మాల్ వెనుక వైపు, ప్రకాశరావు పేట, విశాఖపట్నం జిల్లా - 530002. **వేరొక చిరునామా: శ్రీ సంతోష్ కుమార్ మిశ్రో**, తండ్రి : శ్రీ సీతారామ్ మిశ్రో, బ్లాక్ నెం.540, బుకిట్ బాటోక్ వీధి 23, ఫ్లోర్ 04, యూనిట్ 57, సింగపూర్ - 659553 **(SBI NRI HOME LOAN A/C NO. 35535677871, HL TOP UP A/C NO.42683481944)** వారు **తేది.08-04-2025** నాటికి **రూ.51,44,149/-** (అక్షరాల యాభై ఒక్క లక్షల నలభై నాలుగు వేల నూట నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.09-04-2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.08-04-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.16-06-2025న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.08-04-2025** నాటికి **రూ.51,44,149/-** (అక్షరాల యాభై ఒక్క లక్షల నలభై నాలుగు వేల నూట నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది. 09-04-2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి టన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్లిపురం వార్డు టౌన్ సర్వే నెం.1670, బ్లాక్ నెం.7, వార్డు నెం.27 (పాత వార్డు నెం.17), ప్రకాశరావు పేట, ఎస్‌బిఐ కాలనీ వద్ద ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.లు 112103 1325 022671, 112103 1325 046990 & 112103 1325 319856, మున్సిపల్ వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.27953, మున్సిపల్ అసెస్మెంట్ నెం.24427/ఎ, మున్సిపల్ వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.27714ఎ, 29-42-25/1, మున్సిపల్ అసెస్మెంట్ నెం.24427, డోర్ నెం.లు 29-42-25లతో 64 చ॥గ॥లు లేదా 53.512 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : మరగడ నరసింహులు గారికి చెందిన ఇల్లు, **దక్షిణం** : 4 అ॥ల వెడల్పు గల స్కావెంజర్స్ నడక దారి, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు (స్టేట్ బ్యాంక్ కాలనీ), **ఉత్తరం**: మరగడ కన్నమ్మ మరియు ఇతరుల ఆస్తి.

(విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేల్ డీడ్ నెం.7466/2014, తేది.15.11.2014 ప్రకారం శ్రీ సంతోష్ కుమార్ మిశ్రో గారి పేరున కలదు).

తేది :16-06-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## విద్యకు పెద్ద పీట వేసింది కూటమి ప్రభుత్వం: కొప్పిశెట్టి

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఆలోచన ప్రకారం రాష్ట్రంలో ఊహించిన విధంగా విద్యా వ్యవస్థలో ఉన్నతమైన సంస్కరణలు తీసుకొచ్చారని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశా లలకు సకాలంలో పాఠ్య పుస్తకాలు అందజేయమని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని గొడిచెర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో ఊహించిన విధంగా ఒక ఉపాధ్యాయురాలు రాష్ట్ర కీలకమైన శాఖ హెూం శాఖలో మంత్రిగా బాధ్యతలు వహిస్తూ రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టిస్తున్నారని అది మనందరికీ గర్వకారణం అని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అందుకు సహకారం అందించడానికి గ్రామం ఎప్పుడు సిద్ధంగా ఉందని అన్నారు. విద్యామంత్రిగా ఉన్న నారా లోకేష్ ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీకి సాధ్యం కానీ సన్న బియ్యం అందజేసి పిల్లలకు వండి పెట్టే కార్యక్రమం చేపట్టారు. అంటే ఇటువంటి మార్గంలో విద్యావ్యవస్థను తీసుకువెళ్తున్నారు ప్రతి ఒక్కరు ఆలోచిం చాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ రాష్ట్రం సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చెందిందని రానున్న నాలుగు సంవత్సరాలలో ఊహించిన అభివృద్ధి చేసి 30 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అదేవిధంగా తీర్చిదిద్దుతారని అది ప్రజలకు నమ్మకం వచ్చిందని అన్నారు. సంవత్సరం పూర్తయిన సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని సకాలంలో తల్లిదండ్రుల ఖాతాలో జమ చేశారని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, దార్ల కృష్ణ ,గింజల శ్రీనివాసరావు, అమలకంత హరికృష్ణ, జనసేన నాయకులు నల్లల రత్నాజీ, పలువురు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## వ్యవసాయ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి - కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



మండలంలోని గుల్లిపాడు, దోశలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ వరిలో సుడోమోనాస్ 10గ్రాముల పొడికి ఒక కేజీ వరి విత్తనం నకు కలిపి విత్తన శుద్ధి చేయాలని, దాని వలన వేరు కుళ్ళు తెగులు, అగ్గి తెగులు, పొడ తెగులు అరికట్ట వచ్చు అని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు మాట్లా డుతూ రైతులు లాభసాటి వ్యవసాయం పెంపొందించడం కోసం వ్యవసాయశాఖ సూచనలు పాటించాలని కోరారు. రాయితీలు అందరికీ అందేలా చూడాలన్నారు. టిడిపి పాయకరావుపేట నియోజక వర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరముల తరువాత రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 50% రాయితీపై ఇవ్వడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అర్హత ఉన్న ప్రతీ రైతుకి అన్నదాత సుఖీభవ సంవత్సరానికి పీఎం కిసాన్‌తో కలిపి 20000 అందుతుందని తెలిపారు. గుల్లిపాడు గ్రామసర్పంచ్ సూరిబాబు, కూటమి నాయకులు రమేష్, వర ప్రసాద్, రాజేష్, సోము, సత్యనారాయణ, వెంకటరమణ, చిట్టిబాబు, ఏఈఓ సత్యనారాయణ, సాయి, రైతులు, ఆర్ఎస్‌కె సిబ్బంది సత్యనారాయణ, మోహన్, రాకేష్ పాల్గొన్నారు.

## 11 సంవత్సరాలలో కేంద్రం ఇచ్చిన నిధులు

### పేదలకు సేవ, అణగారిన వర్గాలకు గౌరవం ఎన్డీయే ప్రభుత్వంలోనే : బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి

పాడేరు,జూన్17, ప్రభాతవార్త




ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 11 ఏళ్లలో అనేకమైన సాహసోపేత మైన నిర్ణయాలు తీసుకున్నారు,అని వేల కోట్ల రూపాయల నిధులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సహ ప్రభారీ రవికుమార్ పెనుమాక, బీజేపీ ప్రధాన కార్యదర్శి జిల్లా సల్లా రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా దేశంలో 81 కోట్లకు పైగా, రాష్ట్రంలో 2.68 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఉచిత బియ్యం అందుతున్నాయని తెలిపారు. గృహ నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించబడ్డాయి, రాష్ట్రంలో 23.5 లక్షల ఇళ్ళు మంజూరు చేశారన్నారు. దేశంలో 15 కోట్లకు పైగా, రాష్ట్రంలో 39.84 లక్షలకు పైగా గ్రామీణ గృహాలకు హర్ ఘర్ జల్ యోజన పథకం ద్వారా మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసారు. రైతుల సంక్షేమానికి ఎన్డీయే భరోసా ఆహార ప్రాసెసింగ్ సామర్థ్యం 12 నుండి 242 లక్షల టన్నులకు పెరిగింది. 2013-14, 2024-25 మధ్య ఎగుమతులు డాలర్ 4.9 నుండి డా.9.03బిలియన్లకు పెరిగాయన్నారు. రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు 76,000 వార్షిక సహాయం. దేశంలో మొత్తం 73.7 లక్షల కోట్లు, రాష్ట్రంలో 17 వేల కోట్లు పంపిణీ చేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో మోదీ మోదీ అని ప్రజలు మదిలో నరేంద్ర మోదీ ఉన్నార ని వారన్నారు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం కట్టుబడి ఉందని 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు కు వివరించడానికి బీజేపీ దేశవ్యాప్తంగా ప్రచార మాధ్యమాల ద్వారా అందరికీ తెలియచేయాలని బీజేపీ పార్టీ సమాయత్తం అయ్యిందన్నారు.

## కూటమిదంతా అసమర్థ పాలనే..

### ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోనల్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, జూన్ 17, ప్రభాతవార్త



ఈ ఏడాదిలో కూటమిపాలనంత అసమర్థతగానే సాగిందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోనల్ అధ్యక్షురాలు జల్లిపల్లి. సుభద్ర పేర్కొన్నారు. ముంచంగిపుట్టులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది లోనే మేనిఫెస్టోలో ఉన్న పథకాలన్నీ అమలు చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తే కూటమి ప్రభుత్వం 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిందన్నారు. ఒక పెన్షన్ పథకం తప్ప సూపర్ 6 తో పాటు ఇచ్చిన 143 హామీలలో ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసగించిందన్నారు. పాలనపై పట్టు లేకుండా పోయిందని అన్నిట్లోనూ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కూటమి దంతా అసమర్థ పాలనగానే ఆమె అభివర్ణించారు. ఏడాది కాలంలోనే భారతదేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటుందన్నారు. ఎన్నో ఆశలతో ప్రజలు ఎన్ను కున్న సరే వారి అసలు అడియాసలు చేసిందని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువు కుంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ.15000 ఒక్కొక్కరికి వేస్తామని చెప్పి మోసగించిందని పేర్కొన్నారు. ఈరోజు పాఠశాలల్లో 87 లక్షల మంది చదువుతుంటే కేవలం 67 లక్షల మందికి మాత్రమే తల్లికి వందనం వేస్తామని చెప్పడం ఎంతవరకు సరైనదన్నారు. 30 లక్షల మందికి రావలసిన తల్లికి వందనం డబ్బులు కూటమి ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. ఎక్కడికి కక్కడ రోడ్డును నిర్మిస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ కార్యక్రమం పూర్తి చేయలేకపోయిందన్నారు. ఎండియు వాహనాలు ద్వారా ఇంటికే రేషన్ డెలివరీ చేసే వ్యవస్థను రద్దుచేసి ప్రజలను ఇబ్బందులు గురి చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఎండియు వాహ నాలతో చాలా ఉపయోగకరమన్నారు. కూటమి ప్రభుత్వం వల్ల గిరిజనులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రతి మాటలోనూ కూటమి వెన్నుపోటు పొడిచిందని ప్రజలు నష్టపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్ఆర్సిపి జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నైకం సుందర్రావు, సిహెచ్ జగన్నాథం, మాజీ ఎంపిటిసి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాసిరాం, సీనియర్ నాయకులు గంపరాయి రామ్మూర్తి, మాజీ సర్పంచ్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు జయదేవ్, వైఎస్ఆర్సిపి జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గల్లెల అర్జున్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంగడం రమేష్, పెద్దగూడ సర్పంచ్ మండి బాబురావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య విశాఖే లక్ష్యంగా యోగాంధ్ర : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త



ఆరోగ్య విశాఖ ఆవిర్భావమే లక్ష్యంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా జీవీఎంసీ జోన్-3 పరిధి ఎంవిపి కాలనీలోని ఎస్3 స్పోర్ట్స్ ఎరీనాలో జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమానికి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, మాజీ శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తితో కలసి పాల్గొన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ యోగాంధ్ర ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రమంతటా యోగాంధ్ర కార్యక్రమాలను నెల రోజులనుండి నిర్వహిస్తుందని, ఆరోగ్య విశాఖే లక్ష్యంగా విశాఖ నగరంలో నిత్యం యోగాభ్యాస కార్యక్రమాలు జరుగుచున్న నేపథ్యంలో జీవీఎంసీ యంత్రాంగం యోగ కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ స్ఫూర్తిదాయకమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ కీర్తిని ప్రపంచానికే తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రెండు కోట్ల మంది ప్రజలు యోగ క్రియల్లో పాల్గొనేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. విశాఖ నగర కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తూ విశాఖ నగర ప్రజలను పెద్ద ఎత్తున పాల్గొనేలా స్ఫూర్తినిస్తున్నార న్నారు. ప్రతి ఒకరు తమ పిల్లలను విద్యార్థి దశ నుంచే యోగ సాధన చేసేలా కృషి చేయాలని మేయర్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ కార్యక్రమాలు విశాఖలో నిర్వహించడం విశాఖ ప్రజలకే గర్వకారణమని భారత ప్రధాని సహకారంతో కూటమి ప్రభుత్వం విశాఖ వేదికగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నందున రాష్ట్రంలోనే రెండు కోట్ల జనాభాతో పాటు విశాఖ నగరంలో ఐదు లక్షల మంది ప్రజలు ఈ యోగా కార్యక్రమాల్లో నేరుగా పాల్గొంటు న్నందుకు ఎంతో ఆనందదాయకమన్నారు. కార్పొరేటర్లు పి.ఉషాశ్రీ, గొలగాని వీరారావు, బిపిన్ కుమార్ జైన్ జీవీఎంసీ కార్యదర్శి బి.వి రమణ, జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, రాము, ఇప్పి నాయుడు, కనకమహాలక్ష్మి, మల్లయ్య నాయుడు, హేమావతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) డి.లక్ష్మి, డిపిఓలు ఏపీడిలు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విశాఖపట్నం, జూన్ 17 ప్రభాతవార్త

అధికారులు సమన్వయంతో పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు పేర్కొన్నారు. మంగళవారం ఎ.యు. కన్వెన్షన్ సెంటరులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యోగాంధ్ర విధుల ప్రత్యేక అధికారులు, పోలీసు, వివిధ శాఖల అధికారులతో బస్సులు ఏర్పాటు, ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగు, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలు, విద్యార్థులను జాగ్రత్తగా తీసుకువచ్చుట, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా కేటాయించిన స్థలాలకు చేర్చుట, తిరిగి క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేర్చుట లక్ష్యంగా పెట్టుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుండి వచ్చే ప్రజలను వారికి కేటాయించిన బ్లాకులకు నేరుగా తరలించాలన్నారు. పార్కింగు ప్రదేశాలలో మైక్, లైటింగు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీసు, ఆర్.టి.సి., రవాణా శాఖ సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి బస్సుపై సంబంధిత సచివాలయం వివరాలను తెలియజేస్తూ బ్యానరు ఏర్పాటు చేయాలని తెలిపారు. యోగా చేసే ప్రతి కంపార్టుమెంటుకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహించే ప్రదేశాలకు దగ్గరలో గల పబ్లిక్ టాయిలెట్స్, వివిధ హెూటల్, రెస్టారెంట్స్ చెందిన టాయిలెట్స్ ప్రజలు వినియోగించుకొనుటకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డ్రైవర్లు అప్రమత్తతగా ఉండా లని, జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాల రాకపోకల పర్యవేక్షణ, వాహనాల మెయింటెనెన్స్‌కు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు సరఫరా చేయాలని, టాయిలెట్స్, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గాజువాక, జూన్ 17,ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీలో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ జనాభా, విద్యుత్ వినియోగం, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల, అపార్ట్మెంట్లు నిర్మించడం వల్ల, పారిశ్రామికీకరణ వల్ల పర్యావరణం తీవ్రం గా దెబ్బతింటోందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ప్రజారవాణా వ్యవస్థను ఉపయో గించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ చెరియన్ సమా వేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సహజ వనరులను కాపాడాలని, బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని అన్నారు. ర్యాలీ మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ నుండి జవహర్ నగర్, ఉడా కాలనీల మీదుగా కోరమండల్ గేటు వద్ద గల పార్కుకు చేరుకుంది. దారి పొడవునా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పై నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు జాతీయ సేవా పథక కార్యకర్తలు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రాంగణంలో సెయింట్ ఆన్స్ కాలేజీ ప్రాంగణంలోమొక్కలను నాటారు.

## వివాహిత అనుమానాస్పద మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని ఓ వివాహిత అనుమానాస్పద మృతి ఘటన వెలుగు చూసింది..భీమిలి బీచ్ రహదారి మార్లిన్ క్లే సమీపంలో జీడి మామిడి తోటలలో మంగళవారం మృతదేహం లభ్యమైంది.కృష్ణాకాలనీ కి చెందిన బంగారి కవిత (24) గా స్థానికులు గుర్తించారు. స్థానికులు,మృతురాలు బంధువుల సమాచారంతో సంఘటనా స్థలానికి భీమిలి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.గత 45 రోజుల క్రితం భీమిలి జోన్ కృష్ణా కాలనీకి చెందిన బంగారి పైడిరాజు తన భార్య కవిత కనబడడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దీంతో మిస్సింగ్ కేసు నమోదు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఎర్ర మట్టి దిబ్బలు మార్లిన్ కే హెూటల్ సమీపంలో చెట్ల మధ్యలో ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి మిస్సింగ్ అయిన వివాహిత బంగారి కవితగా గుర్తించారు. జీడి తోటలో అస్తిపంజరం, ఎముకలు, పుర్రె మిగిలాయి. పంజాబీ డ్రెస్ ఆనవాళ్లుగా వివాహిత కవితగా గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు పోలీసులు నిర్లక్ష్యం వల్లనే కవిత మృతి చెందిందని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులకు మృతురాలు బంధువులకూ మధ్య వాగ్వివాదం. చోటుచేసుకుంది.అక్కడితో ఆగకుండా బీచ్ రోడ్డులో బైఠాయించి ఆందోళనకు దిగారు. నిందితుడు ను అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని మృతురాలు బంధువులు డిమాండ్ చేశారు. ఈనేపద్యంలో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వివాహిత మృతికి కారణమైన ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ పోలీసులు హామీ ఇవ్వడంతో బంధువులు ఆందోళన విరమించారు. కేసు నమోదు చేసిన పోలీసుల సమక్షంలో వైద్యులు మృతదేహ అస్తిపంజరం, ఎముకల నమూనాలను సేకరించారు. మృతరాలు కవితకు భర్త పైడ్రాజు తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గిరిజన రైతులు వ్యవసాయంలో మెళకువలు పాటించాలి : సుజన కోట సర్పంచ్ వెంగడ రమేష్

### సృజన కోట పంచాయితీలో రైతులకు వరి విత్తనాల పంపిణీ

ముంచంగిపుట్టు, జూన్ 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని సుజన కోట పంచాయతీలో రైతులకు వరి విత్తనాల పంపిణీ కార్యక్ర మాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. సుజన కోట పంచాయతీ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ. రమేష్ రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో మెలుకువలు పాటిస్తే మంచి దిగుబడి రావడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులు ఆర్థికంగా ఉపయోగపడి లాభాలు వచ్చే పంటల పైన దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచనలను పాటిస్తే వ్యవసాయ పంటలు మంచి దిగుబడిని సాధించవచ్చు అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సనపల వరప్రసాద్

మాధవధార, జూన్ 17, ప్రభాతవార్త



విశాఖలో ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ ఎమ్మెల్యేలు, ఎంపీలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ 50వ టిడిపి అధ్యక్షుడు,విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్ పాల్గొని మన సమస్యలపై ముఖ్య నేతలతో చర్చించారు.టీడీపీ విశాఖ పార్లమెంట్ బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి, శెట్టిబలిజ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధుసూదనరావు,గవర వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు, యాదవ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దులీ రంగనాయకులు ఉన్నారు.

## ఉత్సాహంగా యువత..... యోగాంధ్రకు సమాయత్తం...

### 1200 మంది ట్రైనర్స్ సిద్ధం -విద్యార్థులకు మంచి అవకాశం -యోగపై యువతలో పెరిగిన అవగాహన

విశాఖపట్నం, జూన్ 17,ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొనడా నికి ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు సమాయత్తం అవుతున్నారు. ఈనెల 21న విశాఖ వేదికగా నిర్వహించనున్న ఈ బృహద్ కార్యక్రమం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్షంగా పాల్గొంటు న్నారు. దాదాపు 5 లక్షల మంది ప్రజలతో రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు నిర్వహించే ఈ యోగ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తోంది. యోగాంధ్ర వేడుకలు కార్యక్రమాలు గత నెల 21 నుంచి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నెల రోజులు పాటు జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం భాగస్వామిగా పనిచేస్తోంది. ఇప్పటికే ఏయూ ఉద్యోగులకు సైతం మూడు రోజులపాటు యోగాపై అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించింది. ఈనెల 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన మార్గ నిర్దేశం చేసే దిశగా ఏయు అనుబంధ కళాశాల నుంచి దాదాపు 1200 నుంచి 1500 మంది వరకు యువతను సిద్ధం చేస్తున్నారు. ఏయూ ఉప కులపతి ఆచార్య జిపి రాజశేఖర్ ప్రత్యేక శ్రద్ధ వహించి యోగ డే వేడుకల్లో అవసరమైన సేవలు అందించడానికి ట్రైనర్స్‌ను తీర్చిదిద్దే ప్రణాళికను రూపొందించి నిర్వహిస్తున్నారు. ఏయు అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఇప్పటికే రెండు దశల్లో అవసరమైన శిక్షణను అందించారు. తొలి దశలో కార్యక్రమానికి ఎంపిక చేసిన విద్యార్థులకు వారం రోజులపాటు సంబంధిత కళాశాల ప్రాంగణంలోనే ఏయు యోగా విభాగం విద్యార్థులు, పరిశోధకులు అవసరమైన శిక్షణను అందించారు. రెండవ దశలో భాగంగా గత రెండు రోజులుగా కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మరిన్ని మెలకువలు నేర్పించే విధంగా బీచ్ రోడ్ లోని యోగా కేంద్రంలో వీరికి నిపుణుల పర్యవేక్షణలో తర్ఫీదును అందిస్తున్నారు. రెండు రోజుల్లో దాదాపు 1200 మందికి పైగా యువత ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యారు. వీరంతా శనివారం జరిగే యోగా వేడుకలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బ్లాకులలోప్రజలకు యోగ చేసే సమయంలో అవసరమైన అవగాహన కల్పించడానికి సిద్ధమయ్యారు. ప్రజలు యోగ ఆసనాలు వేసే సమయంలో వారికి అవసరమైన సూచనలు అందిస్తూ, సమన్వయంతో అందరూ నిర్దేశించిన యోగ ఆసనాలను సాధన చేసే దిశగా ఏ.యూ విద్యార్థులు సమన్వయం చేయనున్నారు. బీచ్ రోడ్ లోని యోగా విలేజ్లో రెండు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు విద్యార్థులు తమ ఆలోచనలను వెల్లడించారు.

### యోగ సాధన ఉపయుక్తంగా నిలుస్తోంది....

కళాశాల స్థాయిలో వారం రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఇక్కడ తదుపరి శిక్షణకు రావడం జరిగింది. మనసు ప్రశాంతంగా మారడంతో పాటు, చదవుపై ఇష్టం పెరగడం గమనించాను. యోగా చేస్తున్నప్పుడు ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఇది మంచి అవకాశంగా నేను భావిస్తున్నాను.

## ప్రపంచ యోగా దినోత్సవంను విజయవంతం చేయాలి : ఎంపీపీ రాంబాబు పిలుపు

పద్మనాభం, జూన్ 17, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కె.రాంబాబు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎండిఓ విజయకుమార్ యోగాంధ్ర కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న కార్యక్రమానికి ప్రజలను పెద్దఎత్తున తరలించాలని ఆయన కోరారు. అలాగే ప్రతి గ్రామంలో బుధవారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించాలని చెప్పారు. ఎండిఓ విజయకుమార్ మాట్లాడుతూ మండలం నుండి ఏడు వేలమందిని యోగా దినోత్సవానికి తరలించడానికి మండలానికి 140 బస్సులను కేటాయించారని అన్నారు. రాజకీయాలకి అతీతంగా యోగాదినోత్సవం జరుగుతుందని అన్నారు. నాయుకులు దాము, నందీష్, గంగరాజు, శ్రీరామమూర్తి, అప్పలనాయుడు, సన్యాసిరావు, అధికారులు పాల్గొన్నారు.

## భార్య మీద కోపంతో రెండేళ్ల కూతురిని తీసుకెళ్లిపోయిన భర్త

### పోలీసులను ఆశ్రయించిన వివాహిత -చిన్నారిని కనిపెట్టి తల్లికి అప్పగించిన పెందుర్తి పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



భార్య మీద కోపంతో భర్త తన కుమార్తెను తీసుకు వెళ్లిపోయాడు. దీంతో చిన్నారిని కనిపెట్టి తన చెంతకు చేర్చాలని వివాహిత పెందుర్తి పోలీసులను ఆశ్రయిం చింది. దీంతో పెందుర్తి పోలీసులు చిన్నారిని కనిపెట్టి తల్లి చెంతకు చేర్చారు. పోలీసుల సమాచారం మేరకు సోమవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో పెందుర్తి, సింహపురి కాలనీకి చెందిన కొంచాడ లత అనే వివాహిత తన భర్త ఉపేంద్ర కోపంతో వారి రెండేళ్ల కుమార్తెను ఆమె వద్ద నుండి తీసుకుని వెళ్లిపోయడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సిఐ కె.వి. సతీష్ కుమార్ వెంటనే స్పందించి, టెక్నాలజీ ఆధారంగా స్థానికీకరణ చేసి, ఉపేంద్ర రాయగడ ప్రాంతంలో ఉన్నాడని గుర్తించారు. అనంతరం ఆ చిన్నారిని అక్కడి నుండి రప్పించి తల్లికి అప్పగించారు.ఈ సందర్భంగా స్థానికులు, బంధువులు, ప్రజలు పెందుర్తి పోలీసుల వేగవంతమైన చర్యపై ప్రశంసలు వ్యక్తం చేశారు. చిన్నారిని తగిన సంరక్షణ లేకుండా తీసుకెళ్లడం సరైనది కాదని, చిన్నారి తండ్రి ఉపేంద్రకు కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సంబంధాలను మరింత బలపరచే దిశగా సూచనలు అందించారు.

## గాజువాక శిష్టకరణ సంఘం కార్యవర్గానికి సన్మానం

గాజువాక,జూన్ 17,ప్రభాతవార్త



ఇటీవల ఎన్నికైన గాజువాక శిష్ట కరణ సంఘం నూతన కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం జరిగింది. విజయనగరంలోని కె.ఎల్.పురంలో అఖిల భారత, ఆంధ్రప్రదేశ్, విశాఖ జిల్లాల శిష్టకరణ సంఘాల ఆధ్వర్యంలో మహాసభను నిర్వహించారు. అందులో భాగంగా గాజువాక సంఘం అధ్యక్ష కార్యదర్శులు లకణాపురం వెంకట రమణమూర్తి (ఉమా), డబ్బీరు హరి కుమార్, కోశాధికారి జయలక్ష్మి తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణ సామాజిక వర్గానికి చెందినవారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య సాధనం యోగ

గాజువాక, జూన్ 17,ప్రభాతవార్త



ఆధునిక జీవనశైలి ఎంతో ఒత్తిడితో కూడినదని, దానిని అధిగమించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సాధనం యోగా మాత్రమేనని వక్తలు పేర్కొన్నారు. దువ్వాడ రైల్వేస్టేషన్‌లో యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మంగళవారం సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అధికారులు, ప్రముఖులు యోగా విశిష్టతను వివరించారు. వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ హరిస్ప, కమర్షియల్ ఇన్స్పెక్టర్ రవికిరణ్,సిఎస్ ఎం.శ్రీనివాసరావు, సిబిఎస్ఆర్ డి.బాలనరసయ్య, రవికుమార్, దుర్గా లక్ష్మి,నాగభూషణ్, శారదాదేవి, చంద్రశేఖర్, పి.డి.సింగ్, ఆర్పీఎఫ్ ఏఎస్ఐ రామకృష్ణ, ఎస్.ఎంఆర్. ఆర్.ఎస్.ఆర్ ముఖి, ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## భువనేశ్వర్ లింగరాజు హరిహరుల సన్నిధిలో కేఎన్ఆర్ జ్యోతి దంపతులు

గాజువాక,జూన్ 17,ప్రభాతవార్త



ఒరిస్సా రాష్ట్రం రాజధాని భువనేశ్వర్‌లో అత్యంత ప్రాచీన ఆలయం శ్రీ లింగరాజు స్వామి వార్లను గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి సాహితి చిరు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ టెంపుల్ సిటీగా పేరుగాంచిన భువనేశ్వర్‌లో 11వ శతాబ్దంలో నిర్మించినశ్రీ లింగరాజు ఆలయం గర్భ గుడిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశామని అన్నారు. హరిహరులు ఒకే లింగంలో కొలువైన క్షేత్రం ఇదే అని అన్నారు. ఈ ఆలయాన్ని త్రిభువనేశ్వర అని కూడా పిలుస్తారని అన్నారు. ఈ ఆలయం ఎత్తు 180 అడుగులు అని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 108 ఆలయాలు ఉన్నాయని అన్నారు. భక్తులు ఇక్కడ ధ్వజ స్తంభం పట్టుకుని తమ కోరికలు కోరుకుంటే తప్పకుండా నెరవేరుతుందని అన్నారు.

# నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

చీపురుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో యోగా గురువులతో పాటు మండలంలో గల సీనియర్ సిటిజన్స్ దివ్యాంగులతో యోగా కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఐ సురేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, మండల పరిషత్ సిబ్బంది, యోగ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకో గలరని వివరించారు..

# భూములు ఇవ్వకుండా సంక్షేమ పథకాలు: గిరిజనులు

సాలూరు, జూన్ 17 ప్రభాతవార్త : సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ ఛాంబర్ లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజీ ఆర్ఎస్) నిర్వహించగా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నా రు. నియోజకవర్గ ప్రజలు అనేక సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలు పెట్టుకున్నారు. అందులో ఒక విచిత్రమైన ధరఖాస్తు (ఆర్జీ) గిరిజన సంఘం నాయకుడు గిరిధర్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దానీ సారంశం నియో జకవర్గంలో ఉన్న పాచిపెంట మండలం కేసలి పంచాయి తీ మడవలస గిరిజనులకు భూహక్కు పత్రాలు ఇచ్చి భూమి ఎక్కడ ఉందో చూపిం చలేదని ఆయన విలేకరు లకు తెలిపారు.అలాగే గత 20 ఏళ్ల క్రితం గ్రామంలో ఉన్న 45 కుటుంబాలకు 90 ఎకరాల భూమికి అధికారు లు పాసుబుక్ జారీ చేశారన్నారు. ఆ భూమిపై రైతు భరోసా అలాగే బ్యాంకు లోన్లు గిరిజనులు తీసుకున్నా రని అంతేకాకుండా సంక్షేమ పథకాలు వస్తున్నాయ న్నారు. కాని విచిత్రం ఇప్పటివరకు ఆ 90 ఎకరాల పొలం ఎక్కడ ఉందో తెలియడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఫలితం లేదని విచారణ వ్యక్తం చేశారు. ఆశ చావక మరలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఈ సమ స్యను పరిష్కరించాలని కోరమని గిరిజన సంఘం నా యకుడు గిరిధర్ తెలిపారు.మడవలస గిరిజనులు పా ల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై సంయుక్త దాడులు

**3,400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం**
**100 లీటర్ల నాటు సారా స్వాధీనం**

కురుపాం,జూన్ 17 ప్రభాతవార్త నాటు సారా స్థావరాలు పై ఒరిస్సా, ఆంధ్ర ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించి 3400 లీటర్ల సారా తయారు చేసే బెల్లపు ఊటను ధ్వంసం చేసి 100 లీటర్ల నాట్ సారాను స్వాధీనం చేసుకున్నట్లు కురుపాం ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు మంగళవారం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పోలీస్ సూపరిండెంట్ త్రినాధులు ఆదేశాల మేరకు ఒరిస్సా ప్రాంతంలో రాయగడ జిల్లా పోలీసులు సహకారంతో సంయుక్తంగా కెరడా , వలస తదితర ప్రాంతాల్లో దాడి నిర్వహించమని ఈదాడులలో17 డ్రమ్మలతో ఉన్న నాటు సార తయారీకి సిద్ధంగా ఉన్న3400లీటర్ల బెల్లపు ఊట ద్వంసం చేయగా,100 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసికున్నట్లు సి ఐ తెలిపారు. ఈ దాడులలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కుమార్, సాలూరు సి ఐ మూర్తి, డి టి ఎఫ్ సి ఐ శేఖర్ బాబు కురుపాం ఎస్ ఐ రాజశేఖర్, బొబ్బిలి, రాయగడ, కురుపాం, ఎక్సైజ్ సిబ్బంది పాల్గున్నారు.

# దుకాణంలో అగ్నిప్రమాదం

## -సుమారు రూ.40 లక్షల ఆస్తి నష్టం

చీపురుపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: చీపురుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న వంశీ విష్ణు థియేటర్ లకు సమీపంలో న్యూ లుక్ బట్టల దుకాణంలో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. షాపు యజమాని కే జగదీష్ కథనం ప్రకారం సుమారు 30 లక్షల విలువగల రెడీమేడ్ వస్త్రాలతో పాటు, ఫర్నిచర్, ఏసీలు, మొత్తం అగ్నికి ఆహుతి అయ్యా అంటూ బాధితులు ఆపోయారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే అగ్నిమాపక ఎస్సై సాంబమూర్తి సారాజ్యంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు .అప్పటికే షాపులో ఉన్న మొత్తం వస్త్రాలన్నీ అగ్నికి ఆహుతి కావడంతో సమీపంలో గల మరికొన్ని షాపులకు మంటలు చెలరేకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక అధికారులు అంచనా మేరకు సుమారు తొమ్మిది లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ఎస్సై సాంబమూర్తి వివరించారు.

# మళ్లీ వైకాపా వైపు సీనియర్ నాయకులు!

సాలూరు, జూన్ 17 ప్రభాతవార్త : గత ఏడాది ఎన్నికలు అయిన తర్వాత గట్టి దెబ్బ తగలడంతో పట్టణ వైసీపీ లో ఉన్న కొందరు సీనియర్ నాయకులు ఇంకా కౌన్సిలర్లు కోపంతోనో వారి కోరిక తీరని కసి తోను జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడం చకచక జరిగిపోయింది. వైసీపీ కీ రాంరాం చెప్పి గ్లాసు పార్టీలో చేరిన వారికి సరైన గుర్తింపులేకపోవడం అలాగే టీడీపీ వీరిని పక్కన పెట్టి పట్టించుకోక పోవడమో ఎందుకోగాని ఆ నాయకులు స్తబ్దుగా ఉండిపోయారని వినికిడి. కూటమి సర్కార్ ఈ ఏడాది పాలన ప్రజల వద్ద నుండి వ్యతిరేకత సూపర్ సిక్స్ పథకాలపై మిశ్రమ స్పందన రావడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఏ ఒక్క అవకాశం వదులుకోవడం లేదు.అలాగే ఈమధ్య జరిగిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర బర్త్ డే కి ఊహించని విధంగా నియోజకవర్గ ప్రజలు రావడంతో వైసిపి శ్రేణులకు ఉత్సాహం అందించిందని అంటున్నారు. కాగా, వైసీపీ వీడిన సీనియర్ నాయకులు తమమధ్య పార్టీకి పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్న జిల్లా నాయకుడు వద్ద మళ్లీ వైసీపీలోకి వేరే విషయం చిన్నగా చెవిన వేసినట్టు సమాచారం. నియోజకవర్గంలో వైసీపీ పార్టీ తిరిగి పుంజుకుంటున్న తరుణంలో ఇలాంటి కీలక నిర్ణయాలు ఆచి తూచి తీసుకోవాలని అలాగే ఇప్పుడే కాకుండా రానున్న పంచాయితీ, కౌన్సిల్ ఎన్నికలు అయిన తర్వాత అందర్నీ కలుపుపోతే పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ క్యాడర్ ఆలోచనలో ఉన్నట్లు వ్యాఖ్యలు వినవస్తున్నాయి.

## '5 కోట్ల మందికి వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం'

దత్తిరాజేరు,జూన్ 17 ప్రభాతవార్త : రాష్ట్రంలో 5 ఐదు కోట్ల జనాభాకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పీటీసీ సభ్యులు రౌతు రాజేశ్వరి అన్నారు మంగళవారం మాజీ సర్పంచ్ మహాదేవ ఫణీంద్ర ఇంటి వద్ద వెన్నుపోటు పుస్తకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం పరిపాలన పక్కనపెట్టి అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు తో పాలన కొనసాగుతుందని లోకేష్ రెడ్బుక్ పాలన వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు అన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం ను పరిపాలనగా అని ప్రశ్నించారు చంద్రబాబు ప్రభుత్వంలో కల్లబొల్లి మాటలు చెప్పి సంక్షేమ పథకాలు లేకుండా ప్రజలకు వెన్నుపోటు పొడ్చా కాదా అని విమర్శించారు ఈ దుర్మార్గపు పాలనకు సమర గీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిత్ర రెడ్డి రమేష్ నాయుడు వైసీపీ పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు ధనాన త్రినాథ్ పాల్గొన్నారు

## ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరులో తగిన జాగ్రత్తలు పాటించాలి

పాచిపెంట జూన్ 17 ప్రభాతవార్త: ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు "రి చేసిన విధానంలో రెవెన్యూ అధికారులు కనీస జాగ్రత్తలు పాటించ వలసినవసరం ఎంతైనా ఉందని విజిలెన్స్ ఎస్టి మోనిటరింగ్ కమిటీ సభ్యులు జె. మణికుమార్ అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుని ఇంటికి రెవిన్యూ అధికారులు వెళ్లి నాలుగు తరాలు కుటుంబ వంశవృక్షములు పరిగణలోకి తీసుకొని, గ్రామస్తుల వాగ్మూలంతో ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని చాలామంది నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలతో చలామణి అయి రాజకీయపరంగా, ఉద్యోగ పరంగా రిజర్వేషనలతో లబ్ది పొంది అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాల మంజూరులో సరైనా జాగ్రత్తలు జరుగుతే బావుంటుందని జిల్లా కలెక్టర్ వారి దృష్టిలో పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హెచ్చరించారు.

## పశు వైద్యాధికారిణిగా గాయత్రి బాధ్యతలు స్వీకారం

వేపాడ, జూన్ 17, ప్రభాతవార్త: వేపాడ మండల పశువైద్యాధికారిణిగా కోరాడ గాయత్రి బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు లక్కవరపుకోట పశు వైద్యశాలలో పనిచేస్తూ వేపాడ పశు వైద్యశాలకు బదిలీపై వచ్చారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండల రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల రైతులందరూ సహకరించాలని ఆమె కోరారు

## బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్తా చాటిన రాజాం క్రీడాకారులు

రాజాం, జూన్ 17, ప్రభాతవార్త :శ్రీకాకుళం జిల్లా పొందూరు లో సోమవారం నాడు జరిగిన జిల్లా స్థాయి పురుషుల బెంచ్ ప్రెస్ బాడీ బిల్డింగ్ లో రాజాం క్రీడాకారులు పతకాలు సాధించి సత్తా చాటారు.



దేవిక్ 74 కేజీల విభాగంలో 1వ స్థానం, 66 కేజీల విభాగంలో రౌతు మని 3వ స్థానం సాధించారు. క్రీడాకారులకు కు రామాంజనేయ పవర్ జిమ్ కోచ్ చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. బాడీబిల్డింగ్ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయ పడుతుందని కోచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# రైతు దేశానికి వెన్నెముక: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట,జూన్ 17 ప్రభాతవార్త ; రైతు దేశానికి వెన్నుముక లాంటి వాడని వారు లేకపోతే దేశ అభివృద్ధి ముందుకు సాగదని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.మంగళవారం ఎస్.కోటలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయ వద్ద రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో



ఎమ్మెల్యే కోళ్ల పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షపాతని బడ్జెట్ లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం వేలాది కోట్ల రూపాయల కేటాయించారని ఆమె తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి ఏడాదిలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా నిషేధిత గడ్డి మందు విక్రయాలు?

మక్కువ జూన్ 17 ప్రభాతవార్త: మండలంలోని నిషేధిత గడ్డి మందు గ్లైఫోసేట్ 41 ఎస్ ఎల్ మండలంలో ఉన్న కొన్ని పేరొందిన ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ దుకాణాల వద్ద విరివిగా దొరుకుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ మందును నిషేధించినప్పటికీ వ్యాపారస్తులు మాత్రం నిషేధిత మందును అమ్మిన పట్టించుకునే అధికారులే లేరన్నట్లు వ్యవహరిస్తున్నారు. నిషేధించిన మందును గ్లైఫోసేట్41 ఎస్ ఎల్ అవసరం ఉన్న రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. ఒక్క దుకాణదారులే కాకుండా గడ్డి మందు అమ్మకాలకు కొంతమంది ఏజెంట్లు కూడా ఉన్నారు అనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా మండలం లోని పలు గ్రామాల్లో ఏ విధమైన లైసెన్సులు లేకుండ విచ్చలవిడి గా పురుగు మందులు, విత్తనాలు,ఎరువులు కొన్ని ఏళ్లుగా అధికారులు ఎవరు పట్టించు కో పోవటం వెనుక అంతర్యం ఏమిటని పలువురు అనుమానిస్తున్నారు. సహిహద్దు రాష్ట్రాల నుండి నకిలీ పురుగు మందులు, గడ్డి మందు, విత్తనాలు దిగుమతి అవుతున్నాయి అన్న ఆరోపణలు వున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తే నిషేధిత గడ్డి మందే కాక నిషేధించిన పత్తి విత్తనాలు, నిషేధిత పురుగు మందులు అక్రమ దారులు పెద్ద ఎత్తున పట్టుబడే అవకాశం లేకపోలేదు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు పంపిణీ



మెరకముడిదాం, జూన్ 17 ప్రభాతవార్త ; మండలంలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు పంపిణీ లో భాగంగా మెరకముడిదాం మండలంలో అన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. కొత్త కర్ర ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బూర్లె పార్వతమ్మ మరియు ఎస్ఎంసి చైర్మన్ రామకృష్ణ చేతులు మీదుగా పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నేతేటి ఎల్లం నాయుడు, ఉపాధ్యాయులు పల్లేడ రమేష్, విజినిగిరి శంకర్రావు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం విజేతకు ఘన సత్కారం

గరివిడి జూన్,17 ప్రభాతవార్త ; అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గరివిడి కి చెందిన రాజమహంతి రమణి అనే క్రీడాకారిణి స్వర్ణ పతకం సాధించడం పట్ల ఏపి శిష్ట కరణ సంఘం,విజయనగరం శిష్ట కరణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. ఇటీవల నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రమణి అత్యుత్తమ ప్రతిభ కనబరచి పసిడి పతకాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో క్రీడాకారిణి ప్రతిభను అభినందిస్తూ శిష్ట కరణ సంఘాల ప్రతినిధులు సత్కరించి ఆమె ను గౌరవించుకున్నారు. కార్యక్రమంలో శిష్ట కరణ సంఘ జాతీయ అధ్యక్షుడు డి వి కృష్ణారావు, రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, గరివిడి సంఘ గౌరవాధ్యక్షుడు వాండ్రంగి వెంకటేష్, జిల్లా సంఘ నాయకులు, స్థానిక నాయకులు రేగ సురేష్,ఎంపీ గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రపై ప్రజల్లో అవగాహన

మక్కువ, జూన్ 17 ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక వేడుకల్లో భాగంగా మక్కువ మండలంలో శంబర గ్రామం నుండి సాలూరు వెళ్లే మార్గంలో వెంగళరా య సాగరం ఏనుగు కొండ దగ్గర నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. మన జీవితంలో యోగా భాగమైనప్పుడే ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుందని, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో జరుపుకోవడం తెలుగు ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు జూన్ 21న జరగబోయే యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు 5 లక్షల మంది ప్రజలు పాల్గొనబోతున్నారు అని తెలిపారు. యోగా కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్ఎంపిల సంఘం ఉపాధ్యక్షునిగా మక్కువ రమణ

నెల్లిమర్ల జూన్ 17 ప్రభాతవార్త.. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా ఉపాధ్యక్షునిగా నెల్లిమర్ల మండలం బూరాడపేట గ్రామీణ వైద్యుడు మక్కువ రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం ఉదయం విజయనగరం జిల్లా కేంద్రంలో వి కన్వెన్షన్



ఫంక్షన్ హాల్లో జరిగిన సంఘం జిల్లా కమిటీ ఎన్నికల్లో ఈయనను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తానని,ప్రభుత్వ గుర్తింపు కోసం సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొంటూ, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.సంఘం జోనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి,గౌరవ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, ఉపాధ్యక్షుడు అల్లాడ త్రినాధరావు, సలహాదారు కోన ప్రకాష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తనను ఎన్నుకున్న సంఘ సభ్యులకు,జోనల్ నాయకులకు, నూతన అధ్యక్షుడు కోట్ల పైడిరాజులకు తన కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా పుస్తకాలను చెత్తబుట్టలో పడేయండి: కిమిడి నాగార్జున

విజయనగరం,జూన్ 17 ప్రభాతవార్త ప్రతినిధి ; ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం కార్యక్రమం చాలా గొప్పదని తెదేపా జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లా లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఒక్కరికే అమ్మ ఒడి పథకాన్ని అమలు చేసిందని.. కానీ కూటమి ప్రభుత్వం చెప్పిన ప్రకారం తల్లికి వందనం పథకాన్ని ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ అందించామని చెప్పారు.లోకేష్ చెప్పిన మాట ప్రకారం పాఠశాలల ప్రారంభం సమయానికే ఒక్కో విద్యార్థికీ రూ.15 వేలు చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. స్కూల్ అభివృద్ధి కోసం 2వేలు రూపాయలు స్కూల్ అకౌంట్ లో వెయ్యటం జరిగిందని,అయితే ఆ నగదును లోకేష్ ఖాతా లో వేసుకున్నారు అనటం సబబా అని, వైసిపి అధికారిక సోషల్ మీడియా వేదికగా స్థాయి తగ్గి ప్రవర్తించాల్సిన అవసరం ఉందా అని ఆయన ప్రశ్నించారు. గత 5సంవత్సరాలు నీచమైన పరిపాలన అందించారు కాబట్టే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చో బెట్టారని వైసీపీ నేతలను ఆక్షేపించారు. 3000 పింఛన్ పెంచటానికి అయిదు ఏళ్ళు పట్టిందని విమర్శించారు. ప్రాధాన్యత క్రమంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. గెలిచిన మొదటి నెలలోనే పింఛన్ 1000 రూపాయలు పెంచి ఇచ్చామన్నారు..అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో విడుదల చేయనున్నామని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు. చంద్రబాబుకు రాష్ట్ర అభివృద్ధి పట్ల విజనరి ఉంది అన్నారు. రాష్ట్ర ప్రజలుకు మంచి చెయ్యాలిని చంద్రబాబు, లోకేష్ ఆలోచనలు చేస్తారని, ఇది.ఓర్వలేకే వైకాపా దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. వైసిపి నాయకులు విడుదల చేసిన పుస్తకాలును చెత్త బుట్టలో వెయ్యాలని ఎద్దేవా చేశారు.

## ఏజెన్సీ గిరిజన గ్రామంలో 'పొలం పిలుస్తోంది'

పాచిపెంట జూన్ 17, ప్రభాతవార్త: నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ అధిక దిగుబడులు సాధించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. మండలంలో తంగ్లామ్ పంచాయతీలో గల చిట్టెలబ గ్రామంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏర్పాటు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి మంగళ మరియు బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడుతుందని రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

# కార్మికుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన బిజెపి నేత ప్రసాద్

నెల్లిమర్ల, జూన్ 17 ప్రభాతవార్త; నెల్లిమర్ల జ్యూట్ మిల్లు రిటైర్డ్ కార్మికుల గ్రేట్ డ్యూటీ సొమ్ము చెల్లింపు చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని బిజెపి నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు మైపాడు ప్రసాద్ నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లారు. రిటైర్డ్ కార్మికుల



సమస్యలపై ఆయన మంగళవారం ఎమ్మెల్యే నాగ మాధవి ని కలిశారు. కార్మికుల సమస్యను వివరించారు. కార్మికులు ఉద్యోగ విరమణ చేసి సంవత్సరాలు గడుస్తున్న మిల్లి యాజమాన్యం చట్టపరంగా వారికి చెల్లించాల్సిన గ్రాడ్యుటి సొమ్మును చెల్లించడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. కోరుతున్న ఆశ్రయిం చిన కార్మికులకు అనుకూ లంగా తీర్పు వచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు గానీ, జూట్ మిల్ యాజమాన్యం గాని స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ఎమ్మెల్యే నాగ మాధవి సానుకూలంగా స్పందించి, వెంటనే మిల్లు యాజమాన్యానికి, రెవెన్యూ అధికారులకు చెల్లింపులకు సంబంధించి ఆదేశాలు జారీ చేశారని ప్రసాద్ విలేకరులకు వివరించారు.

## కౌలు రైతులకు పత్రాల పంపిణీ

గజపతినగరం, జూన్ 17 ప్రభాతవార్త: మండలంలోని పాతబగ్గాం, కొత్తబగ్గం గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఏడిఏ కె. మహారాజన్ చేతుల మీదగా కౌలు రైతులకు సి.సి.ఆర్సి. పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌలు రైతులు విత్తనాలు రాయితీలు యజమానితో సమానంగా పొందవచ్చన్నారు.పంట నష్టం వాటిల్లితే ప్రభుత్వం అందజేసే పరిహారము కౌలు రైతులకు వర్తిస్తుందన్నారు.పంటల భీమా పథకం కూడా కౌలు రైతులకు వర్తిస్తుందన్నారు. బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కూడా పొందవచ్చు అన్నారు. 5. కౌలు రైతు ఋణం బ్యాంకు ద్వారా పొందవచ్చు. వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వరిలో 1121 రకం కి బదులుగా, నీటి అవకాశం ఉన్న గ్రామాలలో రైతులు 1318 రకం వేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఈ రకం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు దీప్తి ,కీర్తి రైతులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ
# కురుపాం ఎమ్మెల్యేకు వినతి

గరుగుబిల్లి, జూన్ 17, ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలం, శివ్వాం గ్రామ పంచాయతీకి చెందిన సీమలవానివలస గ్రామస్తులు గ్రామంలోని మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం నాడు ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరికి క్యాంప్ కార్యాలయం లో వినతిపత్రం ఇచ్చారు. మా గిరిజన గ్రామంలో వర్షకాలంలో మట్టి రోడ్డు వలన ఇబ్బంది పడుతున్నామని, కావున సిసి రోడ్డు లేదా బీటీ రోడ్డు మంజూరు చేయాలని, గ్రామములో ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని, త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కారిపోతు ఉన్నందున కొత్త వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని శాసనసభ్యులు వారిని కోరడమైనది. ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి మీ గ్రామ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు.

## నేడు 'దివ్య అఖండ నామ కీర్తన'

చీపురుపల్లి, జూన్ 17,ప్రభాతవార్త: చీపురుపల్లి పట్టణంలోని ఆంజనేయ పురం లో గల భగవాన్ సత్యసాయి ఆలయంలో ఈనెల 18 ఉదయం 7 గంటల నుండి ఈనెల 22 ఉదయం 11:00 వరకు 100 గంటలసేపు దివ్య అఖండ నామ సంకీర్తన (భజన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ మంగళవారం నాడు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమమునకు జిల్లాలో గల సత్యసాయి సేవా సమితి సభ్యులు భజన మండలి సభ్యులు హాజరుకానున్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండలంలో గల సత్యసాయి భక్తులు హాజరుకావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రోగుల సహాయకులకు నిత్య అన్నదానం

చీపురుపల్లి, జూన్ 17,ప్రభాతవార్త: చీపురుపల్లి కి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సహాయకులకు అమృత హస్తం ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు బివి గోవిందరాజులు తెలిపారు. మంగళవారం నాడు సంస్థ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉచితంగా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. వివాహ దినోత్సవాలు జన్మదిన వేడుకలు తదితర కార్యక్రమాల సందర్భంగా సహాయకులు వారి సహకారాన్ని నిత్యాన్నదాన పథకానికి అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. స్థానిక వైద్యులు మానవీయత స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, జూన్17, ప్రభాతవార్త : చంద్రబాబునాయుడు ప్రభుత్వం పేదల పక్షపాతిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు . అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్వతీపురం మండలం పెద బొండపల్లికి చెందిన సాముర వుతు నారాయణరావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కును అతని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టసుఖాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అభివృద్ధిని చేసి చూపుతున్నారని అన్నారు. బాధితులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. వారు చేసిన సాయం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు.

### అంగన్వాడీ కుటుంబాలకు 'తల్లికి వందనం' వర్తింపజేయాలి

దత్తిరాజేరు,జూన్ 17 ప్రభాతవార్త ; చాలీ చాలని జీతాలతో నిరంతరం ఇబ్బందులు పడుతూ తమ పిల్లలను చదివించుకుంటున్న నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,తల్లికి వందనం అమలు చేయాలని అంగన్వాడి వర్కర్లు నిరసనగలం విప్పారు అంగ న్వాడి వర్కర్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐట యు ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ వరప్రసాద్ కు అందజేశారు యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి జ్యోతి రాములమ్మ వాణి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు



18-6P□g7exHMNWJQE.qxd:18-6P□g7exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1





మంగళవారం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి

# ప్రజావాణికి 272 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 17,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 272దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 51దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 74దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కోసం 28దరఖాస్తులు, విద్యుత్ శాఖకు 24 దరఖాస్తులు,ప్రవాసీ ప్రజావాణికి 2దరఖాస్తులు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి 93దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.సీఎం ప్రజావాణి ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# ఎస్సీ గురుకులాల్లో ముగిసిన అడ్మిషన్లు

## 5 నుంచి 9వ తరగతి వరకు పూర్తి

## సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్సీ గురుకులాల్లోని స్కూల్స్ లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయినట్టు సొసైటీ కార్యదర్శి డాక్టర్ వీఎస్ అలుగు వర్షిణి తెలిపారు. ఎస్సీ గురుకులాల్లోని 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఇప్పటికే నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత పొందిన విద్యార్థులకు వారు సాధించిన మార్కులను బట్టి, కులం, ఆయా జిల్లాలోని గురుకులాల్లో ఖాళీలను బట్టి వారికి సీట్లను కేటాయించడం జరిగిందని గురుకుల కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 5 నుండి 9వ తరగతి వరకు అన్నితరగతులకు 100శాతం పూర్తిగా భర్తీ అయ్యాయని ప్రకటనలో వెల్లడించారు. అడ్మిషన్లలో ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆయా జిల్లాలోని జోనల్ అధికారులను సంప్రదించాలని సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు.

# ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

## టూరిజం ప్లాజాలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీలు

## రెస్టారెంట్‌ను పరిశీలించి, పర్యాటకులతో మాట్లాడిన మంత్రి

**హైదరాబాద్ జూన్17,ప్రభాతవార్త:** హోటల్స్‌లో పరిశుభ్రత పాటించాలని, ఆహారంలో నాణ్యతాప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాహోటల్‌లో మంగళవారం ఉదయం మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ అంతా కలియతిరుగుతూ. ఆహార పదార్థాలను, కిచెన్‌ను పరిశీలించారు. అల్పాహారం చేస్తున్న పర్యాటకులు,అతిథులతో మంత్రి జూపల్లి మాట్లాడారు. ఆహార నాణ్యత, రుచి గురించి ఆరా తీశారు.అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ హరిత హోటల్స్‌లో సౌకర్యాలు, ఆహార నాణ్యతపై నిరంతరం పరిశీలన కొనసాగిస్తామన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యాటకులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత హోటల్స్ నిర్వాహకులపై ఉందని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదాయం పెంచడంతో పాటు పర్యాటకులు, అతిధుల కోసం మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతారణం ఉండేలా హరిత హోటల్స్‌ను తీర్చిదిద్దుతామన్నారు.

# కులగణన చేపట్టకపోతే రోడ్లపైకి వచ్చి యుద్ధమే

## మాజీ పిసిసి చీఫ్ వి.హానుమంతరావు




**హైదరాబాద్,జూన్ 17,ప్రభాతవార్త:** జనాభాగణన కోసం కేంద్రం విడుదల చేసిన ఉత్తర్వులలో కులగణ అంశం పేర్కొనలేదని ఒక వేళ కులగణన చేపట్టకపోతే కులగణన చేయాలని రోడ్లపైకి వచ్చి యుద్ధం చేస్తామని మాజీ పిసిసి చీఫ్,మాజీ రాజ్యసభ సభ్యుడు విహనుమంతరావు హెచ్చరించారు. గాంధీ భవన్‌లో వీహెచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణన అంటుదే, కానీ కుల గణన ప్రస్తావన చేయడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగణనతో మాకేం లాభం ఉండదని వనరులపై మాకు మా వాటా దామాషా పద్ధతిలో అందాలంటే కులగణన చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. అగ్రకులంలో ఉన్న రాహుల్, రేవంత్ బిసి కోసం ఆలోచిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. బిసి అని చెప్పుకునే నరేంద్ర మోడీ బిసి కోసం ఆలోచించడం లేదు అని అన్నారు. జనగణన వల్ల బిజెపికి లాభం తప్పా బిసిలకు లాభం లేదు అని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణన కోసం అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని ఆయన కోరారు.

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిసిన కొత్తగా నియమితులైన కలెక్టర్లు

**హైదరాబాద్ జూన్17,ప్రభాతవార్త:** తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల చేసిన తప్పిదాలతో రాష్ట్రంలోని ప్రతిగ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని, భూ భారతి చట్టంతో ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు.కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ప్రావీణ్య, సిద్దిపేటకలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డి,స్టాంప్స్ రిజిస్ట్రేషన్ స్పెషల్‌సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ మంగళవారం సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములకు సంబంధించి రైతులు అనుభవించిన కష్టాలకు,బాధలకు విముక్తి కల్పించేలా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వచ్చే 2 నెలలు రెవెన్యూశాఖకు అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా కలెక్టర్లు పని చేయాలని సూచించారు.

# గ్రామ స్థాయి నుంచి బిసిలు ఉద్యమించాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు



**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 17 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించేంతవరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. రిజర్వేషన్‌లపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై గ్రామ స్థాయి నుంచి రాజధాని నగరం వరకు బిసిలను చైతన్యవంతం చేస్తామని ఆయన తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి రిజర్వేషన్‌లు పెంచడానికి ప్రభుత్వానికిగల ఇబ్బందులు ఏమిటి?, వాటిని అధికమించడానికి ఏమి చర్యలు తీసుకోవాలని, దీనికి అన్ని పార్టీల మద్దతు ఏలా కూడాగట్టాలి? అనే అంశాలపై ప్రభుత్వం ఏనాడైన ఆలోచించిందా!, ఆదిశగా ప్రభుత్వం ఏమైన చర్యతీసుకుందా ?అని ప్రశ్నించారు. గతంలో బిసిలకు రిజర్వేషన్‌లు ఎన్టీఆర్, విజయభాస్కర్‌రెడ్డి పెంచారని, వారికి మంచి పేరు వచ్చిందని, ఇప్పుడు కూడా ప్రభుత్వం పెంచితే సిఎం రేవంత్‌రెడ్డికే మంచి పేరు వస్తుందన్నారు. ఈ సమావేశంలో బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహనరావు, బిసి నేతలు అనంతయ్య, జిల్లపల్లి అంజీ, వేముల రామకృష్ణ, పగిళ్ళ సతీష్, రాందేవ్, కార్మిక నేత చిక్కుడు బాలయ్యముదిరాజ్, కె.సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం లక్ష కోట్లకు పైగా వ్యయం

## 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు జమ

## చొప్పదండి, పరిగి శాసనసభ్యులు, మేడిపల్లి సత్యం, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి




**హైదరాబాద్,జూన్17,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 18నెలల కాలంలో వ్యవసాయదారుల సంక్షేమం అభివృద్ధి కోసం లక్ష కోట్లరూ పాయలు వ్యయం చేశామని రైతులు అప్పుల ఊబిలో నుంచి గట్టెక్కించేందుకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేశామని చొప్పదండి,పరిగి శాసనసభ్యులు మేడిపల్లిసత్యం, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలోని సిఎల్పీ మీడియా సెంటర్‌లో ఇరువురు శాసనసభ్యులు మాట్లాడుతూ రైతు భరోసా పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారని,కేవలం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపా యలు రైతు ఖాతాల్లో వేయడం సాహసోపేతమైన చర్య అని అభివర్ణించారు. చరణ్ సింగ్‌ను ఛాంపియన్ ఆఫ్ ది ఫార్మర్స్ అన్నట్లుగానే తెలంగాణ పునర్నిర్మాణ నేత రేవంత్ రెడ్డి ఛాంపియన్ ఆఫ్ తెలంగాణ ఫార్మర్స్ అయ్యారని వారు కొనియాడారు.దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చర్యలు రైతుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి చేశారని వారు చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ కూడా సరిగా చేయలేక ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం చతికిలపడి పోయిందని వారు చేసిన ఆరోపణ రుణమాఫీ వడ్డీకే సరిపోయిందని ఎద్దేవా చేశారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని వారు చరిత్రను గుర్తుచేసుకున్నారు. మా ముఖ్యమంత్రి రైతన్నలకు అండగా నిలుస్తున్నారు. రైతు భరోసా తో ప్రతిపక్ష నాయకులకు నిద్ర లేకుండా పోయిందనీ ప్రతిపక్ష నేతల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయిందని అన్నారు. ఒక నాయకుడు జ్వరంతో ఆస్పత్రిలో చేరారని అవహస్యం చేశారు. మా ప్రభుత్వాన్ని కొందరు శాపనార్థాలు పెడుతున్నారని,రైతులపట్ల మా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపక్షాలు ఆహ్వానించాలని కోరారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి కెసిఆర్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. దేశంలోనే తెలంగాణ రైతులు తలెత్తుకునేలా మా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని 25 లక్షల మంది కి పైగా రైతులకు రైతు భరోసా కింద ఇప్పటివరకు 12,682 కోట్లు చెల్లించామని గణాంకాలతో వివరించారు. ఈ సారి రైతు భరోసా కింద 8,675 కోట్లు చెల్లించబోతున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ కోసం16,691 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు, సన్నాల బోనస్ కోసం43,835 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. రైతు బీమా కోసం.2,181 కోట్లు, పంట నష్టపరిహారం కోసం 260 కోట్లు చెల్లించామని మేడిపల్లి సత్యం, రామ్మోహన్‌రెడ్డి గణాంకాలతో వివరించారు. తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశామని నిరుపేదలకు నిలువ నీడ కల్పించిన ఘనత మా కాంగ్రెస్‌దే అని వారు అన్నారు.మరో విడతఇందిరమ్మ ఇళ్లుత్వరలోనే మంజూరు చేస్తాం డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మిస్తానని గతంలో కెసిఆర్ మభ్యపెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. పేదలకు కరెంటు బిల్లు లేదు, సన్న బియ్యం ఇస్తున్నాం,రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు చూసి తెలంగాణలో కలుస్తామని మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు అడుగుతున్నారని ఎమ్మెల్యే లిద్దరు చెప్పుకున్నారు. కెసిఆర్ కుటుంబం సముద్రంలో మునిగిపోయే నావ లాంటిదని ప్రజలు నమ్మడం లేదని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా బిఆర్ ఎస్ నాయకులు అనేక విధాలుగా కుట్ర చేస్తున్నారని అందువల్లే రాబడి తగ్గిందని ఆవేదన వ్యక్తంచేశారు.

# హత్యాకాండను తక్షణమే ఆపాలి

## మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి

## శాంతి చర్చల కమిటీ నేతల డిమాండ్




మంగళవారం మహాధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్(ధర్నాచౌక్), జూన్ 17, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న హత్యాకాండను తక్షణమే ఆపాలని శాంతి చర్చల కమిటీ, తెలంగాణ రాష్ట్రం నేతలతో పాటు వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు జస్టిస్ బి.చంద్రకుమార్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకార్యక్రమంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు, టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణమూర్తి,అరుణోదయ నాయకురాలు విమలక్క, ప్రొఫెసర్ హరగోపాల్, కందిమళ్ల ప్రతాపరెడ్డి, పశ్య పద్మ, రమ, మల్లు లక్ష్మి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, కే.గోవర్ధన్, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో 2024 జనవరి నుండి మావోయిస్టులను అణిచివేసే పేరిట ప్రారంభించిన హత్యాకాండలో ఇప్పటి వరకు దాదాపు ఐదు వందల మంది ఆదివాసులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో రాజ్యాంగం, చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాయటమే కాకుండా, అక్కడ ఉన్న ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు ధారాదత్తం చేయటమే లక్ష్యంగాఈ హత్యాకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వమే హత్యలకు పాల్పడటం, గిరిజన బిడ్డలను పొట్టనపెట్టుకోవటం దారుణమన్నారు. నక్సల్ సమస్య సామాజిక అసమానత సమస్య కాబట్టి, శాంతి చర్చల ద్వారానే పరిష్కారం అవుతుందని అభిప్రాయపడ్డారు. టెర్రరిస్టులను ప్రోత్సహించిన పాకిస్తాన్‌తో శాంతి చర్చలు జరిపిన మోదీ ప్రభుత్వం ప్రజల కొరకు పనిచేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం కొరకు కృషి చేయకపోవటం రాజ్యాంగానికి వ్యతిరేకమని ఆరోపించారు. ఆదివాసీలతో సహా మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలను భౌతికంగా నిర్మూలించే ఆపరేషన్ కగార్‌ను ఆపి, కాల్పుల విరమణను ప్రకటించి, మావోయిస్టు పార్టీతో భేషరతుగా శాంతిచర్చలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ మహా ధర్నా లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే ప్రతిపాదన విరమించాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 17 ప్రభాతవార్త:** ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ భారీ ధర్నా భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో ప్రమాదవశాత్తు, సహజ మరణం చెందిన క్లైయిమ్‌లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడంతో పాటు అనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భారీ ధర్నాలో సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచన చేయడం బాధాకరమని అన్నారు. 2009 నుంచి మన రాష్ట్రంలో కార్మిక శాఖ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయని, ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా భీమా రంగానికి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమో పునరాలోచించాలన్నారు. రాష్ట్రంలో 15 లక్షాకుపైగా మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో నమోదైనారని, బోర్డు ద్వారా చెల్లిస్తున్నటువంటి డబ్బులు కార్మికశాఖ చేతులు దులుపుకొని బీమా కంపెనీకి అప్పజెప్పడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు పెన్షన్ అమలు చేయాలని, ఇన్సూరెన్స్ రంగానికి ఇచ్చే టెండర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీన గుట్టు చప్పుడు కాకుండా సంక్షేమ బోర్డు వారు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి టెండర్ కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేశారని, ఇన్సురేన్స్ కంపెనీకి అప్పజెప్పడం వల్ల కార్మికులకు వచ్చే అదనపు ప్రయోజనాలు వెల్లడించాలని, సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కార్మికులకు నిధులు మంజూరు చేయకుండా జాప్యం చేస్తూ నేడు బీమా కంపెనీ లకు అప్పచెప్పటం విచారకరమన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మోటె నరసింహా , వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపు రమేష్, అధ్యక్షులు ఏం ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్, మేకల శ్రీనివాస్, పానుగంటి పర్వతాలు,, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి రాజు నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నెలవారీ లక్ష్యాలు పెట్టుకుని పనిచేయాలి

## పంచాయతీరాజ్ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** అధికారులు నెలవారీగా లక్ష్యాలు పెట్టుకుని పని చేయాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆమె పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సమీక్ష సమావేశంలో శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని, అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యకలాపాలను,హామ్ విధానంలో రోడ్ల నిర్మాణం, ఇందిరా మహిళా శక్తి, స్త్రీ నిధి, మిషన్ భగీరథ,ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఎన్.శ్రీధర్‌కు అభినందనలు తెలిపారు. అనం తరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అత్యంత కీలకమైన శాఖ, రెండున్నర కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శాఖలోపని చేసిన అధికారులు పదోన్నతులు పొందారని ఆమె గుర్తు చేశారు. పంచాయితీరాజ్‌శాఖలో మంత్రి, ఉద్యోగులు వేరు వేరుగా చూడలేదు.మంత్రి నుంచి మల్టీపర్పస్ వర్కర్ వరకు అందరూ ఒక కుటుంబంగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి పరచాలన్నారు. వరంగల్ కలెక్టర్‌గా సింగరేణి సిఎండిగా నా నియోజకవర్గ అభివృద్ధికి శ్రీధర్ ఎంతగానో సహకరించారని మంత్రి సీతక్క ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఉద్యోగ సమస్యలను పరిష్కరిం చాము.93 వేల గ్రామస్థాయి ఉద్యోగులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా జీతాలు చెల్లిస్తున్నా మని,ఎంపీడీవోల బదిలీల ఫైలు సీఎం వద్ద ఉందన్నారు. ఎంపీడీవోలకు వాహనాల అలవెన్స్ ఫైల్ ఆర్థిక శాఖవద్దకు చేరిందని, ఈ రెండు ఫైళ్ళకు కొద్ది రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. ఎంతోకాలంగా గ్రౌండింగ్ కానీ పనులను రద్దు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ బిజెపిలో అంతర్గతపోరు

## కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ రియాక్షన్

## ఆ విషయంలో ఎక్కడికైనా, ఎప్పుడైనా రావడానికి సిద్ధం!



**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ బీజేపీలో అంతర్గత పోరు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే రాజాసింగ్ 'సీనియర్ నాయకుడు"అని, తనను "సామాన్య కార్యకర్తను" అని పేర్కొనడమే కాకుండా, రాజాసింగ్ చెప్పినట్లు తాము పాటిస్తామని రాష్ట్ర కమలం పార్టీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతుంది. దీంతో కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై గోషామహల్ శాసన సభ్యులు రాజాసింగ్ స్పందించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత విభేదాలను విడిచి పెట్టి, ఐక్యంగా లక్ష్య సాధన కోసం పని చేద్దామని కోరారు. మీరు ఎప్పుడు కలిస్తానని చెప్పిన అప్పుడు వచ్చి కలుస్తానన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి రావాలనేది నా ఉద్దేశ్యం, వ్యక్తిగత లబ్ధి, పదవుల కోసం తాను ఎప్పుడూ పని చేయలేదని రాజాసింగ్ వెల్లడించారు. అయితే, పార్టీని బలోపేతం చేయడం కోసం అంకితభావంతో పని చేశాను అని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. తెలంగాణలోని మొత్తం 119 నియోజకవర్గాలలో బీజేపీ విజయం సాధించడంపై దృష్టి పెట్టడానికి బదులుగా, పార్టీకి నిస్వార్థ సేవ చేసినప్పటికీ, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, అడ్డంకులు సృష్టించడం జరుగుతోంది అని పేర్కొన్నారు. ఒక పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభం? ఇది పార్టీకి ఏమైనా ఉపయోగపడుతుందా? అని ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డాను.ఈ రోజు కూడా నా కోసం కాకుండా, పార్టీ ఐక్యత కోసమే పని చేస్తున్నాను, లక్షలాది మంది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవడం కోసం మాట్లాడు తున్నాను అని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాను..కొంచెం సమయం కేటాయించండి వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను పరిష్కరించుకుందాం అన్నారు. కిషన్‌రెడ్డి ఎక్కడికి, ఎప్పుడు అనేది నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. తాను పార్టీని విభజించడానికి కాదు. ఐక్యంగా ఉండటానికి ఇక్కడ ఉన్నాను అని ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పుకొచ్చారు.



# మోడీ పాలనతో రెండింతల అభివృద్ధి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ

**హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** దేశంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లో రెండింతలు అభివృద్ధి కనిపిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జీరో బ్యాలెన్స్‌తో ప్రారంభించిన జన్‌ధన్ యోజనపై అప్పట్లో ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. కానీ ఈరోజు కోట్లాది అకౌంట్లు ఓపెన్ చేయడం జరిగిందని, ఇప్పటివరకు సుమారు 6 లక్షల కోట్ల రూపాయలు డిపాజిట్ అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో పేదలకు 4 కోట్ల ఇండ్లు నిర్మించింది. రాబోయే 5 సంవత్సరాల్లో మరో 3 కోట్ల ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ పనులు ప్రారంభమయ్యాయని, పిఎం ఉజ్వల యోజన కింద గ్రామీణ మహిళలకు లక్షలాది ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందన్నారు. కోవిడ్ టైంలో ప్రారంభమైన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 5 కిలోల ఉచిత బియ్యం పథకం కొనసాగుతుందన్నారు.

# వికసిత సంకల్ప సభల కోసం బిజెపి కార్యాచరణ

**హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** తెలంగాణలో వికసిత్ సంకల్ప సభలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం ఒక విడు దల చేసిన ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర స్థాయి నేతలు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు నియోజకవర్గాల లో మం డలం, పట్టణ ప్రాంతాల్లో పాల్గొంటారని తెలి పారు. ఈ సభల ద్వారా నరేంద్ర మోడీ ప్రభు త్వం ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలు, సాధించిన విజయాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరవేయడం లక్ష్యమన్నారు.

# వాగ్దానాలకు విరుద్ధంగా కాంగ్రెస్ పాలన

## బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి, ఎస్.కుమార్

**హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అన్ని వర్గాలకు సుప రిపాలన అందిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇచ్చిన వాగ్దానాలకు విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. మంగళ వారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాల యంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన నిర్వాహక వైఫ ల్యాల దృష్ట్యా ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్ను కున్నారు. గత ఎన్నికల సమయంలో బిసి, ఎస్సీ, యువ డిక్లరేషన్‌ల పేరుతో ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక పాలనలో నిరక్ష్యం స్పష్టంగా కనిపి స్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మాట వినడం లేదని ఐఏఎస్ అధికారులపై లీకులు ఇచ్చే స్థితికి దిగజారడం దురదృష్టకరమన్నారు.. సిఎంఓ ఆదేశాలకే అధికారులు స్పందించక పోతున్నారన్న ఆరోపణలు వినపడుతు న్నాయ న్నారు. ప్రభుత్వ వైఫల్యాల బాధ్యతను ఉద్యోగు లపై నెట్టడం అనాగరికపు చర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనను గాలికి వదిలిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.రిటైర్డ్ ఉద్యోగులకు పిఎఫ్, పెన్షన్, ఇతర బెనిఫిట్లు ఇవ్వలేమన్న మాటలు ముఖ్యమంత్రి నోటివెంట రావడం దురదృష్టకరం అన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అమలు చేయకుండా అడ్డుకోవడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలఅమలు బాధ్యత సిఎంపై ఉం దని, ప్రజల నుంచి ఓట్లు పొందిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

# 'డబుల్ చిన్'కు చెక్



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం.. ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

+ అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.

+ వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.

+ వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..**



బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గు ముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్ల కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** •. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్‌చిన్‌నూ తగ్గించుకోవచ్చు.

• మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. • అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# మహిళలు అనారోగ్యం బారిన పడొద్దని ..

హుషారైన పాటొస్తే... డ్యాన్స్ పరిచయం లేనివారు శరీరాన్ని కదుపుతారు. ఆరోగ్యం కోసం వినియోగిస్తే ఎలా ఉంటుంది అని ఆలోచించారు ఆర్ఎం అంజన. 'తాండవ్' పేరుతో బాలికలు, మహిళలకు ప్రత్యేక తరగతులు ఉన్నారు. ప్రముఖ దయాబీటాలజిస్ట్, మద్రాస్ దయాబీటీస్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఎండీఆర్ఎఫ్) అధ్యక్షులురాలీమె. డ్యాన్స్‌వైపు ఎందుకు వెళ్లారో మనతో పంచుకున్నారిలా...

దేశంలో 3 శాతం మందే వ్యాయామాలు చేస్తున్నారంటూ దేశంలో ఐసీఎంఆర్ పరిశోధన. అది చదవగానే మిగిలినవారి పరిస్థితేంటి? వారి ఆరోగ్యాలేం కావాలి? వీళ్లలో మార్పు తెచ్చేదెలా.... లాంటి ప్రశ్నలెన్నో నాలో మెదిలాయి. మార్పు తేవడానికి ఏం చేయాలన్న నా తపన నుంచి వచ్చిందే 'తాండవ్ ప్రాజెక్టు'. అమ్మాయిలు, మహిళలు అనారోగ్యం బారిన పడొద్దని దీన్ని డిజైన్ చేశాం. ఇది కేవలం పది నిమిషాల కాన్సెప్ట్ వారంలో మూడు రోజులు 10 నిమిషాల చొప్పున డ్యాన్స్ చేయిస్తాం. ఇందులో ఆంగ్లం, హిందీ, తెలుగు, పంజాబీ, తమిళం... ఇలా అనేక భాషల్లో పాపులర్ అయిన 4 పాటలకి నృత్యం చేయిస్తాం. తొలి రెండు నిమిషాలూ హాయ్ ఇంటెన్సిటీ వేస్తాం. తరవాత కాస్త నెమ్మదైనది... ఇలా ఒక్కో పాట ఒక్కోలా ఉంటుంది. ప్రతి రెండు నిమిషాలకూ 30 సెకన్ల విరామం ఉంటుంది. వారంలో కేటాయించేది 30 నిమిషాల్లో కానీ ఆరు గంటలు వ్యాయామం చేయగల సామర్థం పొందుతారు. ప్రత్యేకంగా కొరియోగ్రాఫర్లనీ నియమించుకున్నాం. నెలలో అరగంట అదనపు కార్యక్రమమూ ఉంటుంది. దీనితో ఎన్నో సానుకూల మార్పులను గమనించాం. పైగా చాలామంది జంక్‌ఫుడ్కి దూరమయ్యారు. ఇదంతా ఉచితమే.





**ఆలోచన వెనక ..**

పదేళ్ల క్రితం... నృత్యం ద్వారా ఫిటినెస్ పెంచుకోవచ్చనే ఒక వీడియో చూశా. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి నృత్యంతో సాంత్వన కలిగిద్దామని ఎంతో రిసెర్చ్ చేశా. అదే 'తాండవ్' ఆలోచన తెచ్చింది. ముందు ఆడ, మగవారిని కలిపి ట్రయల్ చేశా. కానీ చాలామంది. మహిళలు 'వ్యాయామాలు చేయడానికి మా సంస్కృతి, సంప్రదాయాలు ఒప్పుకుంటారు. బయటికి, తరవాత మైదానాలకెళ్లేందుకు ఇంట్లోవారు అంగీకరించారు. మగవాళ్ల ముందు డ్యాన్స్ చేయలేం' అన్నారు. వారి పరిస్థితి అర్థమయ్యాక కేవలం మహిళలు, ఆడపిల్లల కోసమే ప్రాజెక్టు తీసుకుని నేను, నా సహ పరిశోధకురాలు డాక్టర్ రంజనీ హరీష్ కలిసి 'తాండవ్' ప్రోగ్రామ్‌ను డిజైన్ చేశాం. దానికి జోడించాం. రంజనీ ఎండీఆర్ఎఫ్ డిజిటల్ అండ్ ప్రివెంటివ్ రిసర్చ్ హెడ్, ముందు మా ఇద్దరిపైనే ప్రయోగం చేసుకున్నాం. తరవాత బెంగళూరులోని సెయింట్ జోసెఫ్ ఆసుపత్రిలో శాస్త్రీయంగా పరిశోధన చేశాం. సైడ్‌ఫెక్ట్స్ లేకుండా శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగవ్వడం, విద్యార్థులపైనా పరిశోధన చేశాం. ఇక్కడా మెరుగైన ఫలితాలొచ్చాక 2018 నుంచి తాండవ్ అందుబాటులోకి తెచ్చాం

**నాన్న మెచ్చుకున్నారు.** 'తాండవ్' 10 వేల మందికి పైగా మహిళలు, బాలికలకు చేరింది. భారత్ సహా, యూకే, ఆస్ట్రేలియా దేశాలకు శిక్షణ ఇచ్చాం. చెన్నైలో ఆఫ్‌లైన్‌తోపాటు ఆన్‌లైన్ క్లాస్‌లూ ఉన్నాయి. విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగినులే కాదు. ఇతర రాష్ట్రాలవారూ ఆసక్తి చూపుతున్నారు. మధుమేహమూ అదుపులో ఉండటం గమనించాం. పరిశోధనలు చేస్తున్నాం. నా లక్ష్యం ఇంతటితో ఆగదు. సమాజం కోసం పాటుపడాలని అమ్మానాన్నలు ఎప్పుడూ చెప్పేవారు. 'వాళ్లిద్దరూ వైద్యులే నాన్న మోహన్ ప్రముఖ దయాబీటిక్ స్పెషలిస్ట్. ఆయనకి తాండవ్ ప్రాజెక్టు గురించి చెప్పినప్పుడు ప్రోత్సహించారు. నిజానికి ఆయన స్ఫూర్తితోనే నేను దయాబీటాజిస్టనయ్యా నా వంతుగా దేశప్రజలకు సాయపడాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. □

# కిచెన్ కింగ్ మసాలా



ఫలానా మసాలాపొడి వల్ల కూరసూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి . ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మరింత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తేలిగ్గా ఎలా చేయాలంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా, 3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళ చొప్పున దాల్చినచెక్క, శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరప కాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేచాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీనినన తడ లేని గాలి చొరబడని డ్బాలో భద్ర చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది. □

# లిచీతో మంచి ప్రయోజనాలు

రోడ్డు పక్క బండ్లపై ఎక్కడ చూసినా లిచీ పండ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి కదూ! ఎరుపు, తెలుపు మేళవింపుతో జెల్లీలా కనిపిస్తూ తెగ నోరూరిస్తాయి. మరి తింటున్నారా? ఎందుకంటే..



ఈ పండ్లు మనకి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.

❖ చినుకులు మొదలయ్యాయి. వాటితోపాటే బోలెడు ఇన్‌ఫెక్షన్లూ పలకరిస్తాయి. వాటి బారిన పడొద్దంటే రోగనిరోధకత పెంచుకోవాల్సిందే. లిచీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడుతుంది.

❖ బి విటమిన్లు, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తకణాల ఉత్పత్తికి ఇవి సాయపడతాయి. అందుకే నెలసరి మొదలైన అమ్మాయిలకు వీటిని తప్పక ఇవ్వమంటారు. ఇంకా మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, ఫోలేట్ వంటి ఖనిజ లవణాలకు ఇది మంచి వనరు. పైగా రుచీ బాగుంటుంది. అందుకే ప్రెగ్నెన్సీ సమయంలో తప్పక ఇవ్వాల్సిన పండ్లలో వీటినీ ఒకటిగా చెబుతారు. ❖ వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా కాపాడతాయి.

❖ విటమిన్-సి నల్లమచ్చలు, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. అందుకే స్కిన్‌కేర్ ఉత్పత్తుల్లోనూ దీనికి చోటిస్తారు. పైపూతల కంటే నేరుగా తీసుకోవడం మరింత మేలు కదా! అందుకే తరచూ ఆహారంలో చేర్చుకోండి. పైగా ఈ పండు బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది. ❖ ఇది మనసుకి చేసే మేలూ ఎంతో! దీని తీయనైన సువాసన అరోమా థెరపీలా పనిచేస్తుందట. విశ్రాంతి భావన కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తుందట. అంటే వీటిని తినడం ద్వారా శరీరానికే కాదు.. మనసుకీ మేలు జరిగేలా చేయొచ్చన్న మాట. అయితే ఎంత నచ్చినా వీటినీ పరిమితం గానే తీసుకోవాలి. రోజుకి 7కి మించకుండా తినాలి. □

# పల్లీలు పాడవకుండా..

కాసిని పల్లీలు వేయించి, కారం, ఉప్పు చల్లితే.. వారెవా.. ఎంత కమ్మగా ఉంటాయి! బెల్లంతో పాకుపట్టి ఉండలు చుడితే.. మరే మిఠాయిలూ సాటి రావు, పల్లీ పచ్చడి గురించి చెప్పాల్సిందే.. ఇడ్లీ, దోశ.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుంది. పల్లీపొడి కూరల్లో వేస్తే వాటికి రెట్టింపు రుచి వచ్చేస్తుంది. ఈ టేస్టీ టేస్టీ పీనట్స్ ఎక్కువకాలం నిలవుండవు. వీటిల్లో ఉన్న ఫ్లేవొనాయిడ్స్, ఎమినో యాసిడ్స్ వల్ల పాడవుతాయి కనుక బాగుండడం కొనుక్కోవడమే మంచిది. తెచ్చినవి ఫంగస్ రాకుండా కొన్నాళ్లు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించాలి..

+ పల్లీలను చల్లటి, పొడి ప్రదేశంలో భద్రం చేయాలి. వేడి కానీ తడి గానీ తగలకూడదు. ఫ్రీజ్‌లో ఉంచితే ఎక్కువ కాలం నిలవుంటాయి. +.గాలి చొరబడని సీసాలలో ఉంచాలి. + .పల్లీలు ఇటుకరంగులో మెరుస్తుంటాయి. బదులుగా పేలవమైన రంగులోకి మారితే బాగాలేవని అర్థం. వీటి వాసన బాగుంటుంది. అలా లేకుంటే పాడైనట్లు, రుచిలో ఏమాత్రం తేడా వచ్చినా వాడకూడదు. □

# అందానికి, ఆరోగ్యానికి..

అందాన్ని ద్విగుణీకృతం చేయడంలో ఛాతీ పాత్ర కీలకం. అయితే తీసుకునే ఆహార, జీవన శైలి వంటవన్నీ దీని ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఓ రకంగా చెప్పాలంటే మనం చేసే చిన్న చిన్న పొరపాట్లే ఛాతీ అదాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు రొమ్ము క్యాన్సర్ ఊబిలోకి లాగుతున్నాయంటున్నారు. మరి, అలా జరగకుండా ఉండాలంటే ఛాతీ ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచిస్తున్నారు.



**సరిపడినంత నిద్ర..** రాత్రి నిద్రపోయే సమయంలో శరీరంలో హార్మోన్లన్నీ సక్రమంగా వస్తాయి. ముఖ్యంగా ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఇది అధిక స్థాయిలో ఉంటే ఛాతీ ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు. కాబట్టి రోజూ ఎనిమిది గంటల పాటు ప్రశాంతమైన నిద్ర పోవడం చాలా అవసరం అంటున్నారు నిపుణులు.

**తగినంత ఫోలిక్ యాసిడ్..** మను తీసుకునే ఆహారం ద్వారా తగినంత ఫోలిక్ యాసిడ్ శరీరానికి అందకపోయినా క్యాన్సర్ ముప్పు పెరుగుతుందంటున్నారు నిపుణులు అందుకే రోజూ మనం తీసుకునే ఆహారంలో భాగంగా 4000 మైక్రోగ్రాముల ఫోలిక్ యాసిడ్ అందేలా జాగ్రత్తపడడం చాలా అవసరం. పాలకూర నిమ్మజాతికి చెందిన పండ్లు, బీన్స్, అవకాడో.. మొదలైన వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి.

**సరిపడినంత విటమిన్ 'డి'..** ఛాతీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే వాటిలో విటమిన్ డి కూడా ఒకటి. అందుకే లేలేత సూర్యకిరణాలు చర్మంపై పడేలా కాసేపు ఉదయాన్నే ఎండలో నిలబడ డం మంచిది. అలాగే ఈ పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను ఆహారంలో చేర్చండి. మరీ అత్యవసరమైతే వైద్యుల సలహా మేరకు విటమిన్ 'డి' సప్లిమెంట్లను వాడడం కూడా మంచిది.

**మృదువుగా మసాజ్...** రోజువారీ ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు మసాజ్ చక్కగా తోడ్పడుతుంది. చేతులతో మృదువుగా మసాజ్ చేయడం చాతీ ఆరోగ్యానికి మంచిదంటున్నారు నిపుణులు. ఐదు రోజుల పాటు నిమిషాల చేతులతో ఛాతీపై మృదువుగా మర్దన చేయడం వల్ల వాటిని తీరైన ఆకృతిలో తీర్చి దిద్దుకోవడంతో పాటు.. నొప్పి వంటి సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించే అవకాశం ఉంటుంది. □

# పిసిఓఎస్ తగ్గాలంటే..

పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఒఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి





మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్ల చొప్పున రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.

**శశాంకాసనం ...** ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ





శశాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెముక కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు దిండుసాయంతో చేస్తే ఎటువంటి ఇబ్బంద ఉండదు. □

# మణి మండపం

ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తయ్యింది. ఆ సంతోష సమాచారాన్ని తన గురువు కు తెలియజేయాలని వెళ్ళాడు భాస్క రుడు. అప్పుడు గురువు, దైవారాధన చేసి నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంచి పెడుతు న్నాడు. గురువుని చూసిన భాస్కరుడు ఆలయ నిర్మాణం పూర్తి అయ్యిందని, ఇకపై చేయాల్సిన కుంభాభిషేకం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట తదితర కర్తవ్యాలను నిర్దేశించమని కోరాడు. గురువు చిన్న నవ్వు నవ్వి ఆలయ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. నువ్వు చేయాల్సింది చాలా ఉంది" అన్నాడు. ఆశ్చర్యపోయాడు భాస్కరుడు. ఆలయ నిర్మాణం చేసినంత మాత్రాననే పూర్తి అయినట్టు లెక్క కాదు. నువ్వు ఒక్కడివే వచ్చావు, ఊరిలో ఎవ్వరూ నీతోపాటు రాలేదా?" అని ప్రశ్నించాడు గురువు. దానికి సమాధానంగా ఎవ్వరూ సహకరించడం లేదని, ఏపనికీ ఊరిలో వాళ్ళు దగ్గరకు రావడం లేదు. వారిమీద ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చూసుకున్నాను, పైగా ఆలయ నిర్మాణం ఖర్చు మొత్తం నేనే భరించాను కూడాను" అని చెప్పాడు భాస్కరుడు. అది పూర్తి అయింది కానీ పూజలైనా కలసి చేస్తారో లేదో అని గురువుతో విచారం వ్యక్తం చేశాడు. దానికి గురువు ఇందాక ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చూసావు కదా! నీకు ఏమీ అనిపించలేదా? ఇక్కడ ఉన్న ఒక్కరు లేదా ఇద్దరో కూర్చొని మొత్తం తినేస్తే అది ఫలహారం అవుతుంది కానీ ప్రసాదం ఎలా అవుతుంది. అందరికీ పంచితేనే అది ప్రసాదంగా గౌరవింప బడుతుంది. అలాగే ఆలయం అంటే అందరిదిగా ఉండాలి. అందరికీ ఇది మనది అన్న భావన కలగాలి. అప్పుడే అది కలకాలం ఆలయంగా, కోరిన కోరికలు తీర్చే కోవెలగా విరాజిల్లుతుంది. ఇందులో భక్తికి శక్తి అవరోధం కాదు కదా! ఊరిలో వారి వాటా కూడా ఉన్నప్పుడే అది అందరికీ ఆమోదయోగ్యం. లేదంటే మీ ఇంటి గుడి లేదా మండపమో అవుతుంది. వారికి ఎలాంటి హక్కు గానీ బాధ్యత గానీ లేనట్టు భావించే అవకాశం లేక పోలేదు. అందరూ కలసి నిర్మిస్తే మణి మండపం అవుతుంది. ఒక్కడే నిర్మిస్తే తనీ మండపం అవుతుంది. మీరు ఉన్నంత వరకే దాని ఆలనా పాలన జరుగుతుంది. తర్వాత పాడుబడి పోతుంది. ఊరు ఉన్నంత వరకు ఆలయం ఉండాలంటే ఊరిలో అందరి సహ కారం తప్పక తీసుకోవాలి", అని హితవు పలికాడు గురువు. 'తప్పదంటారా ?" అని అమాయకంగా అడిగాడు భాస్క రుడు. దానికి గురువు గారు మరింత లోతుగా చెప్పదలచి "మానవుడు సంఘజీవి". పాలల్లో నీళ్ళలాగా సమాజంలో జీవనం చేసుకుంటూ చుట్టూ ఉన్న మనుషులపట్ల దయ, జాలి, మృదు స్వభావం కలిగి ఉండాలి. మనిషి సామాజిక స్పృహ కలిగి జీవించాలి. బృందంగా ఏర్పడితే అది ఒక బంధంగా మారుతుంది. ఏ పనైనా సులభం అవుతుంది. ఇవి అన్నీ ఆలయ కేంద్రంగా దొరుకు తాయి అని గట్టిగా హితవు చెప్పాడు గురువు. కనువిప్పు కలిగిన భాస్కరుడు ఊరిలోని బంధువులందరికీ ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించాడు. వారి శక్తి కొలది దీపములు, గుడిగంటలు, తీర్థ పాత్రలు, శఠగోపము, గోపురము పైన కలశము, ఉత్సవ మూర్తులు ఇలాంటి వన్నీ స్వీకరించాడు.

- కాపా మధుసూదన్

ఆధ్యాత్మికం

# కళ్ల ఉపశమనం కోసం..

కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, ల్యూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సిండ్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగు తుంది. వీటి నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తా కారంలో కను రెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి.

కొబ్బరినూనె.. కళ్లు తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలో దూదిని ముంచి మూసి ఉననన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నిసార్లైనా చేయవచ్చు.



**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసి పోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్ లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి. వాటిని కళ్లపై పదినిమిషాలు ఉంచాలి. తరవాత చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. రోజులో కనీసం మూడు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకుంటే మంచిది. చేపలు, అవిసెలు, వాల్‌నట్స్‌తోపాటు ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలుండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటిలో తేమ పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. □

# ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై 'ఆర్‌టి76'


మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో తన కొత్త చిత్రం ఆర్‌టి76తో మరోసారి తన సిగ్నేచర్ ఎనర్జీతో అలరించబోతున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇటీవల పూజా వేడుకతో ప్రారంభమైయింది. ప్రేక్షకులను ఆకట్టుకునే హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో చిత్రాలను అందించే ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఆర్‌టి76 హ్యూమర్, ఎమోషన్స్‌తో కూడిన హోల్సమ్ ఎంటర్ టైనర్‌గా వుండబోతోంది. ఈ చిత్రం అఫీషియల్‌గా సెట్స్ పైకి వెళ్ళింది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. రవితేజ, ఇతర ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దర్శకుడు కిషోర్ తిరుమల, రవితేజ ట్రేడ్ మార్క్ కామిక్ టైమింగ్, మాస్ అప్పీల్‌తో కూడిన ఫుల్ లెంత్ ఫ్యామిలీ డ్రామాని రాశారు. రవితేజ ఈ సినిమా కోసం చాలా స్టైలిష్‌గా మేకోవర్ అయ్యారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ధమాకా చిత్రానికి బ్లాక్‌బస్టర్ సంగీతం అందించిన భీమ్స్ సిసిరోలియో మరో బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కోసం రవితేజతో కలిసి పని చేస్తు న్నారు. ప్రసాద్ మురెళ్ల సినిమా టోగ్రఫీని నిర్వహిస్తుండగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. ఆర్‌టి76 2026 సంక్రాంతి సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తారాగణం: రవితేజ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కిషోర్ తిరుమల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: ఎస్ఎల్వి సినిమాస్, డిఓపి: ప్రసాద్ మురెళ్ల, సంగీతం: భీమ్స్ సిసిరోలియో ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్.




# 'కన్నప్ప' వీక్షించడం ఆనందంగా ఉంది: మోహన్ బాబు

దిగ్గజ నటులు రజనీకాంత్, డాక్టర్ ఎం. మోహన్ బాబు కలిసి నటించిన పెద రాయుడు చిత్రానికి ముప్పై ఏళ్లు నిండాయి. ఈ సందర్భంగా చెన్నైలో వీరిద్దరూ కలుసుకుని నాటి జ్ఞాపకాల్ని నెమరవేసుకున్నారు. జూన్ 15, 1995న విడుదలైన ఈ చిత్రం తెలుగు సినిమా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుంది. సినిమా విడుదలై ముప్పై ఏళ్లు అవుతున్న సందర్భంగా ఇలా చెన్నైలో రజినీకాంత్, మోహన్ బాబు సందడి చేశారు. ఈ క్రమంలోనే సూపర్ స్టార్ రజినీకాంత్ కన్నప్ప సినిమాను ప్రత్యేకంగా వీక్షించారు. కన్నప్ప చిత్రాన్ని వీక్షించిన రజినీకాంత్ తన అభిప్రాయాల్ని పంచుకున్నారు. సినిమా అద్భుతంగా ఉందని విష్ణుని కొనియాడారు. ఈ మేరకు విష్ణు మంచు సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. కన్నప్ప చిత్రాన్ని రజినీకాంత్ ప్రత్యేకంగా వీక్షించారు. సినిమాను చూసిన తరువాత నన్ను గట్టిగా హత్తుకున్నారు. కన్నప్ప ఎంతో నచ్చిందని ఆయన అన్నారు. ఈ క్షణం కోసం నేను గత 22 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాను. నా నటనను ఆయన ఎప్పుడు మెచ్చుకుంటారు.. ఇలా ఎప్పుడు హత్తుకుంటారు అని అనుకుంటూ ఉన్నాను.. ఆ కల ఇప్పుడు నెరవేరింది. నాకు ఈ రోజు ఎంతో ఆనందంగా, సంతోషంగా, గర్వంగా ఉంది అని అన్నారు. డా.ఎం.మోహన్ బాబు సోషల్ మీడియాలో స్పందిస్తూ.. జూన్ 15కి పెదరాయుడు రిలీజ్ అయి 30ఏళ్లు పూర్తయ్యాయి. అదేరోజు నా ప్రియ మిత్రుడు రజినీ కాంత్ కన్నప్ప చిత్రాన్ని వీక్షించారు.






# 'సయారా' కొత్త పాటతో ప్రమోషన్‌లో మోహిత్ సూరి

యష్ రాజ్ ఫిల్మ్స్, మోహిత్ సూరి కాంబోలో రూపొందుతున్న సయారా బెస్ట్ మ్యూజికల్ ఆల్బమ్‌గా మారుతోంది. చార్ట్‌బస్టర్ సయారా టైటిల్ ట్రాక్ తర్వాత జుబిన్ నౌటియాల్ పాడిన బర్బాద్ కూడా బ్లాక్ బస్టర్ అయింది. ఇక ఇప్పుడు మూడవ పాటను రిలీజ్ చేశారు. ఇండియన్ సెన్సేషనల్ సింగర్ విశాల్ మిశ్రా ఈ థర్డ్ సింగిల్ తుమ్ హో తోని ఆలపించారు. ఈ పెప్పీ లవ్ ట్రాక్‌ను మేకర్స్ మంగళవారం జూన్ 17నాడు విడుదల చేశారు! ఈ మూడో పాట రిలీజ్ సందర్భంగా మోహిత్ సూరి మాట్లాడుతూ, 12 సంవత్సరాల క్రితం విశాల్ నన్ను కలవడానికి వచ్చినప్పటి నుండి నేను, తను కలిసి ఓ ప్రత్యేకమైన సినిమా కోసం పని చేయాలని అనుకున్నాము. మేము సరైన క్షణం కోసం వేచి చూస్తున్నాం. చివరకు అది సయారాతో నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నా పాటలే అతన్ని సంగీత ప్రపంచంలోకి తీసుకువచ్చాయని, అవే స్ఫూర్తి నింపాయని విశాల్ చెప్పడం నాకు ఎంతో ఆనందంగా అనిపించింది. మన పని ఎవరిపైన అయినా ఇలాంటి ప్రభావాన్ని చూపుతుందని తెలుసుకున్నప్పుడు అదొక గొప్ప అనుభూతిని ఇస్తుంది. సంగీతానికి ప్రజల హృదయాలను తాకే సామర్థం ఉందని, అది చాలా స్వచ్ఛమైన మాధ్యమమని నేను ఎప్పుడూ భావించాను. కాబట్టి నా 20 సంవత్సరాల దర్శకత్వం, సంగీత సృష్టిలో నా పాటల ద్వారా ప్రజలకు ఎన్నో జ్ఞాపకాలను సృష్టించినందుకు నాకు నేనే కృతజ్ఞుడిగా భావిస్తుంటాను. నా కెరీర్‌లో నేను కలిసిన అత్యంత ప్రతిభావంతులైన కళాకారులలో విశాల్ మిశ్రా ఒకరు. సయారా మ్యూజిక్ ఆల్బమ్‌లో ఆయన పాట పాడటం నా అదృష్టం. 12 సంవత్సరాలుగా నన్ను కలుస్తూనే ఉన్నప్పటి నుండి విశాల్ నాకు ఇచ్చిన గీతాలు ఇప్పటికీ నా దగ్గర ఉన్నాయి. అవన్నీ అద్భుతాలే. విశాల్ గురించి, అతని టాలెంట్ గురించి, అతని ఎదుగుదల గురించి తెలుసుకోవడం నాకు ఎప్పుడూ ఆనందంగానే ఉంటుంది. తుమ్ హోతో పాటతో మరోసారి అద్భుతాన్ని క్రియేట్ చేశారు. సయారా సినిమా నుండి మూడవ పాటతో అతని ప్రతిభను బయటపెట్టడానికి మేం ఎంతో ఎదురుచూశాం. అతని సంగీతాన్ని ఇష్టపడే వారు, అతని అత్యుత్తమ రొమాంటిక్ పాటను విని ఎంతో థ్రిల్ అవుతారు. విశాల్ సంగీతాన్ని ఇష్టపడే వారు తుమ్ హోతో పాటతో ప్రేమలో పడతారు అని అన్నారు. సయారా టీజర్‌కు అన్ని వైపుల నుంచి ప్రశంసలు వచ్చాయి. సయ్యారా టైటిల్ కూడా ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించింది. దీని అర్థం సంచరించే నక్షత్రం. ఎల్లప్పుడూ ప్రకాశిస్తూ, ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ ఉంటుంది. కానీ ఎప్పుడూ ఎవ్వరికీ అందదు. కేవలం వర్ణించడానికి ఉపయోగిస్తారు. ఈ చిత్రం ద్వారా అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు హీరోగా పరిచయం చేస్తున్నారు. అనీత్ పద్దా ఈ చిత్రంలో కథానాయికగా నటించారు. సయారాను అక్షయ్ విధాని నిర్మించారు. జూలై 18, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. వైఆర్ఎఫ్ గత 50 సంవత్సరాల సినీ చరిత్రలో భారతదేశానికి అన్ని కాలాలలోనూ కల్ట్ రొమాంటిక్ చిత్రాలను అందించింది.



# రానా నాయుడు, కట్టప్ప కలిస్తే.. ఇక సోషల్ మీడియా బద్దలే..

ఎవ్వరూ ఊహించని ఓ క్రేజీ కాంబినేషన్‌ను నెట్ ఫ్లిక్స్ తీసుకురాబోతోంది. ఒక మైండ్‌బెండింగ్ క్రాస్‌ఓవర్‌ను నెట్ ఫ్లిక్స్ తాజాగా విడుదల చేసింది. ఎలాంటి సమస్యనైనా ఫిక్స్ చేసే ఓజీ ఫిక్స్ రానా నాయుడు, కట్టప్పని కలవబోతోన్నారు. తీవ్రమైన ముఖాముఖి చర్చలు, కొన్ని ఆవేశపూరిత పరిహాసాలు చూడబోతోన్నాం. గతం వర్తమానాన్ని కలవబోతోంది.



రానా నాయుడు సీజన్ 2కి ముందు ఈ ప్రత్యేక వీడియోని నెట్ ఫ్లిక్స్‌లో చూడండి. ఎందుకంటే రానా ఒక్కసారి దారి తప్పినా, హద్దుల్ని దాటినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

# 28న 'హనుమాన్ జంక్షన్' రీ రిలీజ్

2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్ అద్భుతమైన హ్యూమర్ మేళవించిన ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ జయం, తనీ ఒరువన్, గాడ్‌ఫాదర్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ, వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎం.వి.లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడీ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్‌ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం అనౌన్స్ చేసింది. ఈ తరహా సినిమాలు ఎప్పుడు వచ్చినా హిట్ అవుతాయి. పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్స్ కొరవడుతున్న సమయంలో, హనుమాన్ జంక్షన్ మళ్లీ తన మ్యాజిక్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయబోతోంది. ఈ చిత్రానికి సి. రామ్‌ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించారు.



# జులై 11 'ఓ భామ అయ్యో రామ'

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్‌మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రాన్ని జులై11న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక బ్యూటిఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్. అన్ని వర్గాలకు కావాలసిన అంశాలు ఇందులో ఉంటాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ అందర్ని అలరిస్తుంది. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీలా సినిమాలోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీ ఈ సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్. రామ్‌గా సుహాస్, సత్యభామగా మాళవిక మనోజ్‌లు ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతారు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచుతాయి. ఖర్చు విషయంలో నిర్మాత ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించాడు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు అన్నారు. నిర్మాత మాట్లాడుతూ సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఖర్చు విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. తప్పకుండా ఈ చిత్రం సుహాస్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. జూలై 11న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు థియేటర్‌లో ఎంజాయ్ చేస్తారు అన్నారు. నటీనటులు: సుహాస్, మాళవిక మనోజ్, అనిత హసానందిని.



# ఆ హీరో అంటే నాకిష్టం: హీరోయిన్ స్నేహ

సాధారణ ప్రేక్షకులకే కాదు, సినిమాల్లో నటించే హీరోలకీ, హీరోయిన్లకు కూడా అభిమాన నటీనటులుంటారు. అయితే కొంతమంది తమ అభిమాన నటీనటుల గురించి బయటకు చెప్తే మరికొందరు మాత్రం తమ యిష్టాయిష్టాలను మనసులోనే దాచుకుని అభిమానిస్తుంటారు. సౌత్ హీరోయిన్ స్నేహ తాజాగా తనకు ఇష్టమైన హీరో గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాలు చేసి ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న స్నేహను అందరూ చాలా ఇష్టపడతారు. పక్కింటి అమ్మాయి లా కనిపించే స్నేహ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తొలి వలపు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయ మైన స్నేహ ఆ తర్వాత ప్రియమైన నీకు సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది.ఆ తర్వాత హీరోయిన్‌గా స్నేహ వరుస సినిమాలు చేసింది. అందంతో పాటూ మంచి అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకున్న స్నేహ ఈ మధ్య సపోర్టింగ్ రోల్స్‌లో కనిపిస్తోంది. మొన్నా మధ్య అల్లు అర్జున్ హీరోగా వచ్చిన సన్నాఫ్ సత్యమూర్తి సినిమాలో ఉపేంద్ర భార్యగా కనిపించగా, ఆ తర్వాత వినయ విధేయ రామలో రామ్ చరణ్‌కు వదిన పాత్రలో మెరిసింది. రీసెంట్‌గా డ్రాగన్ సినిమాలో డాక్టర్ పాత్రలో కూడా స్నేహ మెరిసింది. రీసెంట్‌గా గోట్ సినిమాలో విజయ్‌కు భార్యగా నటించి ఆకట్టుకున్న స్నేహ తమిళంలో చాలా మంది స్టార్ హీరోలతో కలిసి వర్క్ చేయగా, వారందరిలో తనకు అజిత్ అంటే ఇష్టమని తెలిపింది. విజయ్, కమల్, సూర్య, అజిత్,ప్రశాంత్, ధనుష్‌తో కలిసి నటించిన స్నేహకు మీ ఫేవరెట్ హీరో ఎవరనే ప్రశ్న రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ఎదురవగా తనకు అజిత్ అంటే ఇష్టమని చెప్పింది. ప్రస్తుతం సినిమాల ఎంపిక విషయంలోజాగ్రత్తగా ఉంటున్న స్నేహ ఎంతో ఆచి తూచి వ్యవహరిస్తుంది.



# '8 వసంతాలు' ట్రైలర్ రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్ సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్, టీజర్లు, పాటలు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు. అంత్య క్రియలకి కర్మకాండలకు వాళ్లు పనికిరారు అంటూ ఓ క్యారెక్టర్ చెప్పిన మాట లకు పేగు పంచి ప్రాణం పొయ్య గలిగిన వాళ్ళం.. చితిముట్టించి మోక్షం ఇప్పించలేమా అంటూ అనంతిక బదులు చెప్పిన సన్నివేశంతో మొదలైన ట్రైలర్ ఆద్యం తం కట్టిపడేసింది. ఇది కేవలం ఒక మహిళ ప్రయాణం కాదు, సమాజంలో చెరపాల్సిన మూఢ నమ్మకాలకు ఎదురు నిలిచే కథని ట్రైలర్ చూస్తే అర్థమోతోంది. తండ్రి చేతే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతూ, ఆనందం, ప్రేమ, విషాదం లాంటి అను భూతులతో అనంతిక ప్రయాణం సాగుతుంది. ప్రతి వసంతం ఒక కీలక మలుపు. ఆమె ఒక కుమార్తెగా మొదలై, కొన్ని విధా నాలను ఎదిరించే ధైర్యవంతురాలిగా మారడాన్ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. అనంతికా సనీల్‌కుమార్ తన పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. ఆమెక్యారెక్టర్‌లో ఎమోషన్స్‌ని చాలా చక్కగా ప్రజెంట్ చేశారు. ఒక మటన్ షాప్‌లో జరిగే యాక్షన్ సీన్ ఆమె ధైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది. హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల ముఖ్య పాత్రలలో ఆకట్టుకున్నారు. వీరి పాత్రలు కూడా కథకు అర్థవంతమైన బలాన్నిస్తాయి. లోతైన కథలు చెప్పడంలో పాపులరైన దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కథనాన్ని కవిత్వం లాగా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ప్రతి భావోద్వేగాన్ని అద్భుతంగా క్యాప్చర్ చేస్తుంది. హెషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం మనసుని తాకేలా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు అత్యుత్తమంగా వున్నాయి. ఆర్ట్ డైరెక్షన్ అరవింద్ ములే, ఎడిటింగ్ శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబాసాయి కుమార్ మామిడిపల్లి. బోల్డ్ కథనం, అద్భుతమైన విజువల్స్, మరపురాని పెర్ఫార్మెన్స్‌లతో 8 వసంతాలు భావోద్వేగాలతో నిండిన సినిమాటిక్ అనుభూతిని ఇవ్వనుంది.



# డబ్ల్యూటిసి గెలవకున్నా.. నంబర్ వన్‌లో ఆస్ట్రేలియా

## నాలుగుకి పడిపోయిన ఇండియా

## లేటెస్ట్ ర్యాంకింగ్స్‌లో షాకింగ్









**న్యూఢిల్లీ:** 2025 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యూటీసీ) దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. కానీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మాత్రం ఆ జట్టు నెంబర్ వన్ స్థానానికి చేరుకోలేకపోయింది. అదే సమయంలో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి చెందిన ఆస్ట్రేలియా నెంబర్ వన్‌గా నిలిచింది. త్వరలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ప్రారంభం కానుంది, దీనికి ముందు టెస్ట్ ఫార్మాట్‌లో తాజా ర్యాంకింగ్‌లను ఐసీసీ విడుదల చేసింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 రన్నరప్ ఆస్ట్రేలియా ప్రస్తుతం టెస్ట్ ర్యాంకింగ్‌లలో మొదటి స్థానంలో ఉంది, ప్రస్తుతం ఆ జట్టుకు 123 పాయింట్లు ఉన్నాయి. డబ్ల్యూటీసీ 2025 ఛాంపియన్ దక్షిణాఫ్రికాకు ర్యాంకింగ్‌లలో ప్రయోజనం చేకూరింది, ఇది రెండో స్థానానికి చేరుకుంది, ఇప్పుడు ఆ జట్టు 114 పాయింట్లతో ఉంది. ఇంగ్లాండ్ 113 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. కొన్ని నెలల క్రితం వరకు భారత జట్టు టెస్ట్ ర్యాంకింగ్‌లలో అగ్రస్థానంలో ఉంది, అయితే న్యూజి లాండ్, ఆస్ట్రేలియాతో వరుస సిరీస్‌లలో ఓడిపోవడంతో నాల్గో స్థానానికి పడిపోయింది, ప్రస్తుతం 105 పాయింట్లు ఉన్నాయి. డబ్ల్యూటీసీ 2021 విజేత న్యూజిలాండ్ ఐదో స్థానంలో, శ్రీలంక ఆరో స్థానంలో ఉన్నాయి. పాకిస్తాన్ ఏడో, వెస్టిండీస్ ఎనిమిదో, బంగ్లాదేశ్ తొమ్మిదో, ఐర్లాండ్ పదో స్థానంలో ఉన్నాయి. భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ఇంగ్లాండ్‌తో సిరీస్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు ఈ ఏడాదిలో ఇంగ్లాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. అయితే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం జట్లు ఐసీసీ ర్యాంకింగ్‌ల ఆధారంగా అర్హత సాధిస్తాయి. ప్రస్తుత ర్యాంకింగ్‌ల ఆధారంగా, భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ డబ్ల్యూటీసీ 2025-27కి అర్హత సాధించాయి. వన్డే, టీ20లలో జట్టు ర్యాంకింగ్‌ల గురించి మాట్లాడితే, భారత్ ఇప్పటికీ ఈ రెండు ఫార్మాట్‌లలో నంబర్1 జట్టుగా కొనసాగుతోంది.

# ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో నం.1 స్మృతి

## 15, 16 స్థానాల్లో రోడ్రిక్స్, హార్మన్‌ప్రీత్








**న్యూఢిల్లీ:** భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మళ్లీ నంబర్ 1 స్థానానికి ఎగబాకింది, దాదాపు ఆరు సంవత్సరాల విరామం తర్వాత కెరీర్‌లో ఇది ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది. 727 రేటింగ్ పాయింట్లతో, స్మృతి ఒక స్థానం మెరుగుపరుచుకుని, దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్ట్, ఇంగ్లాండ్ కెప్టెన్ నటాలీ స్కైవర్ బ్రంట్‌లను అధిగమించింది. ఇద్దరూ ఇప్పుడు 719 పాయింట్లతో సమానంగా ఉన్నారు. 2019 తర్వాత భారత ఓపెనర్ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉండటం ఇదే మొదటిసారి. ముఖ్యంగా కొలంబోలో శ్రీలంక మరియు దక్షిణాఫ్రికాతో జరిగిన భారత్ ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో స్మృతి సెంచరీ చేసింది. ఆమె కెరీర్‌లో 11వ వన్డే సెంచరీ అయిన ఆ ఇన్నింగ్స్ ఆమెను ర్యాంకింగ్స్‌లో తన సన్నిహిత ప్రత్యర్థులను అధిగమించేలా చేసింది. టాప్ 10లో నిలకడగా స్థానం సంపాదించినప్పటికీ, ఈ టాప్‌కి తిరిగి రావడం చాలా కాలం నిరీక్షణకు ముగింపు పలికింది. ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇతర భారత క్రీడాకారిణులు జెమిమా రోడ్రిగ్స్ 15వ స్థానంలో, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 16వ స్థానంలో ఉన్నారు, దక్షిణాఫ్రికాకు చెందిన టాజ్మిన్ బ్రిట్స్ ఐదు స్థానాలు ఎగబాకి 27వ స్థానానికి చేరుకోగా, ఆమె సహచరురాలు మరియు మాజీ కెప్టెన్ సునే లూస్ ఏడు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకుంది. వెస్టిండీస్ జట్టులో షెమైన్ కాంప్‌బెల్ 62వ స్థానానికి, ఓపెనర్ కియానా జోసెఫ్ 67వ స్థానానికి చేరుకుంది. కాగా బౌలర్ల ర్యాంకింగ్స్‌లో, కేప్ హిల్‌లో దక్షిణాఫ్రికాపై నాలుగు వికెట్లు తీసిన అఫీ ఫ్లెచర్ నాలుగు స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరుకుంది. దక్షిణాఫ్రికా స్పిన్నర్ నాన్కులులెకో మ్లాబా బౌలర్ల జాబితాలో ఆరు స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకోగా, క్లోయ్ ట్రయాన్ కూడా ఆరు స్థానాలు ఎగబాకి 45వ స్థానానికి చేరుకుంది. మ్లాబా 11 స్థానాలు ఎగబాకి 35వ స్థానానికి చేరుకుంది.

# చరిత్రనే మార్చిన టి20 ట్రై సిరీస్

## తొలిసారి మూడో సూపర్ ఓవర్

## నేపాల్‌పై నెదర్లాండ్స్ ఉత్కంఠ విజయం




**న్యూఢిల్లీ:** నెదర్లాండ్స్ మరియు నేపాల్ మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ చరిత్రను మార్చివేసింది. ఈ మ్యాచ్‌లో, రెండు జట్ల మధ్య 3-3 సూపర్ ఓవర్లు ఆడబడ్డాయి. నెదర్లాండ్స్ మరియు నేపాల్ మధ్య జరిగిన స్కాట్లాండ్ టీ20 ట్రై సిరీస్‌లో తొలిసారి మూడు సూపర్ ఓవర్ల తర్వాత విజేతను ప్రకటించారు. గ్లాస్గోలో జరిగిన ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ నేపాల్‌ను ఓడించింది. రెండు జట్లు 20 ఓవర్లలో 152 పరుగులు చేయడంతో మ్యాచ్ టై అయింది. ఆ తర్వాత సూపర్ ఓవర్‌లో కూడా విషయం టైగా ముగిసింది. చివరికి, నెదర్లాండ్స్ మూడవ సూపర్ ఓవర్‌లో గెలిచింది. జాక్ లియాన్‌కాషెట్ అద్భుతంగా బౌలింగ్ చేసి నెదర్లాండ్స్‌ను చిరస్మరణీయ విజయానికి నడిపించారు. చివరి సూపర్ ఓవర్‌లో అతను ఒక్క పరుగులూ ఇవ్వకుండా రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ స్కాట్లాండ్ టీ20 ట్రైసిరీస్‌లో రెండవ మ్యాచ్. నెదర్లాండ్స్ మొదట బ్యాటింగ్ చేసి 7 వికెట్లకు 152 పరుగులు చేసింది. ఇక నేపాల్ 8 వికెట్లకు 152 పరుగులు చేయడంతో స్కోరు టై అయింది. మొదటి సూపర్ ఓవర్ లో నేపాల్ 19 పరుగులు చేసింది. కుశాల్ భూర్టెల్ 5 బంతుల్లో 18 పరుగులు చేశాడు. కానీ నెదర్లాండ్స్ కూడా సులభంగా 19 పరుగులు చేసింది. మాక్స్ ఓఖిడౌడ్ కేవలం 3 బంతుల్లో 12 పరుగులు, లెవిట్ 6 పరుగులు చేశారు. రెండవ సూపర్ ఓవర్‌లో నెదర్లాండ్స్ మొదట బ్యాటింగ్ చేసి 17 పరుగులు చేసింది. స్కాట్ ఎడ్వర్డ్స్ ఒక సిక్స్ కొట్టాడు. నేపాల్‌పై ఒత్తిడి ఉంది, కానీ రోహిత్ పౌడెల్ (7), ఆరీ (10) కలిసి స్కోరును సమం చేశారు. రెండు జట్లు వదులుకోవడానికి సిద్ధంగా లేవు, కాబట్టి మ్యాచ్ మూడవ సూపర్ ఓవర్‌లోకి వెళ్ళింది. ఈసారి లయన్‌కాచెట్ నెదర్లాండ్స్ తరపున అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను మొదటి బంతికే రోహిత్ పౌడెల్‌ను అవుట్ చేసి, మూడు బంతుల తర్వాత రూపేష్ సింగ్‌ను అవుట్ చేశాడు. నేపాల్ ఒక్క పరుగు కూడా చేయలేకపోయింది మరియు ఒత్తిడిలో కూలిపోయింది. నెదర్లాండ్స్ గెలవడానికి కేవలం ఒక పరుగు మాత్రమే అవసరం. మైఖేల్ లెవిట్ మొదటి బంతికే లామిచానే బౌలింగ్‌లో సిక్స్ కొట్టడం ద్వారా జట్టుకు విజయాన్ని అందించాడు.

# ఆసియా కప్‌లో భారత్ మహిళల ఆర్చరీ టీం వరల్డ్ రికార్డు




**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు అండర్21 ప్రపంచ రికార్డును నెలకొల్పింది. సింగపూర్‌లో జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు రికార్డు స్థాయిలో ప్రదర్శన ఇచ్చింది, ర్యాంకింగ్ రౌండ్‌లో అండర్21 ప్రపంచ రికార్డును తిరగరాసింది. షణ్ముఖి బుడ్డే, తేజల్ సాల్వే మరియు తనిష్క తోకల్ త్రయం అసాధారణమైన ప్రదర్శన చేసి 2101 పాయింట్లతో లీడర్ బోర్డ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఇది 2076లో భారతదేశం పేరిట ఉన్న మునుపటి అండర్21 ప్రపంచ రికార్డును అధిగమించింది, ఈ రికార్డును 2023 ఆసియా కప్ ఎడిషన్ సందర్భంగా దీప్శి, ప్రగతి మరియు సాక్షిచౌదరి ఒకే వేదికపై నెలకొల్పారు. కుశాల్ దలాల్ 714 స్కోరుతో కాంపౌండ్ పురుషుల ర్యాంకింగ్ రౌండ్‌లో ముందంజలో ఉన్నాడు. కాంపౌండ్ మహిళల విభాగంలో షణ్ముఖి నాగ సాయి బుడ్డే 706 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచాడు, ఆ తర్వాత సహచరురాలు తేజల్ సాల్వే 700 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాడు. పురుషుల రికర్వ్ విభాగంలో విష్ణు చౌదరి మరియు పరాస్ హుడా వరుసగా మూడు మరియు నాల్గవ స్థానంలో నిలిచారు, ఇద్దరూ 669 పాయింట్లు సాధించారు. రికర్వ్ మహిళలలో, వైష్ణవి బాబారావు పవార్ భారతదేశంలో అత్యుత్తమ ప్రదర్శనకారిగా నిలిచారు, 654 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచారు.

# ఎటిఎంలలో పెరిగిన రూ.100, రూ.200 నోట్ల లభ్యత



**ముంబై, జూన్ 17:** ఏటీఎంల్లో రూ.100, రూ.200 నోట్ల లభ్యత పెరిగింది. ఏటీఎంల్లో (తిగిల్బీ)ఎప్పటికప్పుడు ఈ నోట్లు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించిన గడువుకు మూడు నెలల ముందే వీటి లభ్యత 73 శాతం పెరిగింది. గతేడాదిలో డిసెంబర్‌లో 65 శాతంగా ఉన్న ఈ నోట్ల లభ్యత ప్రస్తుతం 73 శాతానికి చేరింది. ఏటీఎంలను నిర్వహిస్తున్న సీఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్ ఈ గణాంకాల్ని వెల్లడించింది.ప్రజల కోసం చిన్న నోట్లు ప్రజలు ఎక్కువగా వాడే నోట్ల లభ్యతను పెంచే ఉద్దేశంతో బ్యాంకులు, వైట్ లేబుల్ ఏటీఎం (తిగిలీ)ఆపరేటర్లు వాటి ఏటీఎంలలో రూ.100, రూ.200 నోట్లు అందుబాటు ఉండేలా చూడాలని ఆర్‌బీఐ ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆదేశాలు జారీ చేసింది. 2025 సెప్టెంబరు 30 నాటికి 75 శాతం ఏటీఎంలు, 2026 మార్చి 31 నాటికి 90 శాతం ఏటీఎంల్లో రూ.100 లేదా రూ.200 నోట్ల ఉపసంహరణ జరగా లని తెలిపింది. ఇక ఆర్‌బీఐ నిర్దేశించిన గడువుకు మూడు నెలల కంటే ముందే ఈ నోట్ల వినియోగం 73 శాతం చేరడం విశేషం. బ్యాంకులు తమ ఏటీఎంల్లో చిన్న నోట్ల స్టాక్‌ను నియమితంగా నింపుతున్నాయి. వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లు కూడా శితీ। ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. పాత ఏటీఎంలలో పెద్దనోట్ల కోసం మాత్రమే ప్రత్యేకంగా ట్రేలుఉండేవి. రూ.100, ..200 నోట్ల లభ్యతలో పెరుగుదల ప్రజలకు నగదు లావాదేవీలలో ఎంతో సౌలభ్యం కలిగించనుంది. శితీ। నిర్దేశించిన గడువులను ముందుగానే చేరుకోవడం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు మంచి సూచన. ప్రజలు చిన్న మొత్తాల చెల్లింపుల కోసం ఇక ఏటీఎంల ముందు తిప్పలు పడాల్సిన అవసరం ఉండదు.

# టీసీఎస్ కొత్త పాలసీ.. బెంచ్‌పై ఇక 35 రోజులే!




**ముంబై, జూన్ 17:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కొత్త పాలసీని తీసుకొచ్చిం ది. ఇకపై ఏటా ప్రతి ఉద్యోగి 225 బిల్లేడ్ బిజినెస్ డేస్ పనిచేసి ఉండా లన్న నిబంధన తీసుకొచ్చింది. బెంచ్ మీద ఉండే సమయాన్ని 35 రోజుల కు పరిమితం చేసింది. జూన్ 12 నుంచి ఈ కొత్త నిబంధనను అమ ల్లోకి తీసుకొచ్చింది. ఉద్యోగులు పనిచేయకుండా ఉండే సమయాన్ని తగ్గించడం, వర్క్‌ఫోర్స్‌ను సమర్థంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా దీన్ని తీసుకొచ్చినట్లు పేర్కొంది.

ఐటీ కంపెనీల్లో బిల్లేడ్ డేస్ అంటే క్లయింట్ ప్రాజెక్ట్‌పై పని చేయాల్సిన రోజులు. ఇది ఏడాదికి 225 రోజులు గా టీసీఎస్ నిర్ణయించింది. అంటే ప్రతి ఉద్యోగి కనీసం అన్ని రోజులు ప్రాజెక్టు లపై పని చేయాల్సి ఉంటుంది. ఇక ఏ ప్రాజెక్ట్‌పై పనిచేయకుం డా ఖాళీగా ఉండే సమయాన్ని బెంచ్ పీరియడ్‌గా పేర్కొంటారు. ఇకపై 35 రోజులు మాత్రమే ఒక ఉద్యోగి బెంచ్ మీద ఉండాలి. దీర్ఘకాలం పాటు ఏ ఉద్యోగి ప్రాజెక్టుపై లేకుండా ఖాళీగా ఉండకూడదని కొత్త పాలసీ నిర్దేశిస్తోంది. అలా జరిగితే అతడి పారి తోషికం, కెరీర్‌లో వృద్ధి, చివరికి ఉద్యోగ జీవితం పైనా ప్రభావం పడుతుందని కంపెనీ తన పాలసీ డాక్యుమెంట్‌లో పేర్కొంది. టీసీఎస్‌లో ఏ ప్రాజెక్ట్‌కు ఎవరు సరిపోతారు? ఎవరి నైపుణ్యాలు సరిపోతాయి? వంటివి రిసోర్స్ మేనేజ్‌మెంట్ గ్రూప్ చూస్తుంది. దీనికి గ్లోబల్ హెడ్‌గా ఉన్న చంద్రశేఖరన్ రామ్‌కుమార్ నిర్ణయా నికి అనుగుణంగా ఈ పాలసీ రూపుదిద్దుకుంది. అసోసి యేట్‌కు ఏ ప్రాజెక్ట్‌నూ కేటాయించని సందర్భంలో తనకు సరిపడే ప్రాజెక్ట్ అప్పగించేలా ఎప్పటికప్పుడు యూనిట్/ రీజనల్ ఆర్ఎంజీతో సంప్రదింపులు జరపడం వారిదే బాధ్యత అని పాలసీలో పేర్కొన్నారు. బెంచ్‌పై ఉన్న ఉద్యోగులు సంస్థ అందిస్తున్న ఐఎవాల్వ్, ఫ్రెస్కో ప్లే, వీఎల్ఎస్, లింక్డిన్ వంటి ప్లాట్‌ఫామ్‌లను వినియో గించుకొని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. ఆర్ఎంజీ నిర్దేశించిన సెషన్లకు హాజరవ్వాలి. బెంచ్‌పై ఉండేటప్పుడు ఆఫీసుకు రావడం తప్పనిసరి. వర్క్‌ఫ్రమ్ ఆఫీసు నుంచి మినహాయింపులు, ఫ్లెక్సిబుల్ వర్క్ వంటివి వర్తించవు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.